www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
శుక్రవారం
వెలుతురు
రంగారెడ్డి। 23, ఫిబ్రవరి 2024
తెలుగు దిన పత్రిక
సంపుటి: 5 సంచిక: 275, పేజీలు: 12, వెల: రూ.5/-

వెలుతురు TV NEWS

నేడు దేశవ్యాప్తంగా బ్లాక్‌డే

- యువ రైతు మృతిపై అన్నదాతల ఆగ్రహం
- 26న ట్రాక్టర్ ర్యాలీలు
- అమిత్‌షా, ఖట్టర్‌లపై హత్య కేసు నమోదు చేయాలి
- బాధిత కుటుంబానికి కోటి పరిహారం ఇవ్వాలి: ఎస్కేఎం డిమాండ్

చండీగఢ్, ఫిబ్రవరి 22 (వెలుతురు): న్యాయమైన డిమాండ్ల సాధనకు తాము చేస్తున్న ఆందోళనను తూటాల ద్వారా అణచివేయాలనుకుంటున్న మోదీ ప్రభుత్వ వైఖరిపై రైతు సంఘాలు మండిపడ్డాయి. యువ రైతును అన్యాయంగా పొట్టనబెట్టుకున్నారంటూ ఆక్రోశించాయి. ఆందోళనలో పాల్గొన్న యువ రైతు మృతిపై హోం మంత్రి

వివరాలు 2లో...

- చిలుకలగుట్ట నుంచి గద్దెల దాకా ఎదురేగిన భక్తజనం
- దారి పొడవునా పసుపు, కుంకుమలతో ముగ్గులు
- పోలీసుల తుపాకీ వందనంతో సమ్మకకు స్వాగతం
- మేడారం గద్దెలపై ఆసీనులైన నలుగురు వన దేవతలు
- ఎదురెల్లి స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి, అధికార యంత్రాంగం
- యాట బలులు, ఎదురుకోళ్లు, ఒడి బియ్యం మొకులు
- ఆదివాసీల నృత్యాలు, శివసత్తుల పూనకాలు

జనసంద్రం మేడారం...

గద్దెపై కొలువుదీరిన సమ్మక్క తల్లి

ములుగు, ఫిబ్రవరి 22 (వెలుతురు): మేడారం వనాలు గురువారం సమ్మక నామస్మరణతో మార్మోగాయి. అడవి అంతా భక్తజన సందోహంతో నిండిపోయింది. ఆదివాసీ జాతరలో అతి ముఖ్యమైన కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. లక్షలాది భక్తుల పారవశ్యం, గిరిజన యువతుల నృత్యాలు, కోయదొరల డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, హిజ్రాల మొకులు, అధికారిక లాంఛనాలతో జిల్లా ఎస్పీ శబరీష్, పోలీసు ఉన్నతాధికారులు తుపాకీతో సమర్పించిన గౌరవ వందనం మధ్య రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్కతోపాటు జిల్లా కలెక్టర్ సమ్మక్కకు సాదర స్వాగతం పలికారు.

భారీ పోలీసు బందోబస్తు నడుమ ఆదివాసీ వడ్డెలు (పూజారులు) వనదేవత సమ్మకను మేడారం గద్దెలపైకి తోడ్కొనివచ్చారు. సమ్మక చిలుకలగుట్ట నుంచి మేడారం గద్దెలపైకి చేరుకునే ఈ పతాక ఘట్టాన్ని చూసేందుకు లక్షలాది భక్తులు తరలివచ్చారు. 'సమ్మక్కో.. సారక్కో.. నమో సమ్మక.. జై సమ్మక..' అంటూ మొకులు సమర్పించారు. సమ్మక ఉండే చిలుకలగుట్ట జనంతో కిటకిటలాడింది. అకడినుంచి మేడారం వరకు కిలోమీటరున్నర దారి ఇరువైపులా భక్తజనంతో నిండిపోయింది. చిలుకలగుట్ట నుంచి మేడారానికి సమ్మకను తీసుకొచ్చే గిరిజన

వివరాలు 2లో...

11:40 దాటినా.. ఖాళీ కుర్చీలే!

రెవెన్యూ శాఖలో మంత్రి ఆకస్మిక తనిఖీ

సకాలంలో డ్యూటీకి రాని వారే అధికులు

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర సచివాలయంలో గురువారం రెవెన్యూ విభాగంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. రెవెన్యూశాఖ విభాగంలో ఉదయం 11.40 వరకు పూర్తిస్థాయిలో ఉద్యోగులు తమ తమ విధులకు హాజరు కాకపోవడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.. కొంతమంది ఉద్యోగులు ముందస్తు సమాచారం లేకుండా ఆఫీసుకు రాకపోవడం, మరి కొంతమంది సమయానికి రాకపోవడం

వివరాలు 2లో...

మేడారం జాతర ఆత్మగౌరవ ప్రతీక

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ సిఎం కెసిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి22 (వెలుతురు): తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా, ఇలవేల్పులుగా సబ్బండ వర్గాలచేత పూజలందుకుంటున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా మాజీముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం

వివరాలు 2లో...

నేడు మేడారం జాతరకు సీఎం రేవంత్ రెడ్డి

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): ఆసియాలో అతి పెద్ద గిరిజన కుంభ మేళా మేడారం జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 23న శుక్రవారం వెళ్ళనున్నారు. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో

వివరాలు 2లో...

కరెంట్ కట్ చేస్తే

సస్పెండే..!

- ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే కుట్రలను సహించం
- విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంపై సీఎం రేవంత్ ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరఫున ఎక్కడా విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందని చెప్పారు. ఇటీవల పలుచోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్తుశాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు

వివరాలు 2లో...

పట్టాలపైకి మరో రెండు గ్యారెంటీలు

- గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాల అమలు
- 27 లేదా 29న అమలుకు రంగం సిద్ధం
- కేబినేట్ సబ్‌కమిటీలో సిఎం రేవంత్ చర్చ
- విధివిధానాలపై సమగ్రంగా సమీక్ష

ప్రజాపాలన
22 ఫిబ్రవరి 2024

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): ఆరు గ్యారంటీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన గృహ జ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు ముహూర్తం దాదాపు ఖరారైంది. ఈనెల 27 లేదా 29న ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విధివిధానాలపై కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి సమీక్ష

వివరాలు 2లో...

జాహ్నవి మృతిపై న్యాయం జరిగేలా చూడాలి

- కేంద్రానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ సూచన

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): అమెరికాలో తెలుగు విద్యార్థిని జాహ్నవి కందులను తన వాహనంతో ఢీకొట్టి చంపిన అమెరికన్ పోలీస్‌పై సరైన ఆధారాలు లేవంటూ అమెరికా కోర్టు విడుదల చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంలో అమెరికా రాయబార కార్యాలయం వెంటనే జోక్యం చేసుకొని అమెరికా ప్రభుత్వ వర్గాలతో మాట్లాడి జాహ్నవి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కేటీఆర్ కోరారు.

వివరాలు 2లో...

ఎన్నికలకు ముందే

ఉద్యోగ నోటిఫికేషన్లు

- కసరత్తు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం
- జైలు వార్డర్లకు మొదలైన శిక్షణ

హైదరాబాద్,ఫిబ్రవరి22 (వెలుతురు): లోక్‌సభ ఎన్నికల కంటే ముందే తెలంగాణలో కొలువుల జాతర ప్రారంభం కానుంది. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే అన్ని నోటిఫికేషన్‌లు విడుదల చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. కొత్త నోటిఫికేషన్‌లకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పెద్ద ఎత్తున ఖాళీలను భర్తీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం యత్నిస్తోంది. వారం రోజుల్లో 11 వేల పోస్టులతో మెగా డీఎస్సీ (ఆ÷ూఅ) నోటిఫికేషన్‌ను విడుదల

వివరాలు 2లో...

రైతు సంక్షేమానికి

ప్రభుత్వం కట్టుబడి ఉంది

అందుకే చెరకు మద్దతు ధరలను పెంచాం

రైతుల ఆందోళనపై తొలిసారి ప్రధాని మోడీ స్పందన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(వెలుతురు): రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. రైతుల ఆందోళనల నేపథ్యంలో ఆయన తొలిసారిగా స్పందించారు. కేంద్రం చెరకు పంటకు గిట్టుబాటు ధరను పెంచిన నేపథ్యంలో గురువారం ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు. 'దేశవ్యాప్తంగా ఉన్న అన్నదాతలకు సంబంధించి ప్రతి డిమాండ్‌ను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ నేపథ్యంలోనే చరిత్రాత్మక నిర్ణయం వెలువడింది. చెరకు కొనుగోలు ధర పెంపునకు ఆమోదం లభించింది. దీంతో కోట్లాది మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని మోదీ పోస్టు చేశారు. బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ చెరకు గిట్టుబాటు ధరను పెంచింది. గతంతో పోలిస్తే క్వింటాల్‌కు రూ.25 పెంచింది.దీంతో మద్దతు ధర రూ.340కు చేరింది. 2023-24తో పోలిస్తే ఇది 8శాతం అధికం. ఈ సవరించిన ధర 2024 అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది. కనీస

వివరాలు 2లో...

జాతీయ పండుగ అనే

విధానం ఎక్కడా లేదు..!

- జాతీయస్థాయి గుర్తింపునకు చర్యలు
- మేడారం పర్యటనలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు
- మంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు

ములుగు,ఫిబ్రవరి22(వెలుతురు): మేడారం జాతరను జాతీయ హోదా పండుగగా గుర్తించలేమంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీనికి జాతీయహోదా అంటూ ఏదీ లేదన్నారు. మేడారం జాతరపై కేంద్రానికి ఎలాంటి వివక్ష లేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఈ జాతరను జాతీయ పండుగగా నిర్వహించాలని రాష్ట్ర నేతలు అడుగుతున్నారని, కానీ.. జాతీయ పండుగ అనే విధానం ఎక్కడా లేదని స్పష్టం చేశారు. మేడారానికి జాతీయ గుర్తింపు తీసుకురావడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ఫిబ్రవరి 22వ తేదీ గురువారం రోజున మేడారంలో సారలమ్మను దర్శించుకొని నిలువెత్తు బంగారం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రకృతి వైపరీత్యాలు లేకుండా పాడి పంటలతో దేశమంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లుగా

వివరాలు 2లో...

మేడారం జాతర ఆత్మగౌరవ ప్రతీక

మొదటిపేజీ తరువాయి..

ఓ ప్రకటన విడుదల చేశారు. రెండేండ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతరగా తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలో సమ్మక్క, సారలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడి ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. ఒకనాడు కల్లోలిత ప్రాంతంగా నాటి సమైక్య పాలకుల ఏలుబడిలో అలజడులకు గురైన గోదావరీ లోయ పరీవాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలంతో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని అన్నారు. రాష్ట్రం నలుమూలలనుంచి దేశవ్యాప్తంగా తల్లుల దర్శనార్థం కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వనదేవతలను కేసీఆర్ ప్రార్థించారు.

నేడు మేడారం జాతరకు సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

ఆయన వెళతారు. మేడారం జాతర బుధవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ జాతర ఈ నెల 24 వరకు కొనసాగుతోంది. రెండేళ్ళకొకసారి జరిగే ఈ జాతరకు రాష్ట్రం నుంచే గాకుండా వివిధ రాష్టాల నుండి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. ముఖ్యమంత్రి రాక సంధర్భంగా అధికారులు ఇప్పటికే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులతో పాటు విఐపీలు కూడా జాతరకు వస్తున్నందున అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

జాతీయ పండుగ అనే విధానం ఎక్కడా లేదు..!

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. ములుగులో గిరిజన వర్సిటీ తాత్కాలిక క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తామని, ఈ ఏడాదే ప్రవేశాలకు అనుమతి స్తామని వెల్లడించారు. ఇందులో ఎక్కువ సీట్లుస్థానిక గిరిజన బిడ్డలకే ఇస్తామన్నారు. రూ. 900 కోట్లతో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని నిర్మిస్తున్నామని.. వర్సిటీ భవనాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారని చెప్పారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేత సత్యవతి రాథోడ్ మాట్లా డుతూ... బీజేపీకి గిరిజనులపై ప్రేమలేదన్నారు. బీజేపీ కపట ప్రేమ బయటపడిందని మండిపడ్డారు. మేడారంపై బీజేపీ వైఖరి దుర్మార్గమన్నారు. కిషన్ రెడ్డి మూర్ఖంగా మాట్లాడారని... బీజేపీది ధ్వంద వైఖరి అంటూ విరుచుకుపడ్డారు. మహబూబాబాద్ ఎంపీ కవిత మాట్లాడుతూ.. మేడారానికి జాతీయ హోదా ఇవ్వాలని పార్లమెంటులో కొట్లాడినమని తెలిపారు. జాతీయ హోదా ఇస్తే ప్రపంచ గుర్తింపు వస్తుందన్నారు.

అమ్మవార్లకు గౌరవం దక్కాలంటే జాతీయ హోదా ఇవ్వాల్సిందే అని పట్టుబడ్డారు. కాంగ్రెస్ నేత అశోక్ మాట్లాడుతూ... మేడారం జాతరపై కిషన్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహిత మని మండిపడ్డారు. జాతీయ హెదా అనేది ఇక్కడి ప్రజల చిరకాల డిమాండ్ అన్నారు. ఆదివాసీల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎన్నికలకు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు

మొదటిపేజీ తరువాయి..

చేయనుంది. మరోవైపు సింగరేణి లోని ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనుంది. 474 పోస్టుల భర్తీకి సింగరేణి అధికారులు కసరత్తు మమ్మరం చేశారు. నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సింగరేణి అధికారులు సమావేశం అయ్యారు. ఇప్పటికే 563 పోస్టులకు గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇకపోతే జైళ్ల శాఖలో కొత్తగా 136 మంది వార్డర్లు ఎంపికయ్యారు. గురువారం నుంచి చంచల్‌గూడ జైల్లో నూతన వార్డర్లకి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహించిన పరీక్షల్లో 136 మంది వార్డర్లుగా ఎంపికయ్యారు. జైళ్ళ శాఖ ప్రధాన కార్యాలయానికి 85 మంది రిపోర్టు చేయగా.. వీరిలో ఏడుగురు మహిళా వార్డర్లు ఉన్నారు. వార్డర్లుగా ఎంపికైన వారికి ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందించిన విషయం తెలిసిందే. చంచల్‌గూడ జైలు ఆవరణలో వార్డర్లకి జైళ్ళ శాఖ డీజీ సౌమ్యామిశ్రా శిక్షణా కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.నూతన వార్డర్లందరికీ జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా శుభాభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం అనేది చిన్న విషయం కాదని తెలిపారు. సమాజంలో మీ సర్వీస్ ఇవ్వడానికి ముందుకు రావడం గర్వకారణమన్నారు. దేశంలో తెలంగాణ జైళ్ళ శాఖకు ఎంతో పేరు ఉందన్నారు. ఆ పేరును మరింత పెంపొందించడానికి అందరూ కూడా భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో అందరిని వజ్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. జైళ్ళకు వచ్చే ఖైదీలను కేవలం నేరస్తులుగానే కాకుండా మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజంలోకి పంపిస్తామన్నారు. ఖైదీలతో ఎక్కువగా గడిపేది వార్డర్లు మాత్రమే అని.. అందుకే వాళ్ళని మెంటల్గా, ఫిజికల్గా ఫిట్గా ఉండేందుకు శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇప్పటికే రెండు బ్యాచ్‌ల వార్డర్ల శిక్షణ చేసి పంపించామన్నారు. ఇప్పుడు మూడో బ్యాచ్ శిక్షణకు వచ్చిందన్నారు. ఈ శిక్షణ వార్డర్లకు అందరికీ పూర్తిస్థాయిలో ఉపకరిస్తుందని భావిస్తున్నామని జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా వెల్లడించారు.

జాహ్నవి మృతిపై న్యాయం జరిగేలా చూడాలి

మొదటిపేజీ తరువాయి..

విదేశాంగశాఖ మంత్రి డాక్టర్ జయశంకర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకొని, అమెరికా ప్రభుత్వంతో మాట్లాడి స్వతంత్రంగా ఎలాంటి పక్షపాతం లేకుండా విచారణ జరిగేలా ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అనేక ఉన్నత లక్ష్యాలతో అమెరికా వెళ్లి ఈ ప్రమాదంలో చనిపోవడం అత్యంత విషాదకరమని.. ఆమెకి జరగాల్సిన న్యాయం జరగకుండా కేసు తేలిపోవడం అంతకన్నా బాధాకరమన్నారు. గత సంవత్సరం జనవరిలో సియాటెల్ నగరంలో కెవిన్ దేవ్ అనే పోలీస్ అధికారి 115 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న తన కారు ఢీకొనడంతో జాహ్నవి మరణించింది.

అయితే ఆ సంఘటన జరిగిన వెంటనే పోలీస్ అధికారి జరిగిన ప్రమాదం గురించి బాధపడకుండా.. వర్ణ వివక్షతో మాట్లాడుతున్న వీడియో వెలుగు చూసింది. దీంతో ఆ పోలీస్ అధికారి కావాలనే ఢీకొట్టి చంపారని.. పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

11:40 దాటినా.. ఖాళీ కుర్చీలే!

మొదటిపేజీ తరువాయి..

బాధ్యతరాహిత్యం అన్నారు.

హాజరు పట్టికలు పరిశీలించారు... రెవెన్యూ విభాగంలోని ఐదు సెక్షన్లో ఏ సెక్షన్ లో కూడా పూర్తిస్థాయిలో ఉద్యోగులు సమయానికి హాజరు కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు జవాబు దారిగా ఉండాల్సిన అధికారులు విధుల్లో అలక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజా పాలనలో రెవెన్యూశాఖ కీలకపాత్ర వహిస్తుండగా ఇతర విభాగాలకు ఆదర్శంగా ఉండాల్సిన సచివాలయ అధికారులు, సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యంగా ఉండడం పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.. అధికారులు సిబ్బంది సమయపాలన పాటించి నిజాయితీ నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రిగారు వ్యాఖ్యానించారు.

వెనుజువెలాలో కూలిన గని

14 మంది దుర్మరణం

వెనెజువెలా,ఫిబ్రవరి22(వెలుతురు): సెంట్రల్ వెనెజువెలాలో బుధవారం బంగారం గని కూలిపోవడంతో 14 మంది దుర్మరణం పాలయ్యారు. గని శిథిలాల కింద చిక్కుకుని మరణించిన వారి సంఖ్య ఇంకా ఎక్కువే ఉండొచ్చని అనుమానిస్తున్నారు.అంగోస్తుర మునిసిపాలిటీ పరిధిలోని ఈ ఓపెన్ పిట్ మైన్‌ను అక్రమంగా తవ్వుతున్నట్టు తెలుస్తోంది. గని గోడ కూలిపడటంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఇప్పటివరకు 14 మంది మృతదేహాలను వెలికితీశారు. మరో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. సహాయ, పునరావాస చర్యలు కొనసాగుతున్నాయి. బంగారంతో పాటు డైమండ్స్, కాపర్, ఇతర విలువన ఖనిజాల మైనింగ్ కార్యకలాపాలు వెనెజువెలాలో జోరుగా సాగుతుంటాయి. గనుల్లో అత్యధిక భాగం అక్రమంగా తవ్వుతున్నవే. మృతదేహాల తరలింపునకు హెలికాప్టర్లను ప్రభుత్వం సిద్ధం చేసింది.

జనసంద్రం మేడారం...

మొదటిపేజీ తరువాయి..

జాతర ప్రధాన ఘట్టం గురువారం సాయం త్రం 7:11 గంటల నుంచి రాత్రి 9:22 గంటల వరకు ఉద్విగ్న క్షణాల నడుమ కొనసాగింది.

ఎదురేగిన భక్తులు

వన దేవత సమ్మకను మేడారం గద్దెలపైకి తీసుకొచ్చే కార్యక్రమం గురువారం ఉదయమే మొదలైంది. వడ్డెలు ఉదయం మేడారం సమీపంలోని చిలుకలగుట్ట అడవిలోకి వెళ్లి వనం (వెదురు కర్రలు) తెచ్చి గద్దెలపై ప్రత్యేక పూజలు చేశారు. సమీపంలోని సమ్మక పూజా మందిరం నుంచి అడేరాలు (కొత్త కుండలు)ను తెచ్చి గద్దెలపైకి చేర్చారు. అనంతరం కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మకను గద్దెపైకి తెచ్చేందుకు వడ్డెల బృందం సాయంత్రం 4 గంటలకు చిలుకలగుట్టపైకి బయల్దేరారు.

అప్పటికే చిలుకలగుట్ట ప్రాంతం మొత్తం భక్తులతో నిండిపోయింది. దారి పొడవునా పసుపు, కుంకుమల ముగ్గులు వేసి సమ్మక రాక కోసం భక్తులంతా కన్నార్పకుండా చిలుకలగుట్ట పైకి చూస్తుండి పోయారు. కుంకుమ భరిణె రూపంలో ఉన్న అడవి తల్లిని చేతపట్టుకున్న మరుక్షణమే సమ్మక ప్రధాన పూజారి కొకెర క్రిష్ణయ్య తన్మయత్వంతో ఒక ఉదుటున చిలుకలగుట్ట దిగారు. మిగిలిన వడ్డెలు క్రిష్ణయ్యను తోడొని వచ్చారు. సమ్మక రాకకు సూచనగా ఆ దేవతను ఆహ్వానిస్తూ ప్రభుత్వం తరపున అధికారిక లాంఛనాల ప్రకారం ఎస్పీ పీ శబరీష్ ఏకే-47 తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపారు. అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సైతం ఏకే-47 తుపాకీ ట్రిగ్గర్‌ను నొకారు. సమ్మక రాకను సూచించే ఈ శబ్ధంతో ఒకసారిగా చిలుకలగుట్ట ప్రాంతం భక్తిభావంతో ఉప్పొంగిపోయింది. సమ్మక నామస్మరణతో చిలుకలగుట్ట ప్రాంతం మార్మోగింది.

ఆదివాసీ యువకుల రక్షణ వలయం, పోలీసు బలగాల నడుమ వడ్డెల బృందం సమ్మక రూపంతో మేడారం వైపు బయల్దేరారు. వంద మీటర్లు దాటగానే ఒకసారి, చిలుకలగుట్ట దాటే సమయంలో మరోసారి ములుగు ఎస్పీ తుపాకీ కాల్పులు జరిపి సమ్మకను ఆహ్వానించారు. అకడినుంచి భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆదివాసీ పూజారుల బృందం సమ్మకను మేడారం గద్దెలపైకి తరలించడం మొదలుపెట్టారు.

సమ్మకకు ఎదురుగా కోళ్లను, గొర్రెలను బలి ఇచ్చి మొకులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలతో శివాలూగారు. మొకుల కోసం తెచ్చుకున్న ఒడి బియ్యాన్ని దారిలో సమ్మక రూపంపై వెదజల్లారు. కొందరు భక్తులు ఆ బియ్యాన్ని ఏరుకుని దాచుకున్నారు. సమ్మకను తోడ్కొని వస్తున్న బృందం అకడినుంచి చెలపెయ్య గుడికి చేరుకోగా. వనదేవతకు అక్కడి పూజారులు ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం మేడారం గద్దెలకు బయలుదేరారు. మేడారం గద్దెల ముఖద్వారం వద్ద ఆ ఊరి ఆడబిడ్డలు సమ్మకను తీసుకొస్తున్న పూజారుల కాళ్లు కడిగి స్వాగతం పలికారు. అకడికి చేరుకున్న భక్తులు ఆ అపురూప క్షణాలను చూసి మైమరిచిపోయారు. ఈ ఉద్విగ్న సమయంలో పూజారులు సమ్మకను గద్దెలపైకి చేర్చారు.

30 లక్షల మంది రాక

సమ్మక గద్దెలపైకి వచ్చే సమయంలో ఆవరణలో విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. సమ్మక గద్దెలపైకి చేరిన తర్వాత కరెంట్ సరఫరా కొనసాగించారు. మొదట మేడారంవాసులు, జిల్లా అధికారులు మొకులు చెల్లించుకున్నారు. నలుగురు వన దేవతలు.. సమ్మక, సారలమ్మ, గోవిందరాజులు, పగిడిద్దరాజు గద్దెలపైకి చేరడంతో మొకులు సమర్పించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. సమ్మక గద్దెలపైకి చేరే రోజు కావడంతో గురువారం ఒకరోజే 30 లక్షల మంది మేడారానికి తరలివచ్చారు.

సమ్మక్క గిరిజన యూనివర్సిటీకి 900 కోట్లు విడుదల

ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు

సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.900 కోట్లు విడుదల చేసిందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులను ప్రారంభిస్తామని, జాకారం యూత్ వైటీసీలో తాత్కాలికంగా తరగలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. గురువారం ఆయన రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి మేడారం మహాజాతరకు హాజరై సమ్మక్క-సారలమ్మను దర్శించుకున్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి..

మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం సహా పలు డిమాండ్లతో 'దిల్లీ చలో' ఆందోళనను తలపెట్టిన అన్నదాతలు ఈ నెల 13 నుంచి పంజాబ్-హరియాణా రాష్ట్రాల సరిహద్దుల్లోని శంభు, ఖనౌరీల వద్ద వేల సంఖ్యలో గుమిగూడి ఉన్న సంగతి తెలిసిందే. వారు దిల్లీ దిశగా తమ నిరసనను ఉద్ధృతం చేసేందుకు యత్నించారు. ఇప్పటికే నాలుగు దఫాలుగా కేంద్రం, రైతుల సంఘాల మధ్య చర్చలు జరిగినప్పటికీ పురోగతి కన్పించలేదు. ఐదో రౌండ్ చర్చలకు రైతు నేతలను కేంద్రం ఆహ్వానించిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలోనే కేంద్ర నిర్ణయం వెలువడింది. ఇదిలావుంటే రైతుల ఆందోళనలకు చర్చలు ఒక్కటే పరిష్కారమని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్ అన్నారు. వారు ఈ దేశానికి అన్నదాతలని. వారితో చర్చించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని స్పష్టం చేశారు. యూపీఏ పాలనతో పోలిస్తే.. మోదీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే రైతులకు ఎక్కువ మొత్తంలో నిధులను కేటాయించామని చెప్పారు. కేంద్ర కేబినెట్ బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైంది. అనంతరం అనురాగ్ ఠాకుర్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అన్నదాతల ఆందోళనతో దిల్లీ సరిహద్దు ఉద్రిక్తంగా మారిన తరుణంలో ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం.

ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు పెరిగినప్పటికీ.. దేశీయంగా మాత్రం ఆ ప్రభావం రైతులపై లేకుండా చూశామని ఠాకుర్ తెలిపారు. ఎరువుల సబ్సిడీ కోసం ప్రభుత్వం రూ.3 లక్షల కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు.

నానో యూరియా తీసుకొచ్చామన్నారు. యూపీఏ పదేళ్ల పాలనలో గోధుమ, వరి, నూనె గింజల మద్దతు ధర కోసం రూ.5.50 లక్షల కోట్లు వెచ్చించిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం అందుకోసం రూ.18.39 లక్షల కోట్లు కేటాయించిందని చెప్పారు. పప్పు ధాన్యాల కోసం యూపీఏ రూ.1,936 కోట్లు ఇస్తే.. మోదీ సర్కార్ దాన్ని రూ.55,000 కోట్లకు పెంచిందని ఉదహరించారు. పంటల బీమా పథకం కింద రైతులకు రూ.1.54 లక్షల కోట్లు అందించినట్లు తెలిపారు.

వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఓ మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. పంటలకు కనీస మద్దతు ధర సహా అన్ని అంశాలపై మరోసారి తమతో చర్చలకు రావాలని రైతులను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా ఆహ్వానించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని వారికి విన్నవించారు. పంజాబ్, హరియాణా సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతుల డిమాండ్లపై విధానపరమైన నిర్ణయం తీసుకునేటప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

నేడు దేశవ్యాప్తంగా బ్లాక్‌డే

మొదటిపేజీ తరువాయి..

అమిత్ షా, హర్యానా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్‌లపై హత్య కేసు నమోదు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) గురువారం డిమాండ్ చేసింది. ఆయన మృతికి నిరసనగా శుక్రవారం దేశ వ్యాప్తంగా బ్లాక్ డే పాటించాలని, 26న ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చింది.

ఢిల్లీ చలో కార్యక్రమంలో భాగంగా బుధవారం పోలీసులతో జరిగిన ఘర్షణలో మృతి చెందిన శుభకరణ్ సింగ్ (21) కుటుంబానికి రూ.కోటి పరిహారాన్ని చెల్లించాలని ఎస్కేఎం నేత రాజేవాల్ డిమాండ్ చేశారు. ఆయన మృతికి నిరనసగా శుక్రవారం రైతులు కేంద్ర మంత్రి అమిత్ షా, హర్యానా హోంమంత్రి అనిల్ విజ్ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని, ఈ నెల 26న దేశ వ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించాలని, మార్చి 14న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో సభకు హాజరవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఇళ్లపై, వాహనాలకు నల్ల జెండాలను ఉంచాలన్నారు. ఘటనకు బాధ్యత వహిస్తూ అమిత్ షా, ఖట్టర్ రాజీనామా చేయాలని మరో ఎస్కేఎం నేత జోగీందర్ సింగ్ ఉగ్రహ డిమాండ్ చేశారు.

ఖాతాల స్తంభనకు విభేదిస్తూనే రైతులకు మద్దతుగా పోస్టులు పెట్టే వారి ఖాతాలు, పోస్టులు బ్లాక్ చేయాలంటూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై సామాజక మాధ్యమం ఎక్స్ విభేదిస్తూనే వాటిని నిలిపివేయడానికి అంగీకరించింది. అయితే వాటిని భారత్‌లో మాత్రమే నిలిపివేస్తామని తెలిపింది. భావ ప్రకటనా స్వేచ్ఛను ఈ పోస్టులకు కూడా విస్తరించాలని కోరింది. న్యాయపరమైన ఆంక్షల కారణంగా ప్రభుత్వ ఉత్తర్వులను ప్రచురించలేకపోతున్నామని తెలిపింది.

కరెంట్ కట్ చేస్తే సస్పెండే..!

మొదటిపేజీ తరువాయి..

కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. గతంతో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ, కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదేనని విద్యుత్తు శాఖ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు. సచివాలయంలో గృహజ్యోతి, రూ.500కే సిలిండర్ పథకాలపై సమీక్షకు ముందు ముఖ్యమంత్రి విద్యుత్ కోతలపై సాగుతున్న ప్రచారంపై అధికారులను ప్రశ్నించారు. గతేడాదితో పోల్చితే గత రెండు నెలల్లో విద్యుత్ సరఫరా ఎక్కువగా చేసినట్లు ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ రిజ్వీ సమాధాన మిచ్చారు. ఇటీవల రాష్ట్రంలో మూడు సబ్ స్టేషన్ల పరిధిలో కొంత సేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని తెలిపారు. దానికి కారణాలు ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సబ్ స్టేషన్లలో లోడ్ హెచ్చుతగ్గులను డీఈలు సరి చూసుకుంటూ ఉండాలని, అలా చూసుకోకపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలియజేశారు. నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏవైనా మరమ్మతులు, ఇతర అంశాలకు సరఫరా నిలిపివేయాల్సి వస్తే ముందుగానే ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ఉద్దేశ్యపూర్వకంగా కోతలు పెడుతున్నారనే సమచారం తమకు ఉందని సీఎం హెచ్చరించారు. ఎక్కడైనా అయిదు నిమిషాలకు మించి విద్యుత్ సరఫరా నిలిచిపోతే అందుకు గల కారణాలపై వెంటనే సమీక్షించుకోవాలని చెప్పారు. సాంకేతిక, ప్రకృతిపరమైన కారణాలు మినహా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కోతలకు కారణమైతే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ‍‍రాష్ట్రంలో డిమాండ్ కు అనుగుణంగా సరిపడేంత విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. విద్యుత్తు అవసరం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాల్లో పీక్ సీజన్‌కు సరిపడేంత విద్యుత్తును అందించే కార్యాచరణను ఇప్పటికే సిద్ధం చేసుకుంది. ఫిబ్రవరిలో ఒకటో తేదీ నుంచి 13వ తేదీ వరకు రోజుకు 264.95 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయింది. గత ఏడాది అదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా జరిగింది. నిరుడు జనవరిలో 230.54 మిలియన్ యూనిట్లు సరఫరా కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే ఎక్కువగా 243.12 మిలియన్ యూనిట్లు సరఫరా అయింది.

పట్టాలపైకి మరో రెండు గ్యారెంటీలు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. సబ్సిడీ ఎలా అందించాలనే అంశంపై చర్చించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మరో రెండు హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది.

కేబినేట్ సబ్ కమిటీతో భేటీ అయిన సీఎం రేవంత్ రెడ్డి.. 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్, రూ. 500కే సిలిండర్ పై విధివిధనాలపై సమీక్ష నిర్వహించారు. ఈ పథకాలను ఫిబ్రవరి 27 లేదా29న ప్రారంభించనున్నట్లు సమాచారం. ఈ భేటీలో మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు. వారంరోజుల్లో ఆరు గ్యారెంటీలలో మరో రెండిటిని అమలు చేస్తామని కొండగల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఫథకాల విధివిధినాలపై గురువారం రోజున కేబినేట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు . కాగా ఇప్పటికే కాంగ్రెస్ మహిళలకు బస్సులో ఫ్రీ జర్నీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ లిమిట్ రూ.10 లక్షల పెంచి పథకాలను అమలు చేస్తోంది. గ్యాస్ ఏజెన్సీలతో చర్చలు జరపాలని సీఎం సూచించారు. గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు.

‘ప్రజాపాలన దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలి. లబ్దిదారుడు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేవిధంగా అనువైన విధానాన్ని అనుసరించాలి. సబ్సిడీని ఖాతాకు బదిలీ చేయాలా ఏజెన్సీలకు చెల్లించాలా అనుమానాలు, అపోహలకు తావు లేకుండా గృహజ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని నిర్ణయించారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలి.

తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్లలోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలి. ప్రజాపాలన దరఖాస్తుల్లో రేషన్ కార్డు నంబరు, విద్యుత్ కనెక్షన్ నంబరు తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయినవారు ఉంటే.. సవరించుకునే అవకాశమివ్వాలి. అలాగే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతర పక్రియగా కొనసాగించాలని సీఎం ఆదేశించారు.



లింగమయ్య కాలనీలో ఘనంగా శ్రీ సీతారామ, ఆంజనేయ స్వాముల ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ట మహోత్సవం

దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్

అమీన్‌పూర్, వెలుతురు ఫిబ్రవరి 22:
అమీన్ పూర్ మున్సిపాలిటీ లింగమయ్య కాలనీలో ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారామ స్వామి, ఆంజనేయ స్వాముల ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని స్వాముల వారిని దర్శించుకున్న అనంతరం ఆలయ నిర్వాహకులు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారిని ఘనంగా సన్మానించారు.

లక్ష్మీపతిగూడెం గ్రామంలో వైభవంగా శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

దర్శించుకున్న పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్

జిన్నారం, వెలుతురు ఫిబ్రవరి 22:
జిన్నారం మండలం లక్ష్మీపతిగూడెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఎంతో వైభవంగా సాగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.

శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ
తేది : 22-02-2024 గురువారము

ఇస్నాపూర్ గ్రామంలో వైభవంగా శ్రీశ్రీశ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి ఆలయం ప్రతిష్ట మహోత్సవం

దర్శించుకున్న పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్

ఇస్నాపూర్ వెలుతురు ఫిబ్రవరి 22:
పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో వైభవంగా శ్రీశ్రీశ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి ఆలయం ప్రతిష్ట మహోత్సవం ఎంతో వైభవంగా సాగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.



తాడి చెట్టు మీద నుండి కిందపడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

చికిత్స నిమిత్తం నిమ్స్‌కి తరలింపు

వీరి కుటుంబాన్ని ప్రభుత్వమే అనుకోవాలనీ డిమాండ్

వలిగొండ యాదాద్రి జిల్లా, వెలుతురు న్యూస్:
మండలంలోని జాలు కాలువ గ్రామానికి చెందిన బొడ్డు రాం నర్సయ్య గౌడ్ (58) రోజువారీ కుల వృత్తిలో భాగంగా బుధవారం సాయంత్రం తాడి చెట్టు ఎక్కుతుండగా మధ్యలో కాలు జారీ కింద పడటం తో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న చుట్టుపక్కల వారు హుటాహుటిన హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆసుపత్రి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నది కానీ ఇంటికి పెద్ద దిక్కు అయిన కార్మికుడు, రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం రోడ్డున పడింది. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

వెలుతురు కథనానికి స్పందన

నూతనకల్, వెలుతురు:
బుధవారం రోజున వెలుతురు పత్రికలో "అధికారుల నిర్లక్షమా..? పాలకుల చేతకాని తనమా...?" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు.. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం పరిధిలోని చిల్పకుంట్ల గ్రామపంచాయతీలో ప్రమాదకరంగా ఉన్న మినీ ట్రాన్స్ ఫార్మర్ ను అధికారులు సురక్షిత ప్రదేశానికి మార్చారు.. జేసీపీ సహాయంతో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ పార్మర్ ను వేరొక చోటుకు మార్చి ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా చర్యలు చేపట్టారు.. చేసే పనులను తూతూ మంత్రంగా కాకుండా అన్ని గ్రామంలలోని ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుంట పనులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.. ప్రమాదం ఉన్నదని తెలిసిన వెంటనే స్పందించాలను కోరారు.. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

మోడీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం

భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలి

ప్రజా సంకల్ప యాత్రలో కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

వెలుతురు న్యూస్ నారాయణపూర్:
అభివృద్ధికి మారుపేరు నరేంద్ర మోడీ అని, పేద ప్రజల అభివృద్ధి మోడీ పాలనతోనే సాధ్యమని భారతీయ జనతా పార్టీ శాసనసభ పక్ష నేత కామరెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ విజయసంకల్పయాత్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

గురువారం నారాయణపురం మండల కేంద్రంలో శివాలయం నుండి స్థానిక చివరస్తా వరకు ర్యాలీగా యాత్ర కొనసాగింది బిజెపి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పదేళ్లపాటు నిరంతరం పేద ప్రజల కోసం శ్రమిస్తూ అందరికీ అభివృద్ధి ఫలాలు అందజేసిన ఏకైక నేత నరేంద్ర మోడీ అని అన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే వచ్చే పార్లమెంటు ఎన్నికలలో అన్ని స్థానాలలో బిజెపి అభ్యర్థులను గెలిపించి మోడీ పాలనకు మద్దతు అందజేయాలని కోరారు. మరోసారి మోడీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. నికార్సైన కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని ప్రజలను చైతన్యపరిచి మరోసారి మోడీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు వెంకటాచారి, రాజు, వంగరి రఘు, వీరమల్ల జంగయ్య, ఉష్కాగుల గిరి, గొల్లురి యాదగిరి,గొల్లురి సాయి అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విజయ సంకల్ప యాత్ర

కొత్తపేటలో సిరి సిల్క్స్ & జ్యువలరీలో సినీనటి రష్మీ గౌతమ్ సందడి

సరూర్ నగర్ వెలుతురు ఫిబ్రవరి 22 :
కొత్తపేటలో సిరి షాపింగ్ మాల్ సిల్క్స్ %ఽ% జ్యువలరీని సినీనటి రష్మీ గౌతమ్ ప్రారంభించారు.ఫ్యాషన్ నగరమైన హైదరాబాద్ లో ఎన్నో రకాల స్టోర్స్ మొదలవుతూ ఉంటాయి. సిరి సిల్క్స్ %ఽ%జ్యువలరీలో ఒకే చోట సిల్వర్ టెంపుల్ జ్యువలరీ వీవేర్స్ శారీస్ కంచి పట్టు, అన్నీ ఫ్యాషన్ వస్త్రాలు క్వాలిటీ మరియు మార్కెట్ కంటే తక్కువ ధరలో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటాయని,నేటి ట్రెండ్ కు తగినట్టుగా, స్టైలిష్ గా, మరియు అత్యంత సౌకర్యవంతంగా ఉంటాయి. లేటెస్ట్ ఫ్యాషన్ ట్రెండ్స్ ను అనుసరించి సంపూర్ణమైన ప్రపంచస్థాయి నాణ్యతా మరియు పెళ్ళీ పట్టుచీరల ప్రత్యేక నిలయం సిరి షాపింగ్ మాల్ ప్రత్యేకత.

సినీనటి రష్మీ గౌతమ్ మాట్లాడుతూ, సిరి షాపింగ్ మాల్ లో పెళ్ళికి, ఫంక్షన్స్ ఒకే దగ్గర షాపింగ్ చేయవచ్చని నాకు ఇక్కడ టెంపుల్ జ్యువలరీ బాగా నచ్చాయని అన్నారు.

కొత్తపేటలో తమ స్టోర్ ను సిరి షాపింగ్ మాల్ సిల్క్స్ ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని నిర్వహకులు శనపతి రమేష్ మరియు చేతన్ తెలిపారు. వినియోగదారులకు నాణ్యత గల వస్త్రాలను అందిస్తామని, అత్యుత్తమ సేవలను, అంతర్జాతీయ షాపింగ్ అనుభవాన్ని ఇస్తామని వారు తెలిపారు.విశాలమైన సిరి షాపింగ్ మాల్ సరికొత్త ఫ్యాషన్ గార్మెంట్స్‌తో తమ వినియోగదారులకు అత్యుత్తమమైన షాపింగ్ అనుభవాన్ని ఇస్తుంది.ప్యూర్ సాఫ్ట్ బ్రొకెట్, సోఫ్టి స్టోన్, ఇక్కత్ శారీ, డిజైనర్ ఉప్పాడ పట్టు, మలాయ్ సిల్క్, డిజైనర్ పట్టు,కుబేర పట్టు కోల్కతా వర్క్ చీరలు, డిజైనర్ వర్క్ చీరలు, ఎంబ్రాడ్రీ చీరలు, ఫ్యాన్సీ చీరలు వినియోగదారులకు అందిస్తుంది. సిరి షాపింగ్ మాల్ ఇక్కడ లభ్యమయ్యే అన్నీ వయసుల వారికి తగినట్టుగా అందుబాటులో ఉంటాయి. అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరించి ఫ్యాషన్ ఫోర్కాస్ట్ కు అనుగుణంగా ఇక్కడి ఫ్యాషన్ వస్త్రాలు తయారు చేయబడ తాయి. ప్రతి ఒక్క డ్రెస్సింగ్ స్టయిల్‌కు, ప్రతి సందర్భానికి అనుగుణంగా, సిరి షాపింగ్ మాల్‌లో లభ్యమవుతాయని మాల్ యాజమాన్యం తెలిపారు.

ఫీజుల నేపథ్యంతో పిల్లలకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా వేధిస్తున్న

ఇంటర్ కళాశాలలో మరియు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- అనంతుల రామ్మూర్తి గౌడ్,

బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 22:
ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు ఈనెల 28 నుండి ప్రారంభం కానున్నాయి అదే విధంగా మార్చి 18 నుంచి 10వ తరగతి పరీక్షలు మొదలుకానున్నాయి ప్రభుత్వం వీటికి ఇప్పటికే హాల్ టికెట్లు మంజూరు చేసింది అయితే వీటిని సాకుగా చేసుకుని యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధిస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్నారు దానివల్ల విద్యార్థులు తమ తమ పరీక్ష కేంద్రాలు ఎక్కడ పడ్డాయో తెలుసుకోలేక పోతున్నామని మానసికంగా మనోవేదనకు గురై విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇది చూస్తూ ప్రభుత్వ అధికారులు కూడా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి గారు మరియు పాఠశాల కళాశాల కార్యదర్శి కూడా ఈ విషయంపై స్పందించి ఇలాంటి కళాశాలలో స్కూల్‌లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వీలైతే తమ దృష్టికి రాత పూర్వకంగా వచ్చిన కళాశాలలో పాఠశాలల పర్మిషన్ రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి వివిధ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ గౌడ్ కార్యదర్శి గుర్రం విజయ్ కుమార్ మరియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాటి మహేష్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రఘు శ్రీనాథ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పసుల అశోక్ కుమార్ యాదవ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చింటూ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట వెలుతురు ఫిబ్రవరి 22:
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పాత గుట్ట ఎదుర్కొల్లు భాగ్యలక్ష్మి. మహిళ భజన మండలి భజన భక్తులు బొమ్మ భాగ్యలక్ష్మి బొమ్మగాని రాజమణి వి పద్మ నాగమణి మహేశ్వరం వసంత కందుకూరి చంద్రకళ విజయలక్ష్మి రాణి కుమారి కవిత భాగ్య స్రవంతి సూర్యనారాయణ కృష్ణస్వామి తదితరులు భజనకు పాల్గొన్నారు.

పిల్లలకి ఉచితంగా హార్ట్ సర్జరీలు

Apollo Children's

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 22:
జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్ యాజమాన్యం వారు గురువారం రోజున నుంచి 31 మార్చి 2024 వరకు 0 నుంచి 15 సంవత్సరాల పిల్లలకి ఉచితంగా హార్ట్ సర్జరీ లు చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ కార్డు కాని మరి ఏ ఇతర కార్డు ల అవసరం లేదు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మరియు అన్ని రాష్ట్రల వారు ఈ సదుపాయం వినియోగించుకోగలరు. అలాగే 15 సంవత్సరాల పైన వారు కూడా ఈ సేవలు ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వినియోగించుకోగలరు. పది మందికి ఉపయోగపడే పోస్ట్ దయచేసి షేర్ చేయగలరు. Contact 9177417238.

సంపాదకీయం..

మోడీ విదేశాంగ విధానంతో అద్భుతాలు!

ఇటీవల ఓ అద్భుతం జరిగింది. ఖతార్‌లో గూఢచర్యం ఆరోపణలపై ఉరిశిక్షను తప్పించుకున్న జైలు పాలయిన 8మంది నేవీ అధికారులు అనూహ్యంగా స్వదేశం చేరుకున్నారు. ఇది ఎంత అద్భుతం అంటే మాటల్లో చెప్పలేం. దీనికి ప్రధాని మోడీ చేసిన కృషి అమోఘమనే చెప్పాలి. ఎందుకంటే ఉరిశిక్ష పడ్డవారిని జైలుశిక్షకు రప్పించారు. అక్కడి నుంచి ప్రభుత్వ క్షమాభిక్షతో విడుదల చేయించగలిగారు. ఇదంతా మోడీ ఛరిష్మాతో పాటు..విదేశాంగ విధానంలో భారీ విజయంగా చూడాలి. విదేశాంగ విధానంలో అనుసరించే వ్యూహాలు ఇలాంటి అద్భుతాలను ఆవిష్కరిస్తాయి. కరోనా తరవాత మన విదేశాంగ విధానం పూర్తిగా మారిపోయింది. ఇతర దేశాలకు ఆపన్న హస్తం అందించేలా మోడీ నిర్ణయాలు ఉంటున్నాయి. దుబాయ్‌లో అఓరధామ్ నిర్మించడం కూడా ఓ విజయంగానే చెప్పకోవాలి. ఇరుగుపొరుగు దేశాలతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే.. సర్వస్వతంత్రంగా మనగలగాలి. స్వాతంత్ర్యా నంతరం మనం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. అమెరికా వైపా..రష్యా వైపా అన్న గీతలు ఉండేవి. ఇప్పుడా గీతలు చెరిగి పోయాయి. మనం బలంగా ఉంటూనే..అందరికి అందుబాటులో ఉండాలన్న ఓ మహత్తర మంత్రాన్ని మోడీ చేపట్టారు. అన్ని దేశాలు కూడా భారత్‌లో దోస్తీ చేసేలా చేస్తున్నారు. ఒక్క పాక్, చైనాలు తప్ప మిగతా ప్రపంచం అంతా ఇదే ధోరణితో సాగుతున్నది. నిజానికి మోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. కరోనా సమయంలో అనేక పేద దేశాలకు ఉచితంగా వ్యాక్సిన సరఫరా చేసి వారికి అండగా నిలిచారు. అలాగే టర్కీ, సిరియా భూకంప బాధితులకు అండగా నిలిచిన మన బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. గత పదేళ్లలో మోదీ ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురంచి చర్చించు కునేలా చేశారు. విదేశాగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాల తోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోడీ విజయం సాధించారు. చిన్నిచిన దేశాలకు ఆపన్నహస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారతదేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి క్లళెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలున్నాయని,మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారా లను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకుండా చేయడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణామాలు భారత్‌కు అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు ఆయనకు బలంగా లభించాయని స్పష్టం అవుతోంది. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి.

ఈ రకమైన మద్దతు ద్వారా మనదేశ ప్రతిభ విస్తరించడమే గాకుండా ప్రపంచంలో మనకు పెద్దన్న పాత్రను కట్టబెడుతున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్ టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించినప్పుడల్లా ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత చెలిమి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ – అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. భారత్, అమెరికా ప్రభుత్వాధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి.

ఉగ్రవాదం, ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం, ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై అమెరికా భారత్‌లు ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నాయి. భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికీ అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్దంగా లేదు. అలాగే అనేకమంది మన మేధావులు ఇప్పుడు అమెరికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మస్థైర్యం, బలం ఏర్పడిందనడంలో సందేహం లేదు. అమెరికా జనాభాలో ఒక శాతంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. మరింతమందికి అమెరికా వెళ్లేందుకు వీసా నిబంధనలు సడలాలని సగటు భారతీయులు కోరుకుంటు న్నారు. అమెరికాలో అణు ఇంధన రంగం నుంచి కమ్యూనికేషన్, ఆరోగ్య రంగాల్లో భారతీయులే కీలక పాత్ర పోషిస్తుండడం మనకు గర్వకారణం. ఇదంతా అంతర్జాతీయంగా భారత్ శక్తి, ప్రాధాన్యత పెరిగిందనడానికి సంకేతంగా నిలుస్తుంది. రానున్న కాలంలో అంతర్జాతీయ వేదికలపై భారత్ నిర్వహించబోయే కీలక పాత్రకు తాజాపరిణామాలు ఊపునిస్తున్నాయి. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా నిర్మూలించడం ఎంత ముఖ్యమో, ప్రపంచ మార్కెట్‌లో చైనా దూకుడు తగ్గించడం కూడా అంతే ముఖ్యమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అమెరికా, చైనా దేశాల మధ్య పెరుగుతున్న స్పర్థలు, వాణిజ్య పోటీ భారత్‌కు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాక అమెరికా టెక్నాలజీ సంస్థలకు భారత్‌లో లభిస్తున్న అతిపెద్ద వినియోగ మార్కెట్,బహిరంగ డేటా వరప్రదాయినిగా కనిపిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను వినియోగించుకోకపోతే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అందరికీ తెలుసు. ఈ నేపథ్యంలో ఆధునిక కాలానికి సంబంధించిన సవాళ్లను 5జీ టెక్నాలజీ ద్వారా ఎదుర్కొ నేందుకు భారత్ సంసిద్ధమవుతున్నది. టెక్నాలజీ రంగంలో అమెరికాకు సాటి రాగలిగిన దేశం లేదని మనకు తెలుసు. పసిఫిక్ మహా సముద్రంలో ఇరు దేశాల నౌకాదళ విన్యాసాలు, ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ కూడా మన రక్షణ పాటవం పెరిగేందుకు దోహదం చేస్తాయనడంలో సందేహం లేదు. ఇలా విదేశాగ విధానంలో పటిష్టంగా ఉండడంలో మోడీ నాయకత్వ ప్రతిభను ప్రస్తుతించాల్సిందే.

జాతీయ రాజకీయాలపై అనాసక్తి

దేశవ్యాప్తంగా మోడీకి వ్యతిరేకంగా ఆందోళనలు..ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నా ఎపిలో మాత్రం ఎక్కడా సందడి కానరావడంలేదు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఉనికి నామమాత్రమే అయినప్పటికీ కేంద్రంలో ఉన్న ఆ పార్టీ ప్రభుత్వ సహకారాన్ని అధికార వైసిపి, విపక్ష టిడిపి నేతలు నాయకులు కోరుకుంటున్నారు. కేసుల నుంచి బయటపడటానికి జగన్‌రెడ్డికి కేంద్రం అండ అవసరం. అందుకే ఆయన కేంద్రంతో పోరాడే స్థితిలో లేరని విమర్శలు ఉన్నాయి. గత

నాలుగున్నరేళ్ల కాలంలో ఎక్కడా ఆయన కేంద్రంతో తగవు పడలేదు. ఏకకాలంలో జగన్‌రెడ్డితో, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో పోరాడే పరిస్థితుల్లో చంద్రబాబు లేరు. గత ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీపైకి వ్యతిరేకంగా వెళ్లి ప్రస్తుత దుస్థితి కొనితెచ్చుకున్నామని తెలుగుదేశం నాయకులు బలంగా నమ్ముతున్నారు. ఈ కారణంగా బీజేపీ అనుకూల, వ్యతిరేక వైఖరి విషయంలో చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ప్రధాన ప్రత్యర్థి జగన్‌రెడ్డిని వదిలేసి బీజేపీతో యుద్ధం చేయడం వల్ల తగిన మూల్యం చెల్లించుకోవలసి వచ్చిందని చంద్రబాబు మదనపడుతున్నట్లు పార్టీ ఆంతరంగికులు చర్చించుకుంటున్నారు. జాతీయ రాజకీయాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఇక్కడ దెబ్బతినడం చంద్రబాబుకు ఇష్టం లేదు. జగన్ పాలసీ కూడా ఇలాగా ఉంది. అందుకే చంద్రబాబు, జగన్ ఇద్దరూ జాతీయ రాజకీయాల వైపు చూడడం లేదు. ఇదే కోవలో జాతీయ రాజకీయాల ఊసెత్తకుండా ఒడిషా సిఎం నవీన్ పట్నాయక్ నిశ్చింతగా ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. ఇప్పటికే ఎపిలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి సోదరుడు వివేకానంద రెడ్డి హత్య కేసులో అధికార వైసిపి, విపక్ష టిడిపిల మధ్యపరస్పర ఆరోపణలు వస్తున్నాయి. సీబీఐ ఎట్టకేలకు చార్జిషీటు దాఖలు చేసింది. సీబీఐ చార్జిషీటుపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటిస్తూనే వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట అని అధజకారపార్టీ వారు విమర్శలు చేస్తున్నారు. మరోవైపు రఘురామరాజు జగన్‌కు బెయిలు రద్దు చేయాలని వేసిన పిటిషన్‌పై విచారణ సాగుతోంది. మొత్తంగా ఎపిలో రాజకీయనేతలు జాతీయరాజకీయాలపై ఆసక్తిగా లేరనేచెప్పవచ్చు. కాంగ్రెస్,కమ్యూనిస్టులు కూడా స్థానిక సమస్యలపైనే ప్రధానంగా పోరాడుతున్నారు.

రైతులకు కావాల్సింది మార్కెట్లు, దానధర్మాలు కాదు!

- డాక్టర్ సంజీవ్ చోప్రా,

చరిత్రకారుడు, కాలమిస్ట్, ఫెస్టివల్ డైరెక్టర్

ఇటీవల ప్రకటించిన చివరి మూడు భారతరత్నలు నిజానికి భారతీయ రైతు వ్యవస్థాపక స్ఫూర్తికి నివాళి. ఈ ముగ్గురూ – ఇద్దరు మాజీ ప్రధానులు చరణ్ సింగ్ పి.వి.నరసింహారావు అలాగే హరిత విప్లవం ప్రారంభానికి బాధ్యత వహించిన శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ – వ్యవసాయం, రైతు సంక్షేమంపై వ్యక్తిగత నిబద్ధతతో శక్తియుక్తులను కేంద్రీకరించారు. వీరిలో స్వామినాథన్ కృషి బాగా ప్రసిద్ధి చెందింది గుర్తింపు పొందింది. అలాగే హరిత విప్లవం విజయవంతానికి దోహదపడిన రాజకీయ ఆర్థిక వ్యవస్థ సందర్భాన్ని అర్థం చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. సోవియట్, చైనా తరహా 'సామూహిక వ్యవసాయం' వల్ల కలిగే అనర్థాలను నెహ్రూకు వివరించింది చరణ్ సింగ్. రైతులు చాలా స్వతంత్ర సాగుదారులు అని చరణ్ సింగ్ స్పష్టంగా చెప్పారు. వారు ప్రభుత్వ వస్తువులు – పొలాలకు నీరు, అలాగే రుణాల ప్రాప్యత, రోడ్లు , మార్కెట్ మౌలిక సదుపాయాల కోసం రాష్ట్రానికి మద్దతు కోసం చూస్తున్నారు – అయితే 'ఏ కేంద్రీకృత ప్రణాళికను తీవ్రంగా వ్యతిరేకించారు. ల్యాండ్ పూలింగ్ మరియు కో–ఆపరేటివ్ ఫార్మింగ్' అని అప్పటి ప్రణాళికా సంఘం మెచ్చుకుంది. వారు ప్రజావసరాలకు – పొలాలకు నీరు, అలాగే రుణాలు, రోడ్లు , మార్కెట్ మౌలిక సదుపాయాల లభ్యతలో మద్దతు కోసం ప్రభుత్వం వైపు చూస్తున్నారు కానీ , అప్పటి ప్రణాళికా సంఘం ఆకర్షిత 'ల్యాండ్ పూలింగ్ అండ్ కోఆపరేటివ్ ఫార్మింగ్' కేంద్రీకృత ప్రణాళికను తీవ్రంగా వ్యతిరేకించారని చరణ్ సింగ్ స్పష్టం చేశారు.

పీవీ నరసింహారావు హయాంలోనే భారత్ డబ్ల్యూ టి ఒ లో చేరి భారత వ్యవసాయ రంగాన్ని అంతర్జాతీయంగా పోటీపడేలా వ్యవసాయ ఒప్పందం (ఎఒఎ)పై సంతకం చేసింది. అప్పటి వరకు దిగుమతులను పరిమితం చేయడమే భారతదేశ విధాన విధానం: కానీ నరసింహరావు హయాంలో భారతదేశం అగ్రి ఎక్స్ పోర్ట్ లను ఒక ముఖ్యమైన విదేశీ మారకద్రవ్య సంపాదనగా చూసింది. అపెడాకు బడ్జెట్ , సంస్థాగత మద్దతుతో, భారతీయ వ్యవసాయం ప్రపంచవ్యాప్తంగా పోటీపడటానికి ఆయన దోహద పడ్డారు. అయినప్పటికీ దేశీయ వాణిజ్యం నియంత్రిత వాణిజ్య పద్ధతుల ద్వారా కొనసాగింది, ఇది సేకరణ ఏజెన్సీలకు ఎపిఎంసి రిజిస్టర్డ్ వ్యాపారులకు మంచిది, కానీ రైతులకు కాదు. అంతేకాకుండా.. వ్యాపారులు తమ మార్కెట్ గా ప్రపంచాన్ని చూస్తుండగా.. రైతులు మాత్రం ఆయా మార్కెట్ యార్డులకు కేటాయించిన ప్రాంతానికే పరిమితమయ్యారు. కానీ ఆయన చేసిన అత్యంత అర్థవంతమైన విధాన జోక్యం 1994లో ఎస్ఎఫ్ఎసి (వ్యవసాయానికి జాతీయ ఎలక్ట్రానిక్ మార్కెట్ ను ఏర్పాటు చేసే బాధ్యతను ఇప్పుడు అప్పగించిన సంస్థ) ను ఏర్పాటు చేయడం, తద్వారా రైతుకు 'గ్లోకల్ అడ్వాంటేజ్ ' – స్థానిక ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌ను అందించడం.

ఇవన్నీ ఎనిమిదేళ్ల క్రితం బైసఖ్ మొదటి రోజు (ఏప్రిల్ 14)న ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన పరివర్తనాత్మక కార్యక్రమానికి నేపథ్యాన్ని, సందర్భాన్ని అందించాయి. ఇక్కడ చెప్పేది ఎస్ఎఫ్ఎసి మద్దతు ఉన్న ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఇ–నామ్) చొరవ– 'ఫిజిటల్ (ఫిజికల్ ప్లస్ డిజిటల్) మార్కెట్'– గురించి. ఫిజికల్ బ్యాక్ ఎండ్ తో కూడిన సింగిల్ విండో పోర్టల్ ఇది, ఇది కార్యాచరణ సమాచారం, భౌతిక మౌలిక సదుపాయాలు, ట్రేడ్ ఎంపికలు, ఆర్థిక సెటిల్ మెంట్ లను అందిస్తుంది. ఇన్ఫర్మేషన్ భాగం కమోడిటీ రాక, నాణ్యత, ధరలపై నోటిఫికేషన్లను అందిస్తుంది. భౌతిక మౌలిక సదుపాయాలలో మార్కెట్ యార్డులు, స్టోరేజీ గోడౌన్లు, వెయిట్ బ్రిడ్జిలు, కార్టెక్స్ యంత్రాలు, తేమను పరీక్షించే పరికరాలు ఉన్నాయి. తూకం, పరీక్షించడం,

FARMER'S
Market

వేర్ హౌసింగ్ వంటి సేవలను కూడా అందిస్తోంది.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం, 'స్పెసిఫిక్ లాట్స్', 'ట్రేడ్ ఆఫర్స్' పరంగా 'ఉత్పత్తుల అమ్మకం, కొనుగోళ్లకు ఆఫర్లు'గా మండీల రాకపోకలను నిర్వహిస్తోంది. నాల్గవ అంశం లో వాస్తవ వాణిజ్యం, రైతుల ఖాతాలో నేరుగా చెల్లింపుల ఎలక్ట్రానిక్ సెటిల్మెంట్ ఉన్నాయి. ఇది స్పెక్యులేటివ్ ఫ్యూచర్స్ ట్రేడింగ్ కంటే భిన్నంగా ఉంటుంది, ఎందుకంటే ఆన్ లైన్ సెటిల్మెంట్ తో పాటు మార్కెట్ యార్డులో భౌతిక సేవలు వేగవంతం కావడంతో సెటిల్మెంట్ 'ఇక్కడ–ఇప్పుడు' ప్రాతిపదికపై జరుగుతుంది. నేడు ఎస్ఎఫ్ఎసి ఈ చొరవకు ధన్యవాదాలు, 10.7 మిలియన్ల మంది రైతులకు 23 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 1389 నియంత్రిత హోల్ సేల్ మార్కెట్లలో తమ స్వంత మొబైల్ ఫోన్ లో వారి స్వంత భాషలో లావాదేవీలు జరిపే స్వేచ్ఛ, సౌలభ్యం , సదుపాయం ఉంది. మరో 1.7 లక్షల ఇంటిగ్రేటెడ్ లైసెన్సులను భాగస్వామ్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జారీ చేశాయి. 3500 ఎఫ్‌పిఒల క్రియాశీలక భాగస్వామ్యం మరింత ముఖ్యమైనది – వారి లావాదేవీలు ఈ ప్లాట్ ఫాం కు మద్దతును ప్రతిబింబిస్తాయి. జనవరి 2024 నాటికి ఈ ప్లాట్ ఫాంపై రూ.3 లక్షల కోట్లకు పైగా వ్యాపారం జరిగింది.

ముగించడానికి ముందు, ఈ విజయవంతమైన జోక్యం నేపథ్య గాథను పంచుకోవడం తప్పనిసరి. 50వ దశకంలో ఏపీఎంసీలు ప్రవేశపెట్టినప్పుడు పడిపోయిన అమ్మకాల నుంచి రైతుకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందనే చెప్పాలి. కెసిసి గ్రామీణ పరపతికి సర్వవ్యాప్త సాధనంగా మారడానికి ముందు ఇది జరిగింది, ఎందుకంటే ఆ రోజుల్లో వడ్డీ వ్యాపారులు రైతులకు రుణాలు అడ్వాన్స్ చేశారు. పంటను వ్యవసాయ క్షేత్రం గేటు వద్దనే విక్రయించమని ఒత్తిడి చేశారు. 'ధరల అన్వేషణ'ను నిర్ధారించడానికి, ఎం ఎస్ పి పాలనలో రాష్ట్ర ఏజెన్సీల ద్వారా సేకరణకు ఒక వేదికను అందించడానికి ఎపిఎంసి లను రూపొందించారు. అయితే, ఈ ప్రక్రియలో, ఇది ఒక ప్రత్యేక తరగతి మధ్యవర్తులను కూడా – దాని నోటిఫైడ్ కమాండ్ ఏరియాతో నిర్దిష్ట మండీలో పనిచేయడానికి లైసెన్స్ ఉన్న వ్యాపారి– సృష్టించింది. ఏదేమైనా, భారతదేశం ఐటి సూపర్ పవర్‌గా మారడం, వ్యవసాయం ఒక రైతు నుండి మార్కెట్ ఉత్పత్తి విధానానికి మారడంతో, వాణిజ్యం పరిమితులను మార్చాల్సిన అవసరం ఏర్పడింది. సన్నకారు, చిన్నకారు రైతుల వ్యాపార నిబంధనలను మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక సాధనాలను ఉపయోగించుకోవడానికి ఎస్ ఎఫ్ ఎసి వంటి సంస్థలు స్థాపించబడ్డాయి.

అగ్రిబిజినెస్ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వెంచర్ క్యాపిటల్ ఫండ్స్ అందించడం నుంచి మౌలిక సదుపాయాల కల్పన వరకు ఎఫ్ పి ఒ లు, మార్కెట్ ఇంటెలిజెన్స్, వేర్ హౌసింగ్, ప్రొక్యూర్‌మెంట్ సపోర్ట్ వంటి అంశాల్లో ఎస్ ఎఫ్ ఎ సి కొత్త పుంతలు తొక్కింది. అప్పుడు– ఈనామ్ స్థాపన బాధ్యతను కూడా ఎస్ ఎఫ్ ఎ సి కే ఇచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఈ–మార్కెట్ ప్లాట్ఫామ్ ఏర్పాటు కోసం ఆ నియంత్రిత మండీల్లో కంప్యూటర్ హార్డ్వేర్, ఇంటర్నెట్ సదుపాయం, అస్సేయింగ్ ఎక్విప్మెంట్ వంటి పరికరాలు/ మౌలిక సదుపాయాల కోసం వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక్కో మండీకి రూ.30 లక్షలు గ్రాంట్ ఇచ్చింది. క్లీనింగ్, గ్రేడింగ్, ప్యాకేజింగ్ సదుపాయాలు, బయో కంపోస్టింగ్ యూనిట్ వంటి అదనపు మౌలిక సదుపాయాల కల్పన కోసం దీనిని 2017 నుంచి రూ.75 లక్షలకు పెంచారు.

మొదటి మూడేళ్లలో సుమారు 200 మండీలను దీని పరిధిలోకి తీసుకురాగా, 2020 మే నాటికి 415 మండీలు, 2022 జూలై నాటికి మరో 260 మండీలు, 2023 మార్చి నాటికి మరో 101 మండీలు, గత క్యాలెండర్ ఇయర్ ముగిసే నాటికి 28 మండీలతో వేగం పుంజుకుంది. ప్రతి త్రైమాసికంలో ఈ సంఖ్య పెరుగుతోంది! విధాన రూపకల్పన అనేది సులభమైన భాగం. ఫిజికల్, ఐటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు మరింత కష్టం. దాన్ని క్షేత్రస్థాయిలో పనిచేసేలా చేయడమే అత్యంత కష్టమైన పని. ఇ–నామ్ తో అనుసంధానించబడిన ప్రతి మండీకి ఒక సంవత్సరం పాటు ప్రారంభ హ్యాండ్ హోల్డింగ్ కోసం ఐటి నిపుణుడిని (మండీ అనలిస్ట్) ఎస్ఎఫ్ఎసి గుర్తించి మద్దతు ఇస్తుంది. వారు రాష్ట్ర కోఆర్డినేటర్ (లు)కు నివేదిస్తారు, వారు ఒక్కొక్కరు 50 మండీ లకు రోజువారీ సమన్వయాన్ని నిర్వహిస్తారు. రైతులు, వ్యాపా రులు, కమీషన్ ఏజెంట్లు, మండీ అధికారులు – ఇ నామ్ వ్యవ స్థలో భాగస్వాములందరికీ ప్రో బోనో శిక్షణను అందించడానికి కూడా బాధ్యత వహిస్తారు. తరువాత ఏమిటి? తన విజయాలపై దృష్టి పెట్టకుండా... ఇ నామ్ సరికొత్త, ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతోంది. ఏపీఎంసీ /ఆర్ఎంసీ మండీలకు అతీతంగా ప్లాట్ఫామ్ ను తెరవడం ద్వారా ఈ–నామ్ విస్తరణ, ఏకీకరణను మరింత సృష్టించడానికి, రైతులు పోటీ ధరను సాధించడానికి దోహదపడుతుంది. ఈ–నామ్ ద్వారా గిడ్డంగుల ఆధారిత అమ్మకాలు (డబ్ల్యుబిఎస్), ఇ– ఎన్ డబ్ల్యు ఆర్ వాణిజ్యానికి ప్రాధాన్యత పెరిగింది. ఇది నాణ్యత అంచనా, వాణిజ్య విశ్వసనీయ గ్రేడ్ ప్రమాణాలతో పాటు అంతర్– మండీ, అంతర్–రాష్ట్రాన్ని ప్రోత్సహిస్తుందని భావిస్తున్నారు. తుది విశ్లేషణగా, ధరను కనుగొనడం, విక్రయించే స్వేచ్ఛ రైతుకు మరింత ప్రయోజనాన్ని అందిస్తుంది.

పౌర్ణమినాడు నదీ, సముద్ర స్నానాలకు శ్రేష్ఠం

మాఘమాసానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. పుణ్యస్నానాలకు, పుణ్యక్షేత్రాల దర్శనానికి ఈ మాసం ఎంతో పవిత్రమైనది. అలాగే మాఘపౌర్ణమి నదీస్నానాలకు, సముద్ర స్నానాలకు మరీ ప్రత్యేకంగా చెప్పబడింది. ఈ మాసానికి పరిపోషకుడు మాధవుడు. 'మా అంటే మహాలక్ష్మీ. 'ధనుడు' అంటే భర్త. మాధవుడు అంటే లక్ష్మీదేవికి భర్త అని అర్థం. అందుకే శ్రీమహాలక్ష్మి కూడా ఈ మాసాన్ని ఎంతగానో ఇష్టపడుతుంది. లక్ష్మీనారాయణులకు ప్రీతికరమైన మాసం కనుక శ్రీవైష్ణవులకు ఈ మాఘమాసం ఎంతో ప్రధానమైనది. విద్యాధిదేవత, వాగ్దేవి, జ్ఞానప్రదాయిని అయిన సరస్వతీదేవి ఈ మాఘమాసంలోనే శుద్ధ పంచిమినాడు జన్మించింది. అందుకే మాఘశుద్ధ పంచమిని 'శ్రీపంచమి' అని అంటారు. 'శ్రీ' అంటే లక్ష్మీదేవి అని అర్థం. మానవునకు అవసరమైన ఆరు సంపదలలోను విద్యాసంపద ఒకటి. కనుకనే శ్రీమహాలక్ష్మి 'శ్రీపంచమి'నాడు సరర్వతీదేవి రూపంలో భాసిస్తుంది. ఈ రోజునే తల్లిదండ్రులు తమ పిల్లలకు 'అక్షరభ్యాసం' జరిపిస్తారు. నిజానికి మకర సంక్రమణం జరిగినది మొదలు కుంభసంక్రమణం జరిగేవరకు మధ్య ఉండే మధ్యకాలమే 'మాఘమాసం'. పవిత్రస్నానాలు పౌష్య శుక్ల పూర్ణిమతో మొదలై మాఘశుక్ల పూర్ణిమటో ముగుస్తాయి. చాంద్రమానం అనుసరించేవారికి ఈ మాఘమాసం పౌష్య బహుళ అమావాస్యతో ప్రారంభమై మాఘ బహుళ అమావాస్యతో ముగుస్తుంది. ఈ మాఘమాసం మొత్తం పవిత్రస్నానాలు చేయడం విశేష పూర్వప్రదం. కానీ, ఈ యాంత్రిక జీవితంలో అది సాధ్యం కానీ పని తెలిసే ... కనీసం 'మాఘపూర్ణిమ' నాడైనా నదీస్నానం గానీ, సముద్రస్నానం గానీ చేస్తే మాఘమాసం మొత్తం పవిత్ర స్నానాలు చేసిన ఫలితం వస్తుందని పెద్దలంటారు. ఎందుకంటే మాఘపూర్ణిమను 'మహామాఘి' అని అంటారు. సంవత్సరంలో వచ్చే 12 పూర్ణిమలలోనూ 'మాఘ పూర్ణిమ' అత్యంత విశేషమైనది. ఈ 'మహామాఘి' శివ, కేశవులిద్దరికీ ప్రీతికరమైనది. అందుకే ఈ మాఘ పూర్ణిమ నాడు తప్పకుండా సముద్రస్నానం చేసితీరాలి. శివ, కేశవులిద్దరినీ ఆరాధించి తరించాలి. ఈ మాఘమాసంలోనే ఆరోగ్యప్రదాత అయిన సూర్యుడు సప్తమి తిథినాడు జన్మించాడు. అందుకే మాఘశుద్ధసప్తమి 'రథసప్తమి' పర్వదినం అయింది. లయకారుడైన పరమేశ్వరుడు లింగాకారంలో ఉద్భవించి మాఘ బహుళ చతుర్దశిని 'శివరాత్రి' పర్వదినం చేశాడు. విష్ణుసహస్రనామ స్తోత్రాన్ని సర్వమానవాళికి అందించిన భీష్మ పితామహుడు ఈ మాఘ శుద్ధ అష్టమినాడు పరమపదం చేరి, మాఘశుద్ధ ఏకాదశి 'భీష్మ ఏకాదశి' పర్వదినం చేశాడు. త్రిమతాచార్యులలో ఒకరైన 'మధ్వాచార్యుడు' ఈ మాఘశుద్ధ నవమినాడు వైకుంఠ ప్రాప్తి పొందాడు. ఉడిపి కృష్ణుని మనం చూడగలుగు తున్నామంటే అందుకు మధ్వాచార్యుని కరుణాకటాక్షమే కారణం. అందుకే మాఘశుద్ధ నవమిని 'మధ్వనవమి'గా పాటిస్తూ ఉడిపి క్షేత్రంలో

ఎంతో కోలాహాలంగా కృష్ణునికి విశేషమైన ఉత్సవాలు, వేడుకలు చేస్తారు. జ్యోతిషశాస్త్ర ప్రకారం ఈ మాసాన్ని 'కేతువు' పరిపాలిస్తూంటాడు. కేతువు జ్ఞానప్రదాత, మోక్షకారకుడు. కనుక ఈ మాసంలో కేతువు విశేష పూజలు అందుకుంటాడు. చాంద్రమానం ప్రకారం చంద్రుడు 'మఖ' నక్షత్ర మండలంతో కూడి వుండే మాసం కనుక ఈ మాసానికి 'మాఘమాసం అనే పేరు వచ్చింది. మాఘ అమావాస్య పితృకార్యాచరణకు ఎంతో ప్రధానమైన రోజు. ఆ రోజున పైతృకం చేస్తే పితృదేవతలు పదివేల సంవత్సరాల పాటు స్వర్గసుఖాలు అనుభవిస్తారని పురాణాలు చెబుతున్నాయి. సాధారణంగా గ్రహణకాలాలు, సంక్రమణాలు 'పైతృకాలకు' ఎంతో అనువైన కాలాలుగా భావిస్తారు. అయితే, ఆదివారం, అమావాస్య, శ్రవణనక్షత్రం, వ్యతీపాత యోగం అన్నీ ఒకేరోజున కలిసివస్తే దాన్ని 'అర్ధోదయ పుణ్యకాలం' అంటారు. అది గ్రహణకాలం కన్నా గొప్పదని శాస్త్రాలు చెబుతున్నాయి. పైగా మాఘ అమావాస్య, శతభిష నక్షత్రంలో కూడి వుంటే మరింత విశేషమని ధర్మసింధువు చెబుతుంది. కనుక, ఈ మాఘ అమావాస్య నాడు పితృదేవతలను స్మరిస్తే, పుత్రధర్మాన్ని నిర్వర్తించిన వారిమౌతాం. సకల నదీ, నదాలు చివరకు సముద్రంతోనే సంగమిస్తాయి. కనుక, సముద్రస్నానం చేస్తే సకల నదులలోనూ స్నానం చేసిన పుణ్యఫలం దక్కుతుంది. ముఖ్యంగా సముద్రుడి ప్రత్యేకత ఏమిటంటే ... ప్రతినిత్యం సూర్యకిరణాలవల్ల, ఎంతో నీరు ఆవిరి అవుతున్నా సముద్రం యొక్క పరిమాణం తగ్గదు. అలాగే, ఎన్నో జీవనదులు తనలో కలుస్తున్నా సాగరుని పరిమాణం పెరగదు. స్థిరత్వం ఆయన ధర్మం. సాగరుడు సంతోశప్రదుడు. సంవత్సరంలో నాలుగుసార్లు సాగరస్నానం చేయాలనీ, అవి కూడా 'ఆషాఢ పూర్ణిమ, కార్తీక పూర్ణిమ, మాఘపూర్ణిమ, వైశాఖ పూర్ణిమ'లలో చేయాలని, ఆలా సాగరస్నానాలు చేసినవారికి సముద్రుడు సంపూర్ణ ఆరోగ్యం కలుగజేస్తాడని పురాణాలు చెప్పాయి. 'స్నానం బ్రాహ్మీ ముహూర్తాన్ని నదీ స్నానానికి అనుకూల సమయంగా నిర్ణయించారు.

సూర్యోదయకాలం నుంచి, సూర్యాస్తమయం వరకూ ప్రసరించే సూర్యకిరణాలలోని విద్యుచ్ఛక్తిని నదీజలాలు, సాగర జలాలు తమలో నిక్షిప్తం చేసుకుంటాయి. తన వెండి వెలుగులతో జగతిని జ్యోత్స్నామయం చేసే చంద్రుడు తన కిరణాలలోని అమృతత్వాన్ని, ఔశదీ విలువలను నదీజలాలకు అనుగ్రహిస్తాడు. నీటిలో వుండే ఈ అద్భుతశక్తులు ... తిరిగి సూర్యకిరణాలకు పరావర్తనం చెంది అంతరించి పోతాయి. అందుకే సూర్యోదయానికి పూర్వమే స్నానం పూర్తి చేయాలనే నియమాన్ని విధించారు. మాఘమాసం మొత్తం పవిత్రస్నానాలు చేయడానికి వీలు కుదరకపోతే, మాఘమాసం చివరి మూడురోజులైనా పవిత్రస్నానాలు చేస్తే మంచి ఫలాన్ని పొందవచ్చు. చివర మూడుస్నానాలనూ 'అంత్యపుష్కరిణీ స్నానాలు' అంటారు. సాధారణ స్నానం శరీర మలినాన్ని పోగొడితే, మాఘమాసం, మనసులోని మాలిన్యాన్ని పోగొట్టి మాధవుని సన్నిధికి చేరుస్తుంది.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి
Telangana Pradesh Congress Committee

మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం

ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత పాల్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, వెలుతురు:
ఢిల్లీ–హర్యానా సరిహద్దులో అన్నదాతలు చేస్తున్న ఆందోళనల్లో రైతులపై మోదీ ప్రభుత్వం చేస్తున్నది యుద్ధం అని ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత పాల్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు పేర్కొన్నారు. గురువారం గాంధీ భవన్‌లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో సుజాత పాల్ మాట్లాడుతూ రైతులు వారి న్యాయమైన డిమాండ్ సాధన కోసం ఢిల్లీకి వెళ్తే వారిపై ఉక్కుపాదం మోపిన మోడీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని అన్నారు. రైతుల పంటలకు కనీస మద్దతు ధరలను చట్టబద్ధం చేయాలని మోడీని కలవడానికి వస్తే ఒక యువ 20 ఏళ్ల రైతును మోడీ ప్రభుత్వం కాల్చి చంపిందని, న్యాయం కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తుంటే, మోడీ రైతులను కాల్చు చంపుతున్నారని అన్నారు. ఇది భారత్ పాక్ సరిహద్దులో జరుగుతున్న యుద్ధం కాదని అన్నారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మళ్ళీ రైతులు ఉద్యమం చేస్తున్నారని, రైతు వ్యతిరేక ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అని, గతంలో కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న నిరంకుశ మోడీ ప్రభుత్వం ఉత్తర్ ప్రదేశ్ లో అధికార మదంతో రైతులని కారుతో తొక్కించి అనేక మంది రైతులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమయిందని, రైతన్నలకు కాంగ్రెస్ పార్టీ ఆసరాగా నిలుస్తుందని, మోడీ ప్రజా వ్యతిరేకంగా పాలన చేస్తున్నారని, ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు భవానీ రెడ్డి, వచన్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మాధవరం కాంతారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అర్చనపల్లి సూర్యారావు

కూకట్‌పల్లి, వెలుతురు: కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు జన్మదిన సందర్భంగా గురువారం రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యరావు కూకట్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో వారిని కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ ఓ.బీ.సీ మోర్చ నాయకులతోపాటు కూకట్ పల్లి డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అతితక్కువ ధరలో ఓపెన్ ప్లాట్స్

- నేనావత్ రవికుమార్.

మంచాల, వెలుతురు: శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీ డెవలపర్స్ ఈరోజు జరిగిన కార్యక్రమలసీనియర్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న నేనావత్ రవికుమార్.పవర్ ఫుల్ వెపన్ టీం.నుండిమాట్లాడుతూ గజానికి4,600 నుండి 1999 రూపాయల వరకు మా యొక్క కంపెనీలో అతి తక్కువ ధరకు దొరుకుతుంది. మా యొక్క వెంచరు బాల్నగర్ షాద్నగర్ వలిగొండ. యాదగిరిగుట్ట. వరంగల్ హైవే. భద్రాచలం హైవేఅతి తక్కువ బడ్జెట్లో ఓపెన్ ప్లాట్ లభిస్తున్నాయి. కావున అతివేగంగా అభివృద్ధి చెందుతున్న షాద్నగర్ యాదగిరిగుట్ట వైపు మా ప్రాజెక్టులు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రభు మహేంద్ర. సీనియర్ డైరెక్టర్ రవికుమార్.డైరెక్టర్ నరేష్. ప్రేమ్.మహేందర్.నాగు నాయక్.గణేష్ నాయక్.ఎండి సలీం. అజిత్. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

SRI SIDDI VINAYAKA DEVELOPERS

పెద్దమ్మ దేవాలయంలో పరశురాముని విగ్రహం ప్రతిష్టాపన

జహీరాబాద్, 22 ఫిబ్రవరి, వెలుతురు :
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని హమాలీ కాలనీ లో గల పెద్దమ్మ తల్లి దేవాలయం అవరణలో గురువారం ఉదయం పరశురాముని విగ్రహం ప్రతిష్టాపన చేశారు. ఆలయ ఆవరణలో హెూమం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ఆలయంలో ఆలయ కమిటి మెంభర్స్, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ్యా కార్యక్రమాల అనంతరం దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, మాలేష్ యాదవ్, పాలింకర్ సంతోష్, సత్యనారాయణ, బస్వరజ్, నాగేష్, సాయి, నర్సింహులు, కిట్టు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు

ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19 వరకు ఇంటర్ పరీక్షలు

మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇవ్వోద్దు

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

10వ తరగతి, ఇంటర్ పరీక్షలు

పకడ్బందీగా, సజావుగా నిర్వహించాలి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):
10వ తరగతి , ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.

గురువారం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆయన సూచించారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9–30 నుండి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 310 పరీక్ష కేంద్రాల్లో 13412 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో 6883 బాలురు కాగా 6477 మంది బాలికలు ఉన్నట్లు ఆయన తెలిపారు. గతంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులుకానీ 2300 మంది విద్యార్థిని, విద్యార్థులు జిల్లాలోని పరిగి, తాండూర్, కొడంగల్, వికారాబాద్, మోనిపేట్ మండలాల్లో 10 పరీక్ష కేంద్రాల్లో 1434 మంది బాలురు, 866 మంది బాలికలు పరీక్షలకు హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19 వరకు ఇంటర్ పరీక్షలు

ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 29 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంటర్ పరీక్షలో 16823 మంది పరీక్షలకు హాజరు హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 7799 విద్యార్థులు ఉండగా ఇందులో జనరల్ 6447, వృత్తి విద్యలో 1352 మంది పరీక్షలు రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో 9024 మంది విద్యార్థులుండగా 7689 మంది జనరల్ కాగా 1335 మంది వృత్తి విద్య కోర్సు కు సంబంధించిన విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన వివరించారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచేందుకు 10 పోలీస్ స్టేషన్ల గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు.
పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు.

అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో మురుగు కాలువలు శుభ్రపరచాలని పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని తెలి పారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇవ్వోద్దు

జిల్లాలో మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ తెలిపారు. కాపీయింగ్ జరిగినట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తప్పులు చేసి ఇబ్బందులు పడకుండా పరీక్షలు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కంటే నాణ్యమైన ఫలితాలే అవసరమని కలెక్టర్ తెలిపారు. జిల్లా సమన్వయ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్డీవో విజయ్ కుమారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.శంకర్ నాయక్, డిఈఓ రేణుకాదేవి, డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్ , విద్యుత్ శాఖ ఎస్.ఇ.జయ రాజు, ఆర్టీసీ ట్రాఫిక్ ఇంచార్జ్ మనోహర్ దాస్ , డిటిఓ జస్వంత్ కుమార్, పోస్టల్ సిబ్బంది, మండల స్థాయి అధికారులు జూమ్‌లో పాల్గొన్నారు.

పూలపల్లి పెట్రోల్ బంక్ పున ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

పెట్రోల్ బంక్‌లో వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి : చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య..

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):
ప్రజావసరాలకు అనుగుణంగా వ్యాపార సంస్థలు నెలకొల్ప డం అభినందనీయమని.. పెట్రోల్ బంక్‌లో వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం పోలపల్లి గేట్ సమీపంలో ఉన్నటువంటి శ్రీ సాయిరాం పెట్రోల్ బంక్‌ను పునః ప్రారంభం సందర్భంగా పెట్రోల్ బంక్ యజమాని పిఎసిఎస్ డైరెక్టర్ విట్టల్ రెడ్డితో కలిసి చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు సూచించారు.రేపటి నుంచి శ్రీ సాయిరాం పెట్రోల్ పంపు పెట్రోల్,డీజిల్ అందుబాటులో ఉంటుందని వాహనదారులు పెట్రోల్ బంకులు వినియోగించుకోవాలని చెప్పారు. పెట్రోల్ పంపు ఏర్పాటు చేయడం ద్వారా సుమారు పదిమందికి అందులో ఉపాధి అవకాశం దొరుకుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మికాంత్ రెడ్డి,రంగారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాన్ని

కూల్చివేసిన బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అనుచరులు

ఎమ్మెల్యే అండతో చించల్పేట్ గ్రామంలో దౌర్జన్యంగా దాడులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):
నవాబుపేట్ మండలం చించల్పేట్ గ్రామానికి సంబంధించిన గత 20 సంవత్సరాలుగా కురుమ సంఘం ఏర్పాటు చేసుకున్న వినాయక మండపాన్ని దౌర్జన్యంగా ఎమ్మెల్యే అనుచరులు కూల్చివేయడం జరిగిందని ఆ గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు ప్రజలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసినందువలన మా మండపాన్ని కూల్చివేస్తున్నారని గ్రామానికి చెందిన కురుమ సంఘానికి చెందిన ప్రజలు పేర్కొన్నారు అదేవిధంగా గత 20 సంవత్సరాలుగా ఊరు నడిబొడ్డున వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి స్థలాలు లేని కుటుంబాలు పెళ్లిళ్లు చేసిన ఎలాంటి శుభకార్యాలు చేసిన అదే మండపం దగ్గర భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ప్రభుత్వంతో పని లేకుండా ఎమ్మెల్యే సొంత నిర్ణయంతో ఇలాంటి దౌర్జనమైన పనులకు దిగడం ఎంతవరకు సమంజసమని గ్రామానికి చెందిన ప్రజలు పేర్కొన్నారు అదేవిధంగా గ్రామానికి చెందిన కొందరు టీఆర్ఎస్ నాయకులు దౌర్జన్యంగా మాపై దాడికి ప్రయత్నించగా మేము మండలం కి వెళ్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు సిఐ ఆంజనేయులు ఎస్సై భరత్ భూషణ్ డిఎస్పి అంజయ్య వాళ్ళు వచ్చి గ్రామానికి చెందిన వ్యక్తులతో మాట్లాడి అందరి మధ్యలో ఈ యొక్క సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నించగా మేము ఎలాంటి ఒప్పందానికి పోలేదని వారు పేర్కొన్నారు అదేవిధంగా ఎంపీడీవో సర్పంచిని అడిగి మీరు ప్రభుత్వ బలంగా కానీ అధికారుల ఫలంగా కానీ ఎలాంటి పర్మిషన్ లేకుండా మీరు ఎలాగా పరిమిషన్ ఇస్తారని సర్పంచిని అడగగా అతను ఎంపిడిఓ కు సర్పంచ్ గత 20 సంవత్సరాలుగా ఇదే స్థలంలో మండపం ఏర్పాటు చేసి ఇక్కడే వినాయక చేయడం జరుగుతుందని అదే విధంగా ఇక్కడే జాతీయ జెండా ఎగరవేయడం జరుగుతుందని పేర్కొన్నారు చుట్టుపక్కల ఇండ్లకు సంబంధించిన కుటుంబీకులు ఎలాంటి ఫంక్షన్లు చేసిన ఇక్కడే భోజనం వసతులు కల్పించడానికి వీలుగా ఉండే స్థలాన్ని అక్రమంగా అన్యాయంగా ఎమ్మెల్యే ఖాళీ యాదయ్య అతని అనుచరులు కలిసి కూల్చి వేయడం జరిగిందని మేము అందరం కలిసి ఇంటింటికి కొంత డబ్బులు నియమించి ఖర్చుతో మూడు లక్షలతో ఈ ఒక్క మండపాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు దౌర్జన్యంగా మమ్ములను బెదిరిస్తూ మాపై దాడి చేస్తూ ఈ యొక్క మండపాన్ని కూల్చివేయడం జరిగిందని పేర్కొన్నారు దీనిపైన తగిన న్యాయస్థానానికి వెళ్లి ఎస్పీ ని కలిసి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భరత్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరం కలిసి ఎస్పీ కి ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వెంటనే విచారణ చేపట్టి దీనిపై మాకు ఎలాంటి అన్యాయం జరగకుండా తగిన న్యాయం చేయవలసిందిగా పోలీసులను అదేవిధంగా నాయకులను కోరడం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఇక్కడే వినాయకుని మండపాన్ని ఏర్పాటు చేసి వినాయకుడు పూజలు అందుకుంటున్న 400 కుటుంబాలకు మండపాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా చిన్నచిన్న దావతులు చేసిన గాని ఇక్కడ ఏర్పాటుచేసి అందరికీ భోజనం వసతులు కల్పించడంలో ఈ స్థలంలో అన్ని కార్యక్రమాలు చేపడుతున్నామని దీనిపై ఎమ్మెల్యే కాలేదా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు నాకు వేయలేదు అని కోపంతో మాపై దాడి ప్రయత్నించి ఈ యొక్క స్థలాన్ని చించంపేట్ గ్రామానికి చెందిన పాండురంగారెడ్డి తెలిపారు. గ్రామ పెద్దలు కురుమ సంఘం. పి శ్రీశైలం జి అనంతయ్య పి అంజయ్య జి నాగయ్య ఏ భీమయ్య ఏ నర్సింలు యాదయ్య బీరయ్య సి శ్రీనివాస్ యు శ్రీశైలం పి ప్రవీణ్ జి హనుమంతు ఏ ప్రవీణ్ పి వినయ్ జి కృష్ణ రవి హరి పై పరమేష్ జీ నరసింహులు కే శ్రీశైలం పి యాదయ్య ఈ శేఖర్ సి మహేష్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

ఫైర్ సేఫ్టీపై అల్గోల్ బాలుర మైనారిటీ గురుకుల విద్యార్థులకు అవగాహన

అవగాహన మరియు అప్రమత్తత ఆయుధం

స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పాలం ప్రశాంత్

జహీరాబాద్, 22 ఫిబ్రవరి, వెలుతురు :
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిధిలోగల అల్గోల్ బాలుర మైనారిటీ గురుకులంలో, జహీరాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పాలం ప్రశాంత్ సూచనల మేరకు అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు మరియు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ద్వారా జరిగే అగ్ని ప్రమాదాలను నియంత్రించడానికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను ప్రదర్శన ద్వారా విద్యార్థులకు కళ్లకు కట్టినట్టు చూపించారు. అగ్ని అంటె ఏమిటి? వీటి ఎ,బి, సి, డి రకాలు. అగ్ని ప్రమాదాలు జరుగు కారణాలు, నివారించుటకు కావలసిన సూచనలు, అప్రమత్తత మరియు తెలంగాణ అగ్నిమాపక ఎమర్జెన్సీ కాల్ నెంబర్ '101', ఇతర జాగ్రత్తలపై అవగాహన కల్పించారని ప్రిన్సిపాల్స్ కే.యస్. జమీల్, జే.రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్ శ్రీనివాస్, ఫైర్ మెన్లు మహమ్మద్ రఫీయుద్దీన్, సిద్దు, డ్రైవర్ పైలట్ కమ్ ఆపరేటర్ ఎ.అశోక్, కోఆర్డినేటర్లు నాగార్జున, రహీమ్ పాష, ఇబ్రాహిమ్, డిప్యూటి వార్డెన్ సమీయుద్దీన్, స్టాఫ్ నర్స్ లు సోలొమాన్ రాజ్, ఇమ్రాన్, పీటీ అనిల్, కాజిమ్, జూనియర్ అసిస్టెంట్లు సాగర్, ఇర్ఫాన్ తొ పాటు కళాశాల, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బందితొ పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన డిఎస్పిని రామ్మోహన్ రెడ్డిని సన్మానించిన నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు

జహీరాబాద్, 22 ఫిబ్రవరి, వెలుతురు :
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీ రామ్మోహన్ రెడ్డిని నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు మర్యాదపూర్వకంగా వారి చాంబర్లో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ప్రజా సమితి వ్యవస్థాపకుడు మొహ్మద్ అల్లావుద్దీన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ జమీరుద్దీన్, నాయకులు రాందాస్, మహమ్మద్ అలీ , మహమ్మద్, అహ్మద్, శీను, విజయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాన్నంటే ఇష్టం

అచ్చమైన భాష తెలుగు
నాన్న ఉంటే మన జీవితమంత వెలుగు
ప్రయాణానికి చేరుకోవాలి గమ్యం
నాన్న లేని బ్రతుకు శూన్యం
చదువు లేని బ్రతుకు నష్టం
నాన్న లేని జీవితం కష్టం
పరిపాలించే రాజు కన్నా
ప్రేమించే నాన్న మిన్న
ప్రేమకు అపురూపం నాన్న
నా ప్రతి మలుపు నడిపించేది నాన్న
మెట్టు మెట్టులో కష్టం
నాన్న లేని బ్రతుకు నష్టం
పూజకు కావాలి పువ్వులు
నాకళ్ళకు కావాలి నాన్న నవ్వులు

- ముడావత్ శిరీష

తొమ్మిదో తరగతి, ZPHS హవేలీ ఘనపూర్, మెదక్ జిల్లా, 9948307160

పరోపకారం

అనగనగా ఒక అడవిలో కాకి మరియు కోకిల అనే రెండు పక్షులు చాల స్నేహంగా ఉండేవి. అవి ఒకరికొకరు ప్రాణానికి ప్రాణంగా ఉండేవి. ఒకరోజు పొద్దున్నే ఆహారంకోసం అవి అడవిలోకి వెళ్లాయి. ఆ ఇద్దరు స్నేహితులు అలా ఎగురుకుంటూ వెళుతున్నాయి. ఇంతలో కాకికి పక్షి ఏడుపు వినిపించింది. కాకి కిందకు చూడగా అక్కడ ఒక చిన్నపక్షి ఏడుస్తూ చెట్టుపై కనిపించింది. ఇద్దరు స్నేహితులు ఆ చెట్టుపై వాలి ఆ పక్షిని "ఏమి జరిగింది?నీవు ఎందుకు ఏడుస్తున్నావు? " అని అడిగారు. అప్పుడు ఆ పక్షి "మా అమ్మానాన్నలు ఆహారంకోసం వెళ్లి రెండురోజులు అయింది. ఇంకా తిరిగి రాలేదు. నాకు చాల ఆకలి వేస్తుంది. అలాగే భయం వేస్తుంది." అని సమాధానం చెప్పింది. అప్పుడు కోకిల ఆ పిల్లపక్షితో ఉంటే కాకి వెళ్లి ఆహారం తెచ్చి తినిపించింది. ఆ పక్షి కడుపునిండినాక వారికి ధన్యవాదాలు తెలిపింది.

కొద్దిసేపటికి స్నేహితులిద్దరు నీ "పేరేమిటి?" అని ఆ పక్షిని అడగగా "నా పేరు చిలుక" అని సమాధానం ఇచ్చింది. అప్పుడు చిలుకతో "ఇప్పటినుండి మనం ముగ్గురం స్నేహితులం. నువ్వు మాతోనే ఉండు. ముగ్గురం కలిసి మీ అమ్మానాన్నలను వెతుకుదాం" అని కాకి కోకిలలు అన్నారు. మరుసటిరోజు నుండి ఆ ముగ్గురు కలిసి చిలుక అమ్మానాన్నల కోసం అడవి అంతా వెదకడం మొదలుపెట్టారు. చిలుక అమ్మానాన్నలు ఒకచోట వలలో చిక్కుకుని ఉన్నారు. వారు ముగ్గురు కలిసి ఉపాయంతో వారిని కాపాడారు. తనకు సహాయం చేసినందుకు చిలుక కాకి,కోకిలలకు కృతజ్ఞతలు చెప్పింది. చిలుక అమ్మానాన్నలు కూడా ధన్యవాదములు తెలిపాయి. నాటినుండి అవి కలిసిమెలిసి సంతోషంగా ఉన్నాయి.

- ముస్త్యాల భానుప్రకాశ్

9 వ తరగతి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

నర్సాయపల్లి గ్రామం, మద్దూరు మండలం, సిద్ధిపేట జిల్లా

హెల్త్ టూరిజంగా హైదరాబాద్

వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

రాజేంద్రనగర్ (వెలుతురు):
మహా నగరాన్ని ఆరోగ్య టూరిజంగా అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ లోని జెర్మన్ టెన్ ఆస్పత్రిలో గురువారం రూ.3.5 కోట్లు విలువైన అత్యాధునిక వైద్య పరికరాలు,బ్రెయిన్,గుండెకు సంబంధించిన స్పెషల్ పరికరాలు,రోబోటిక్ అడ్వాన్స్ మిషన్లను ఆస్పత్రి యజమాన్యంతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరాన్ని వరల్డ్ హెల్త్ టూరిజం హబ్ గా మారుస్తున్నట్లు వివరించారు.

ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి వైద్యం కోసం హైదరాబాద్‌కు రావడం అభినందనీయమని కొనియాడారు.నగరానికి మూసీకి ఎంతో విడదీయలేని అనుబంధం ఉందని ఆయన తెలిపారు.

ఈ నేపథ్యంలో మూసీ నదిని ఆధునికరించి అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు.ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. వైద్యుడికి,రోగికి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఆస్పత్రులు,వైద్యులు నైతిక విలువలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్మన్ టైం ఆసు పత్రి చైర్మన్ జావేద్ జవార్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

GERMANTEN HOSPITALS

సమ్మక్కను గద్దెకు తీసుకు వస్తున్న ఆలయ పూజారి, జాతరలో పాల్గొన్న భక్తులు

మైలారంలో కొలువుదీరిన వన దేవతలు...

గన్నేరువరం, వెలుతురు, ఫిబ్రవరి 22:
కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో ఎంతో వైభవంగా సమ్మక్క, సారలమ్మ ల జాతర జరిగింది. బుధవారం రాత్రి సారలమ్మ ను గద్దెకు తెచ్చిన ఉత్సవ కమిటీ గురువారం సాయంకాలం 5 గంటలకు వేలాది మంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా అమ్మవారు గద్దె పై కొలువుదిరారు. అనంతరం భక్తులు అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకున్నారు. నేడు అమ్మవార్ల కు మొక్కు బడులు, శనివారం వనప్రవేశం ఉంటుందని. ఆలయ కమిటీ చైర్మన్ విలసాగరం రామచంద్రం తెలిపారు. ఈ ఉత్సవం లో ఆలయ పూజారి బుర్ర రాములు, కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, నేరెళ్ల నరేష్, కుంట లక్ష్మణ్, మర్రి వెంకటమల్లు, మొలుగు సంపత్, దొగ్గలి రాములు, నాయకులు, వేలాది భక్తులు పాల్గొన్నారు.

పంజాబ్ రైతులపై పోలీసుల కాల్పులను ఖండించండి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమాడ్

కరీంనగర్, వెలుతురు ఫిబ్రవరి22:
పంటలకు కనీస మద్దతు ధర చట్ట బద్ధత కోసం పోరాడుతున్న పంజాబ్ రైతులపై హర్యానా పోలీసులు కాల్పులు జరుపడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ తీవ్రంగా ఖండించారు. పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్ట్ అంతక స్వభావంతో అత్యంత కరకషంగా జరిపిన కాల్పులలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు శుభ కరన్ సింగ్ మరణించాడాం బాధాకరమని అన్నారు, ఈ నరాంతక దాడిని యావత్ భారత దేశంలోని ప్రజాస్వామిక వాదులు,ప్రజా సంఘాలు నిరసించాలని అన్నారు. బరితెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసుల ను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతుల పండించిన పంటకు ఎం,ఎస్, పి అంటే రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని రుణ విమోచన చట్టం తీసుకురావాలని విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్తు రంగ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని మూడు వ్యవసాయ సాగు చట్టాలను బేసిక్ గా ఉపసంహరించుకోవాలని ఢిల్లీ కేంద్రంగా సాగిన చారిత్రాత్మకమైన రైతాంగ పోరాటం మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని తదితర పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అమనూషంగా కాల్పులు చేయడం నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్పోరేట్ మతతత్వ విధానాలకు నిదర్శనమని అన్నారు.

ఢిల్లీ కేంద్రంగా సాగిన రైతాంగ పోరాటం సందర్భంగా మూడు నెలల సాగు చట్టాల ఉపసహరణకు రైతుల పంటలకు ఎం , ఎస్, పి, ఇస్తామన్నా నరేంద్ర మోడీ రాతపూర్వక హామీని అమలు చెయ్యని కారణంగా తిరిగి ఉద్యమ బాట పట్టిన రైతుల న్యాయ బద్ధమైన డిమాండ్లను ప్రభుత్వంవెంటనే పరిష్కరించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

10వ తరగతి విద్యార్థుల తల్లితండ్రులతో కాన్ఫరెన్స్

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

మీ బిడ్డ పదిలో ఫస్ట్ రావాలి... సిద్దిపేటకు పేరు తేవాలి...

ఎందులోనైనా... ఎప్పుడైన... ఎల్లప్పుడూ మన సిద్దిపేట నంబర్ వన్‌గా నిలవాలని నా తపన

- పదవ తరగతి మీ పిల్లల ఉన్నత చదువుకు భవిష్యత్ కు పునాది...

- ఇంటి వద్ద పనులు చెప్పకండి... టివిలు బంజేయించండి...

- నా ప్రయత్నం నేను చేస్తున్న. మీ బాధ్యత మీ పిల్లలను చదివించాలి...

- నేను ఉత్తరం వ్రాసిన అందిందా.... టిఫిన్ పెట్టిస్తున్న... ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసాము...

సిద్దిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి22:
సిద్దిపేట నియోజకవర్గం 100శాతం ఉత్తిర్ణత సాధించి సిద్దిపేట గౌరవాన్ని మరో సారి నిలెబట్టుకుందాం సిద్దిపేట నియోజకవర్గ పదవ తరగతి విద్యార్థుల తల్లితండ్రులతో ఉపాధ్యాయులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు వచ్చే నెల అంటే మార్చ్ 18 నుండి మీ బిడ్డ పదవ తరగతి పరీక్ష వ్రాయా బోతునారని ఈ నెల రోజులు మరింత శ్రద్దగా చదివించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు సిద్దిపేట నియోజకవర్గ 10 వ తరగతి విద్యార్థుల తల్లితండ్రులతో విద్యాధికారులతో ఉపాధ్యాయులతో గురువారం రోజున టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే నెల మర్చి 18 నుండి 10వ తరగతి పరీక్షలు సమీపస్తున్నాయని గత 6 ఏళ్లుగా నేను మీకు ఉత్తరం వ్రాస్తున్న రాష్ట్రం లో మన సిద్దిపేట అగ్రబాగాన నిలుస్తుందని చెప్పారు ఇందుకు ఉపధ్యాయుల కృషి అభినందనియమని చెప్పారు వచ్చే నెల రోజులు మీ పిల్లలను చదివించి మంచి మార్కులు వచ్చేల చూడాలన్నారు మీకు మీ పిల్లలను చదివించాలి టీవీలు బంజేయాలి పంక్షన్ లకు దూరం ఉంచాలి పొద్దున్న 4 గంటలకు నిద్ర లేపి చదివించాలి అని మీ అందరికి ఉత్తరం వ్రాసిన ప్రత్యేక తరగుతులు ఏర్పాటు చేసాం నా స్వంత డబ్బులతో సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేసాను ఇంట్లోనే అర్థం కాని సబ్జెక్ట్ ను వినేలా డిజిటల్ కంటెంట్ బుక్స్ కూడా పంపించాను ఇలా నా ప్రయత్నం మీ పిల్లలు నా బిడ్డ ల భావించి మంచిగా చదువు కొని మంచి మార్కులు రావాలని నా తాపత్రయమని చెప్పారు.. మంచి మార్కులు వస్తే మంచి ఉత్తిర్ణత సాధిస్తే నా కు నా బిడ్డ పాస్ అయింది.. మంచి మార్కులు వచ్చాయి అనే సంతోషం కలుగుతుందని

నా బిడ్డ బాగా చదివింది.మంచి మార్కులు వచ్చాయి అనే మీ కలలు నెరవేరాలి.. మీ ఆశయం నెరవేరాలి అని నా తపన అని తల్లితండ్రులకు సూచించారు.. సిద్దిపేట కు మనకి మంచి పేరు తేవాలని నా ఆకాంక్షఅని తెలియజేసారు.. మీ పిల్లలో ఆత్మవిశ్వాసం నింపాలి.. మనో దైర్యం కలిగించాలని హరీష్ రావు సూచించారు

కొంతమంది స్కూల్ కు సరిగా రాక పోవడం ప్రత్యేక తరగతుల్లో ఉండక పోవడం వలన చదువులో వెనకపడి పోతున్నారని.. ఈ నెల రోజులు స్కూల్ ప్రతి రోజు పంపించాలి ప్రత్యేక తరగతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని తల్లితండ్రులకు సూచించారు కొన్ని సబ్జెక్ట్ లో వీక్ ఉండటం ఇలా నా దృష్టికి వచ్చాయని అలాంటి వారికీ ప్రత్యేక కౌన్సిలింగ్ ఇప్పిస్తామని చెప్పారు 10వ తరగతి భవిష్యత్ కు పునాది ఇందులో మనం ఒక మెట్టు ఎక్కితే నే భవిష్యత్ లో పై చదువు లకు ఉద్యోగం కు అవకాశం ఉంటుందని ఇంటి వద్ద చదివించే బాధ్యత మీది అందుకు నా పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు

- ఇంత శ్రద్ధ తీసుకుంటున్న మీ ఋణం తీర్చుకోలేనిది సార్...

- మీరు ఎల్లప్పుడూ మా గుండెల్లో ఉంటారు సార్..

నేను పంపిన ఉత్తరం వచ్చిందా... ఉదయాన్నే నిద్ర లేపి చదివించాలి టీవీలు బంద్ చేయాలి ఇంటి వద్ద మీ పిల్లలకు పనులు చెప్పోదు అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కొంతమంది విద్యార్థుల తల్లి తండ్రులతో కన్ఫరెన్స్ లో మాట్లాడారు అందుకు చదివిస్తున్నాం సార్ మీరు పంపిన ఉత్తరం వచ్చింది అది చదవి హరీష్ రావు సార్ లెటర్ పంపాడు అని మా బిడ్డ కు చెప్పి చదివిస్తునాం సార్ అంటూ చెప్పారు.. చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన స్వామి మాట్లాడుతూ... సార్ మా బిడ్డ గురించి ఇంత శ్రద్ధ తీసుకుంటున్న మీకు ఎంత చెప్పిన ఋణం తీర్చుకోలేనిది అంటూ ఉద్వేగంగా చెప్పారు అందుకే మెము మీ అభిమానులం మీరు ఎల్లప్పుడూ మా గుండెల్లో ఉంటారు అందుకు హరీష్ రావు గారు సమాధానం ఇస్తూ సిద్ధిపేట నా కుటుంబం నా బిడ్డల భావిస్తా ఇది నా బాధ్యత అంటూ చెప్పారు.

రైతు బంధో.. రామచంద్రా!

- 3 ఎకరాల వరకే జమైన రైతుబంధు డబ్బులు.. సగం భూమికి సాయం అందలే!

- కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేసే కుట్ర జరుగుతుందా?

సిద్దిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి 22:
ఈ ఏడాది యాసంగి సాగుకు రైతుబంధు సాయం పంపిణీ అయోమయంగా మారింది. సీజన్ మొదలైనా ఇంకా సగం భూమికి పంట పెట్టుబడి అందకపోవడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నరు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకాలంలో పెట్టుబడి సాయం అందడంతో అప్పుల కోసం ఎదురుచూడకుండా అన్నదాత ఉత్సాహంగా పంటలను సాగు చేసుకున్నది.
రాష్ట్రంలోని రైతులు రైతు బంధు కోసం వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు నిత్యం తమ బ్యాంక్ ఖాతాలు చెక్ చేసుకుంటున్నారు. రైతు బంధు పడిందా లేదా అని చర్చించుకుంటున్నారు. ఏఊర్లో చూసినా ఇదే చర్చ. అయితే ఇప్పటివరకు మూడెకరాల లోపు రైతులందరికీ అకౌంట్లో సొమ్ము జమ చేశామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నా. క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి ఉందా? అన్నది డౌటే.. చాలా మంది మూడెకరాల లోపు భూమి ఉన్న సైతం తమకు రైతు బంధు పడలేదనిచెబుతున్నారు. దీంతో ఈ పథకం మీద నీలినీడలు కమ్ముకున్నాయి

రైతు బంధు పథకం ముఖ్య ఉదేశ్యం రైతులకు పెట్టుబడి సహాయం అందించడం అంతే కాకుండా వారికి అవసరమైన విత్తనాలు కొనుగోలుకి మరియు పంట దిగుబడి తగ్గించే పురుగుల సంహారానికి పురుగుల మందు కొనుగోలుకి మరియు వ్యవసాయ కూలీల ఖర్చులకు ఆ నాటి తెలంగాణ ప్రభుత్వం అందించే రైతుబంధు చాలా ఉపయోగకరంగా ఉండేది.రైతుకు లబ్ధి చేకూరే విధంగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది రైతు భరోసా దేవుడెరుగు.

రైతు బంధు కోసం ఆపసోపాలు వేయికండ్లతో అన్నదాతల ఎదురుచూపులు ఎన్ని ఎకరాల వరకు ఇచ్చారు? ఎంతమందికి ఇచ్చారు..? సర్కారు నుంచి నో క్లారిటీ అడిగితే ఎదురుదాడి నిలదీస్తే నిందలు సీజన్ పోతున్నా కనికరించని సర్కారు దిక్కుతోచని స్థితిలో రైతులు వాస్తవానికి ఈస్కీమ్ కేసీఆర్ మానసపుత్రిక పెట్టుబడి పెట్టే సాయంలో రైతుల దగ్గర డబ్బు ఉంటే వాళు అప్పు చేయాల్సిన అవసరం ఉండదన్న గొప్ప లక్ష్యంతో గత ప్రభుత్వం ఈ స్కీమ్ తీసుకొచ్చిందిరైతు భరోసా దేవుడెరుగు రైతు బంధు కోసం ఆపసోపాలు పడాల్సి వస్తుంది. వేయికండ్లతో అన్నదాతల ఎదురుచూపులు తాము పవర్ లోకి రాగనే ఎకరానికి రూ.15,000 ఇస్తామన్నారు. దీంతో రైతులు నమ్మి ఆ పార్టీకి ఓటేశారు నిజానికి కాంగ్రెస్ హామీ ప్రకారం.. రైతులకు ఎక్కువ సొమ్ము రావాలివారితో పాటూ రైతు కూలీలకు కౌలు రైతులకు కూడా పరిహారం అందాల్సి ఉంది. అయితే ప్రస్తుతం రైతు బంధు పథకమే అమలు కావడం లేదు.సీజన్ పోతున్నా నేటి వరకు పూర్తి స్థాయిలో రైతు బంధు రాక అవస్థలు పడుతున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ కనికరించని సర్కారు ఎన్ని ఎకరాల వాళ్లకు ఇచ్చారు ఎంతమందికి ఇచ్చారు సర్కారు నుంచి నో క్లారిటీ అడిగితే ఎదురుదాడి నిలదీస్తే నిందలు
ఉచిత విద్యుత్ఆరోగ్య శ్రీ అన్న పథకాల పేరు చెప్పగానే అందరికీ టక్కున వైఎస్సార్ గుర్తొస్తారు. అలాగే రైతు బంధు రైతు బీమావంటి స్కీముల పేరు చెబితే కేసీఆర్ గుర్తొస్తారు.

ఈ నెల 26 వ తేదీ సోమవారం నుండి పొద్దు తిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సిద్దిపేట నియోజకవర్గ సన్ ఫ్లవర్ పండించిన రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఫలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృషి

నియోజకవర్గ సన్ ఫ్లవర్ రైతులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులకు శుభవార్త చెప్పిన ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి22:
సిద్దిపేట లో పొద్దు తిరుగుడు సాగు చేసిన 3వేల మంది రైతులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుభవార్త చెప్పారు.ఈ సందర్భంగా నియోజకవర్గ సన్ ఫ్లవర్ రైతులతో టేలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.సన్ ఫ్లవర్ పండించిన రైతుల బయట మార్కెట్ లో అమ్ముకొని నష్ట పోతున్నారని, గత సంవత్సరం కూడా సిద్దిపేట లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఈ సారి కూడా కొనుగోలు చేయాలని దృష్టికి వచ్చిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సన్ ఫ్లవర్ రైతులకు కనీస మద్దతు ధర 6760 ఇవ్వాలని కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసి రైతులు నష్ట పోకుండా చూడలని ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి తెలియజేశారు. మధ్యాహ్నం వరకు ప్రభుత్వం స్పందించి ఈ నెల 26 నుండి 6760మద్దతు ధర ఇస్తూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారని చెప్పారు..గత సంవత్సరం కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఈ సారి కూడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ఇస్తునట్లు చెప్పారు.. 26 నుండి సిద్దిపేట నియోజకవర్గం లో సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో చిన్నకోడూరు మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. 6760మద్దతు ధర చెల్లిస్తారని రైతులు ఎవరు కూడా తొందరపడి ప్రయివేట్ మార్కెట్ లో అమ్మొద్దు నష్ట పోవొద్దు అని సూచించారు. 26 న మార్కెట్ యార్డ్ లో ప్రారంభం అయ్యే కొనుగోలు కేంద్రల్లోనే అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

ఫలించిన హరీష్ రావు కృషి: హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

నాడు అయిన...నేడు అయిన సిద్దిపేట రైతులకు కష్టం కాకుండా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అండగా ఉంటారని మరో సారి నిదర్శనం అని చూపారు... సన్ ఫ్లవర్ గతం లో ప్రభుత్వం కొన్నది ఈ సారి కూడా కొనాలి అని హరీష్ రావు దృష్టికి వచ్చిన మరు క్షణమే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేల కృషి చేశారు.. ఎల్లప్పుడూ మాకు అండగా ఉండే హరీష్ రావు కి హర్షము వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు కేంద్రం అదేవిదంగా 6760 మద్దతూ ధర ప్రకటించడం ఇది హరీష్ రావు కృషి తోనే అని వారు అన్నారు.

ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తాం

ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుంది

మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి22: బుదవారం రాత్రి సిద్దిపేట పట్టణంలోని విద్యుత్ కేంద్రంలో 220 %ఎజ/132 ఎజ% ట్రాన్స్ఫార్మర్స్ పేలిపోయిన విద్యుత్ అంతరాయం కలిగిన నేపథ్యంలో గురువారం ఉదయం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ విద్యుత్ శాఖ అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుని గృహ వాణిజ్య అవసరాలతో పాటు వ్యవసాయ అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గృహ వినియోగదారులు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామన్నారు ప్రమాదం జరిగిన వెంటనే హైదరాబాద్ నుండి ట్రాన్స్కో డైరెక్టర్ జగత్ రెడ్డి జిల్లా కలెక్టర్ మరియు విద్యుత్ శాఖ ఎస్ఇ, అగ్నిమాపక శాఖ అధికారులు వచ్చి పక్క ట్రాన్స్ఫార్మర్ కు వ్యాపించకుండా చర్యలు తీసుకొని సమీపంలోని ట్రాన్స్ఫార్మర్ నుండి గృహ అవసరాలకు విద్యుత్ పునరుద్ధరించడం జరిగింది.అన్నారు. గురువారం ఉదయం 5 గంటలకు వ్యవసాయానికి కూడా సరఫరా చేయడం జరిగిందన్నారు.విద్యుత్ ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు నష్టం అంచనా వేయడానికి ప్రాథమిక విచారణ జరిపించేందుకు ప్రభుత్వం తరఫున అధికారులను ఆదేశిస్తామన్నారు.

ఐఎన్టియుసి వనపర్తి జిల్లా మహిళవిభాగం అధ్యక్షురాలిగా కే. గిరిజాదేవి



హైదరాబాద్ వెలుతురు 22 ఫిబ్రవరి 2024:
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామానికి చెందిన గిరిజదేవి ఐ ఎన్ టి యు సి వనపర్తి జిల్లామహిళా విభాగం అధ్యక్షులు గా నియమిస్తూ తెలంగాణ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం హైదరాబాద్ లో రాష్ట్ర కార్యాలయంలో నేడు నియామక పత్రం అందజేశారు.

గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో చురుకైన మహిళా కార్యకర్తగా పార్టీ తలపెట్టిన ప్రతి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని అనేక మహిళా సమస్యలపై పోరాటం చేసిన నాటిఅనుభవం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులుగా పని చేసిన సమయంలో ప్రతి నిత్యం ప్రజలతో కలుపుగోలుగా ఉన్న నేను ఐ యన్ టి యు సి మహిళా విభాగం జిల్లా అధ్యక్ష పదవి స్వీకరించటం సంతోషంగా ఉందని గిరిజదేవి అన్నారు.

అదేవిధంగా ప్రస్తుతం అనేక మంది మహిళా కార్మికులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం కోసం అనేక పాట్లు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే.

అలా మీరు పనిచేస్తున్న ప్రాంతంలో ఏదైనా సమస్య తలెత్తితే ఐ యన్ టి యు సి మహిళా విభాగం దృష్టి కి తీసుకువస్తే తక్షణ పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మహిళా విభాగం అధ్యక్షులు మన్నె శరణ్యా రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్మదా రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు గంగు మాధవ రెడ్డి మరియు సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వీర భద్ర ప్రసన్న
TS 15 UD 7314

అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు

వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసిన ఖేడ్ ఎస్సై

వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 22 : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో రోజు తేదీ 22 . 02 . 2024 నాడు ఉదయం 08 గంటలకి నమ్మదగిన సమాచారం మేరకు నారాయణ ఖేడ్ పట్టణంలో అక్రమంగా ప్రభుత్వ పి డి ఎస్ బియ్యంని తరలిస్తున్న సమాచారంతో TS 15 UD 7314 నెంబర్ గల బొలేరో పికప్ వాహనాన్ని పట్టుకుని అట్టి, అట్టి వాహనం లో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేసి,దాని డ్రైవర్ కం ఓనర్ అయినా నారాయణఖేడ్ పట్టణంలోని గౌలి గల్లీకి చెందిన రేగోడ్ నవీన్పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభిచడమైనది.

తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామి ఇకలేరు

వెలుతురు న్యూస్, రామన్నపేట యాదాద్రి జిల్లా:
తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తొలి తరం మరియు మలితరం తెలంగాణ ఉద్యమకారుడు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్. డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ 2001 నుండి తెలంగాణ ఉద్యమాన్ని తన భుజాలపై ఎత్తుకొని టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకు లక్ష్మాపురం గ్రామం నుండి తన గొంతులో ప్రాణం ఉన్నంతవరకు ఉద్యమాన్ని ముందుండి నడిపించాడు రామన్నపేట మండలంలో రైలు రోకో కార్యక్రమాలు వంట వాపు కార్యక్రమాలు సడక్ బంద్ కార్యక్రమాలు తెలంగాణ బంధు కార్యక్రమాలు జైలు భరో కార్యక్రమాలు ఎన్నోసార్లు ఖైదీగానైనాడు లక్ష్మాపురం నడిబొడ్డున టెంటు వేసుకొని 40 రోజులు నిరాహార దీక్ష చేశాడు తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఇలాంటి తెలంగాణ ఉద్యమకారుడిని కోల్పోవడం చాలా బాధాకరం పార్టీలకు అతీతంగా గడ్డం స్వామి కుటుంబాన్ని ఆదుకోవాలి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్కే చాంద్ మరియు మండల నాయకులు నోముల శంకర్ మారోజు అనంత చారి దళితులు పాల్గొని గడ్డ స్వామి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు

బోగారం గ్రామానికి హైమాస్ట్ లైట్లు బహుకరణ

ఆపదలో ఉన్నవారికి అభయహస్తం ఇస్తున్న కూనూరు సాయికుమార్ గౌడ్

వెలుతురు న్యూస్: రామన్నపేట యాదాద్రి జిల్లా
రామన్నపేట మండలంలోని బోగారం గ్రామం వివేకానంద విగ్రహం సెంటర్లో గత కొన్ని సంవత్సరాలుగా వెలుగులు లేకుండా హైమాస్ట్ లైట్లు వృధాగా పడిఉండటంతో ప్రజల ఇబ్బందులు చూడలేక నేనున్న అని ముందుకు వచ్చిన దాత.కూనూరు సాయి కుమార్ గౌడ్ వచ్చి రూ.80000/- రూపాయలు వెచించి నాలుగు హైమాస్ట్ లైట్లను బహుకరించారు. ఈ లైట్లను తానే స్వయంగా కొనుగోలు చేసి బిగింపజెసి బుదవారం సాయంత్రం స్విచ్ ఆన్ చేసి లైట్లు వెలిగించి ప్రారంభించారు. ప్రజల ఇబ్బందులు చూసి గ్రామానికి సహాయ సహకారాలు అందజేసిన సాయి కుమార్ గౌడ్ కి గ్రామస్తులు, యువకులు, ప్రశంసంచి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూనూరు రాజు, కూనూరు నరేష్ గౌడ్, గోగు మధు యాదవ్, జెల్ల శ్రీనివాస్, మేడి ఆంజనేయులు, బైకాని మల్లేష్, ఎస్కే.మోహిన్, కడారి లక్ష్మణ్, శానగొండ గోపాల చారి, మేడి కృష్ణ,కట్టా దశరథ రెడ్డి గ్రామస్తులు యువకులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

బిజెపి విజయ సంకల్ప యాత్ర

కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి

వెలుతురు న్యూస్: రామన్నపేట యాదాద్రి జిల్లా
రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో విజయ సంకల్ప యాత్రలో భాగంగా విచ్చేసినటువంటి కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి,బూర నర్సయ్య గౌడ్ కాసం వెంకటేశ్వర్లు పాశం భాస్కర్ నాగం వర్షిత్ రెడ్డి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి శివాజీ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి,బెల్లి లింగస్వామి,ధర్మరాజు,వీరమల్ల లింగస్వామి,గోపగోని అశోక్,శంకర్ రెడ్డి, జంగయ్య,వీరేశం,రమేష్,రాజయ్య, ఐలాపురం అశోక్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

పొత్తు ఉన్నా లేకున్నా రెండు స్థానాల్లో పోటీ చేస్తాం...

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్‌తో పొత్తు విషయంపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో సీపీఎం రెండు స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. పొత్తు ఉన్నా లేకున్నా రెండు ఎంపీ సీట్లలో పోటీ చేస్తామని తమ్మినేని తెలిపారు. లోక్ సభలో కాంగ్రెస్ తో పొత్తు ఉంటుందా లేదా అనేది కాంగ్రెస్ తేల్చాలి అని అన్నారు. కాంగ్రెస్‌తో పొత్తు ఉండాలని ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. కమ్యునిస్టులతో కలిసి పనిచేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సుముఖంగా ఉందని ఆయన చెప్పారు.మరోవైపు.. కాంగ్రెస్ పట్ల బీఆర్ఎస్ శత్రుపూరిత వైఖరి అవలంభిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ అవినీతి సొమ్మును కక్కించేందుకు ప్రభుత్వానికి సహకరిస్తామని తమ్మినేని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం ఒంటరిగా పోటీ చేసినప్పటికీ.. ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు మాత్రం ఎమ్మెల్యేగా గెలుపొందారు. మరోవైపు.. కేంద్రంలో వామపక్షాలు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్న సంగతి తెలిసిందే.

PARTY CONGRESS

పెరిగిన నీటి బిల్లులపై అఖిలపక్ష భేటీకి కేజ్రీవాల్ పిలుపు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(వెలుతురు): ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇవాళ అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. సాయంత్రం 4 గంటలకు ఆయన నివాసంలో జరిగే ఈ సమావేశంలో దేశ రాజధాని ఢిల్లీలో పెరిగిన నీటి బిల్లుల అంశంపై చర్చించనున్నారు. పెరిగిన నీటి బిల్లుల కోసం ఢిల్లీ ప్రభుత్వం వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని తీసుకురావాలని చూస్తుంది.అయితే, వాస్తవానికి పెరిగిన నీటి బిల్లులకు సంబంధించి వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని తీసుకురావాలని ఢిల్లీ ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఈ పథకంపై చర్చ సందర్భంగా తీవ్ర దుమారం రేగింది. అంతకు ముందు 2023 జూన్ 14వ తేదీన ఢిల్లీ ముఖ్యమంత్రి దేశ రాజధానిలోని వినియోగదారులు పెండింగ్ నీటి బిల్లుల కోసం 'వన్-టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్'ని ప్రకటించారు. ఢిల్లీలోని దాదాపు 27.6 లక్షల మంది వినియోగదారులలో 11.7 లక్షల మంది వినియోగదారులకు మొత్తం రూ.5,737 కోట్లు బకాయిలు ఉన్నాయని సీఎం కార్యాలయం తెలిపింది.ఇక, పెరిగిన నీటి బిల్లుల వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని అధికారులు వ్యతిరేకిస్తున్నారని సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపిస్తున్నారు. కావాలనే తమ ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్రంలోని కొందరు అధికారులు టార్గెట్ చేశారని పేర్కొన్నారు. అయితే, గతంలో ఢిల్లీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వన్-టైమ్ సెటిల్‌మెంట్ పథకం మంత్రి మండలి ముందు ప్రతిపాదనను సమర్పించడానికి పట్టణ అభివృద్ధి కార్యదర్శి నిరాకరించిన విషయం తెలిసిందే.

మన్నం వెంకటరమణ గుండెపోటుతో మృతి

అమరావతి,ఫిబ్రవరి22(వెలుతురు): టిడిపి నేత, ఎన్నారై మన్నం వెంకటరమణ (53) గుండెపోటుతో మరణించారు. అమెరికాలోని న్యూజెర్సీ నుంచి విమానంలో హైదరాబాద్ కు వస్తుండగా.. ఆయన గుండెపోటుకు గురయ్యారు. వెంటనే గ్రీస్ ఏథెన్స్ విమానాశ్రయం లోని ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ కన్నుమూశారు. కాగా.. వెంకటరమణ 2009 అసెంబ్లీ ఎన్నికలలో ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 53 వేల పైచిలుకు ఓట్లు వచ్చాయి.ఆ తర్వాత అమెరికాలోని వివిధ జాతీయస్థాయి తెలుగు సంఘాల్లో కీలక పాత్ర పోషించారు. దశాబ్దాల క్రితమే ఆయన అమెరికాలో స్థిరపడ్డారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)లోనూ ఆయన యాక్టివ్ గా పనిచేసేవారు. ఇండియా నుంచి అమెరికాకు వెళ్లిన వారికి న్యూజెర్సీలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి.. తన ఉదారతను, గొప్ప మనసును చాటుకున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. న్యూజెర్సీ నుంచి హైదరాబాద్ కు వస్తున్న ఆయన గుండెపోటుకు గురవ్వడంతో.. వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆరోగ్యం విషమించి మరణించినట్లు వైద్యులు తెలిపారు. వెంకటరమణ మృతితో టిడిపిలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతిపట్ల పార్టీ నేతలు సంతాపం తెలియజేస్తున్నారు.

టీటీడీ తరహాలో శ్రీశైలానికి

స్వయంప్రతిపత్తి కల్పించాలి

23వ ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో తీర్మానం

అమరావతి,ఫిబ్రవరి22(వెలుతురు): శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో కీలక తీర్మానం చేశారు.. శ్రీశైల దేవస్థానం పరిపాలన భవనంలో ఆలయ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో 23వ ట్రస్ట్ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సమావేశం సుమారు 4 గంటలపాటు కొనసాగింది. అనంతరం మొత్తం 50 ప్రతిపాదనలను ప్రవేశపెట్టగా 49 ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి 1 వాయిదా వేశారు.. అయితే, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో శ్రీశైలం దేవస్థానానికి స్వయంప్రతిపత్తి కల్పించాలని కోరుతూ దేవాదాయశాఖకు ప్రతిపాదనలు పంపాలని తీర్మానించామని వెల్లడించారు ఆలయ చైర్మన్ చక్రపాణి రెడ్డి.. అలాగే శ్రీశైలంలో భక్తులు, స్థానికుల కోసం సుమారు 19 కోట్లతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఆమోదం తెలిపారు. కర్నూలు నగరంలోని దేవస్థానం సమాచార కేంద్రం వద్ద కళ్యాణ మండపం, వాణిజ్య సముదాయానికి రూ.8 కోట్ల 60 లక్షలకు ఆమోదించారు. వీటితోపాటు సున్నిపెంటలో నిర్మిస్తున్న సిబ్బంది వసతిగృహాలకు నీటి సరఫరాకి ఏర్పాటుకు అంచనా వ్యయం రూ. 15 కోట్లు ఆమోదించారు. క్షేత్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల దృష్ట్యా సూపరింటెండెంట్ ఇంజనీరు పోస్ట్ ఏర్పాటుకు దేవాదాయశాఖకు ప్రతిపాదనలకు తీర్మానించారు. అలానే దేవస్థానంలో క్వాలిటీ కంట్రోల్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని తీర్మానించామని ఆలయ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి మీడియాకు తెలిపారు.

టిడిప-జనసేనల మధ్య సయోధ్య

కలసి పోటీ చేయాలని సూత్రప్రాయ అంగీకారం

పొత్తులపై ఇరు పార్టీల నేతల మధ్య ఏకాభిప్రాయం

ఎన్‌డిఎలో చేరికపై త్వరలోనే ఓ నిర్ణయం

సీట్ల పంపిణీపై ఇరు పార్టీల నేతల నిర్ణయమే ఫైనల్

విభేదాల సృష్టికి వైకాపా నేతల కుయుక్తులు

సమయన్వయ సమావేశ వివరాలను వెల్లడించిన అచ్చన్న

విపక్షాల ఓట్లు చీలవద్దన్నదే తమ లక్ష్యమన్న నాదెండ్ల

అమరావతి,ఫిబ్రవరి22(వెలుతురు): తెలుగుదేశం పార్టీని ఎన్డీఏలోకి ఆహ్వానించారని, దీనిపై త్వరలోనే క్లారిటీ వస్తుంది.. దాపరికం లేదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. భాజపాతో మాట్లాడుతున్నాం.. పొత్తు గురించి త్వరలోనే ప్రకటన ఉంటుందన్నారు. తెదేపా-జనసేన సమన్వయ కమిటీ సమావేశంలో రెండు తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు. పొత్తును స్వాగతించిన తెదేపా-జనసేన కేడర్‌ను అభినందిస్తూ తీర్మానం చేశామన్నారు. మీడియాపై దాడులను తప్పు పడుతూ సమన్వయ కమిటీ రెండో తీర్మానం చేసిందన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోపై తుది కసరత్తు జరుగుతోందని, త్వరలో విడుదల చేస్తామని సమన్వయ సమావేశం ముగిసిన తర్వాత అచ్చెన్న మీడియాకు తెలిపారు. ఏయే స్థానాల్లో ఎవరు పోటీ చేయాలనేది చంద్రబాబు, పవన్ నిర్ణయం తీసుకుంటారన్నారు. పొత్తులు పెట్టుకొనే సమయంలో కొన్ని త్యాగాలు తప్పవని, టికెట్లు కోల్పోయిన వాళ్లు బాధపడొద్దని అధినేత లిద్దరూ చెప్పారని గుర్తు చేశారు. తెదేపా- జనసేన మధ్య గొడవలు పెట్టేందుకు వైకాపా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. వాలంటీర్ల గురించి మాట్లాడిన మంత్రి ధర్మానపై ఈసీకి ఫిర్యాదు చేసినట్టు వివరించారు.

ఇదిలావుంటే వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్న టీడీపీ జనసేన పార్టీ గురువారం నిర్వహించిన 'సమన్వయ కమిటీ సమావేశం'లో 2 తీర్మానాలకు ఆమోదం తెలిపాయి. పొత్తును స్వాగతించిన టీడీపీ - జనసేన కేడర్‌ను అభినందిస్తూ ఒక తీర్మానం.. మీడియాపై దాడులను తప్పుపడుతూ రెండవ తీర్మానాన్ని సమన్వయ కమిటీ ఆమోదించింది. ఈ సందర్భంగా టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కీలక వివరాలను వెల్లడించారు. రెండు పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 28న ఉమ్మడి సభ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. తాడేపల్లిగూడెం సమీపంలోని పత్తిపాడు వద్ద ఉమ్మడి సభ నిర్వహిస్తామని వెల్లడించారు. ఉమ్మడి మేనిఫెస్టోపై తుది కసరత్తు జరుగుతోందని, త్వరలో విడుదల చేస్తామని చెప్పారు. ఏయే స్థానాల్లో ఏయే పార్టీలు పోటీ చేయాలనేది చంద్రబాబు-జనసేన అధినేతలే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో టీడీపీ - జనసేన మధ్య గ్యాప్ లేకుండా పని చేయాలని ఇరుపార్టీల కేడర్‌కు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. టీడీపీ - జనసేన మధ్య వైసీపీ తగువులు పెట్టే ప్రయత్నం చేస్తోందని, ప్రజల మధ్యన కూడా జగన్ తగవులు పెడతున్నారని ఆరోపించారు. జగన్ అంత వరస్ట్ సీఎంను ఇప్పటివరకు చూడలేదని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి సీఎం జగన్ సైకోలా వ్యవహరిస్తున్నారని, ఏపీలో స్వేచ్ఛ లేకుండా పోయిందని మండిపడ్డారు. రాష్ట్ర శ్రేయస్సు కోసం సీఎం జగన్ తిరిగి అధికారంలోకి రాకూడదనే ఏకైక లక్ష్యంతో పొత్తు పెట్టుకున్నామని, తాడేపల్లిగూడెంలో జరిగే ఉమ్మడి సభకు 6 లక్షల మంది వస్తారనే అంచనాతో సభకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. టీడీపీని ఎన్డీఏలో ఆహ్వానించారని, ఈ మేరకు జరిగిన చర్చల విషయంలో త్వరలో క్లారిటీ వస్తుందని, ఇందులో దాపరికం ఏమీ లేదని అచ్చెన్నాయుడు తెలిపారు. పొత్తులు పెట్టుకునే సమయంలో కొన్ని త్యాగాలు తప్పవని అధినేతలిద్దరూ చెప్పారని అన్నారు. టిక్కెట్లు కోల్పోయిన వాళ్ల బాధ పడొద్దని చంద్రబాబు, పవన్ చెబుతూనే ఉన్నారని అచ్చెన్నాయుడు అన్నారు.

ఇక వలంటీర్లను ఎన్నికల విధుల్లో ఉంచకూడదని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే మంత్రి ధర్మానపై ఈసీకి ఫిర్యాదు చేశామని, వలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదని ఈసీ చెబుతోంటే.. ధర్మాన దానికి విరుద్ధంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఓటు చీలనివ్వకూడదనే ఉద్దేశ్యంతో పొత్తులు పెట్టుకున్నామని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. సమన్వయం లోపం లేకుండా రెండు పార్టీలు ఎన్నికలు వెళ్లబోతున్నాయని అన్నారు. టీడీపీ - జనసేన పార్టీలు కలిసి పని చేయాల్సి ఉంటుందని, అవసరమైతే త్యాగాలు కూడా చేయక తప్పదని చంద్రబాబు - పవన్ సూచిస్తున్నారని ప్రస్తావించారు. ఈ నెల 28వ తేదీన జరిగే సభ ఉమ్మడి సభలో రెండు పార్టీల నేతలు పాల్గొంటారని, 'బై బై వైసీపీ' అనేది ఓ నినాదంగా మారాలని కేడర్‌కు సూచించారు. రెండు నెలల్లో వైసీపీ విముక్త రాష్ట్రంగా మారుతుందని నాదెండ్ల మనోహర్ ఆశాభావం వ్యక్తం చేశారు. యువత, మహిళలు, రైతులకు సంబంధించిన ముఖ్యమైన అంశాలతో కూడిన మేనిఫెస్టో రూపొందిస్తామని, అభ్యర్థుల విషయంలో త్వరలోనే క్లారిటీ వస్తుందని తెలిపారు. రెండు పార్టీల మధ్య ఎలాంటి గ్యాప్ లేదని, జరగాల్సిన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయని ఆయన క్లారిటీ ఇచ్చారు.

మంత్రి ధర్మానపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

అమరావతి,ఫిబ్రవరి22(వెలుతురు): మంత్రి ధర్మాన ప్రసాదరావుపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది తెలుగుదేశం పార్టీ.. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనవచ్చు అంటూ మంత్రి ధర్మాన చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న టీడీపీ.. ఎన్నికల సంఘానికి లేఖ ద్వారా ఫిర్యాదు చేసింది.. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో ఉండరాదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని.. ఎన్నికల సంఘం ఆదేశాలను అధికార పార్టీకి చెందిన నాయకులు యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారంటూ ఎన్నికల సంఘానికి రాసిన లేఖలో పేర్కొన్నారు టీడీపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు.. ప్రభుత్వానికి అనుకూలంగా వాలంటీర్లు ప్రచారం చేయాలని మంత్రులే బహిరంగంగా చెబుతున్నారని.. వృద్ధులు, వికలాంగుల పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల్లో వాలంటీర్ల ప్రమేయం లేకుండా ఎన్నికల సిబ్బందికి ఆదేశాలివ్వాలని ఈసీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని సీఈవో, డీఈవో, ఆర్వోలకు ఈసీ స్పష్టం చేయాలి.. మంత్రి ధర్మాన ప్రసాదరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేఖలో ఎన్నికల సంఘాన్ని కోరారు అచ్చెన్నాయుడు.కాగా, శ్రీకాకుళం జిల్లాలో వాలంటీర్ సేవలకు పురస్కారాల ప్రదానోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు.. వాలంటీర్ కూడా మీకు ఇష్టమైన వారికి ఓటు వేయాలని చెప్పే హక్కు ఉంది. ఏ ప్రభుత్వం కన్నీరు తుడిసిందో , ఏ ప్రభుత్వం ఆకలి తీర్చిందో చెప్పాలి అని పిలుపునిచ్చారు. ఇక, ఏ వృద్ధుడు ఇతర పార్టీలకు ఓటు వేయరన్న ఆయన.. వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ఉంది, దానిని వినియోగించమని చెప్పండి. మీరే దగ్గరుండి పోస్టల్ బ్యాలెట్ అప్లై చేయండి అని సూచించారు. వాలంటీర్‌కి సర్వీస్ రూల్స్ ఏం లేవని వ్యాఖ్యానించారు. అవసరం అయితే వాలంటీర్ ఏజెంట్‌గా కూర్చోవలసి ఉంటుందన్నారు ధర్మాన. ఏరకమైన ప్రతిఫలం ఆశించని వ్యక్తులు వాలంటీర్లు అని అభివర్ణించిన ఆయన.. ఏ వృత్తి అయినా పదిమంది గుర్తిస్తేనే సంతృప్తి లభిస్తుందన్నారు. అయితే, ధర్మాన కామెంట్లపై సీరియస్‌గా రియాక్ట్ అయిన టీడీపీ.. ఆ వ్యవహారాన్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లింది.

निर्वाचन सदन
NIRVACHAN SADAN
भारत निर्वाचन आयोग
ELECTION COMMISSION
OF
INDIA

అన్ని పార్లమెంట్, అసెంబ్లీలో పోటీకి సిద్ధంగా ఉన్నాం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

అమరావతి,ఫిబ్రవరి22(వెలుతురు): ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో.. వైసీపీ సింగిల్‌గానే పోటీకి రెడీ అవుతుండగా.. టీడీపీ-జనసేన-బీజేపీ కలిసి వెళ్లే దిశగా చర్చలు సాగుతున్నాయి.. అయితే, పొత్తుల విషయం ఏ రకంగా ఉన్నా బీజేపీ కార్యకర్తలు ఎన్నికలకు సన్నద్ధంగా ఉన్నారు అని తెలిపారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి.. ఏలూరులో మీడియాతో మాట్లాడిన ఆమె.. కేంద్రం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. "ప్రజాపోరు యాత్ర" ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం అని ప్రకటించారు. మద్యపాన నిషేదం, రైతులకు జరుగుతున్న అన్యాయంపై పోరాటాలు చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్లమెంట్లలను ఐదు క్లస్టర్ గా విభజించి బూత్ స్థాయి కార్యకర్తలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిశా నిర్దేశం చేస్తారని వివరించారు.. ఇక, అన్ని పార్లమెంట్, అసెంబ్లీలో బీజేపీలో పోటీ చేయడానికి సిద్దంగా ఉంది.. పొత్తుల విషయం కేంద్ర నాయకత్వం చూసుకుంటుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు పురంధేశ్వరి.మరోవైపు.. ఐపీఎస్, ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఏపీ చీఫ్ పురందేశ్వరి సీరియస్ కామెంట్లు చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు దేశం పట్ల, ప్రజల పట్ల అంకిత భావంతో పని చేయాలన్నారు. ఓ రాజకీయ పార్టీకో.. పొలిటికల్ లీడర్లకు అధికారులు అనుకూలంగా ఉండకూడదని ఆమె వ్యాఖ్యానించారు. ఎన్నికల అధికారులుగా ఉన్న వాళ్లు బాధ్యతతో వ్యవహరించాలని, అధికారులు ప్రజల పట్ల బాధ్యతతో ఉండాలి కానీ.. పార్టీ పట్ల కాదనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు పురందేశ్వరి. తప్పులు చేసే అధికారులు తీరు మార్చుకోకుంటే కేంద్రానికి ఫిర్యాదులు చేస్తామని, ఏపీలో దొంగ ఓట్ల అంశం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇప్పటికే దొంగ ఓట్ల వ్యవహారం కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని, మా ఫిర్యాదుతోనే ఐఏఎస్ అధికారి గిరీషా సహా ఇతర అధికారులను సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. వైసీపీ నేతలు - అధికారులు కుమ్మక్కై ఓటర్ల జాబితాలో అవకతవలు చేస్తున్నారని, క్రిమినల్ మైండ్ ఉన్న వాళ్లే ఇంత పెద్ద ఎత్తున ఓటర్ల జాబితాలో అవకతవకలు చేయగలరన్నారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు పురందేశ్వరి.

మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతిపక్షాల మనుగడ కష్టమే

సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

అమరావతి,ఫిబ్రవరి22(వెలుతురు): మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతిపక్షాల మనుగడ కష్టమేనని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ఆరోపించారు. 370 సీట్లు గెలుస్తాం అని బీజేపీ స్పష్టంగా చెప్తోంది. జమ్మూ కాశ్మీర్ 370 ఆర్టికల్ కాబట్టి బీజేపీ అలా అంటుందని విమర్శించారు. జమ్మూ కాశ్మీర్?ను విభజించి ముక్కలు చేశామని బీజేపీ గొప్పగా చెప్పుకుంటుంది.. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, విదేశీ సంస్థలకు దేశాన్ని అమ్మడం గొప్ప విజయంగా బీజేపీ భావిస్తోందని దుయ్యబట్టారు. బీజేపీ రాజ్యాంగాన్ని ఖూనీ చెయ్యడం కూడా గొప్ప విజయమే అంటుందని విమర్శించారు. 146 మంది ఎంపీలను పార్లమెంట్ నుంచి గెంటేసి, 19 బిల్లులను బీజేపీ ఆమోదం తెలిపిందని అన్నారు.ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును అరించివేసింది బీజేపీనని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛను ఇప్పటికే అణిచివేస్తున్నారు.. కొత్తగా మరో యాక్ట్ తెస్తున్నారని అన్నారు. ఎలక్షన్ కమిషన్ లో చాలా లోపాలు ఉన్నాయి. ఈసీ స్వయంప్రతిపత్తిని తీసివేసే కుట్ర చేస్తున్నారని బీవీ రాఘవులు మండిపడ్డారు. బీజేపీకి వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనేది ఒక నాటకం అయింది.. ఎన్నికల ఖర్చు తగ్గించాలని హిట్లర్ చెప్పిన మాటలను బీజేపీ ఆచరణలో అమలు చేసే కుట్ర చేస్తోందని అన్నారు. నిరంకుశ, నియంత, అధ్యక్ష తరహా పాలన జరిపేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.ప్రపంచం అంతా తిరిగి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు.. వన్ ఎలక్షన్ ను అంబేద్కర్ వ్యతిరేకించారని అన్నారు. అమెరికా లాంటి దేశంలో సమాఖ్య స్ఫూర్తి ఉంది అందుకే అభివృద్ధిలో ముందుందని బీవీ రాఘవులు తెలిపారు. ప్రస్తుతం దేశాన్ని, ప్రజాస్వామ్యన్ని డబ్బు శాసిస్తుంది.. ఎన్నికల బాండ్స్ ను ఆనాడే సీపీఎం వ్యతిరేకించింది.. ఇపుడు సుప్రీంకోర్టు చెప్పిందని పేర్కొన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్స్ కు తాము వ్యతిరేకం%ూ% సీపీఎం ఇప్పటికీ బాండ్స్ తీసుకోలేదని చెప్పారు. దేశాన్ని ఎలక్షన్ బజార్‌గా చేసింది బీజేపీనని దుయ్యబట్టారు.



రేకుర్తిలో ఘనంగా సమ్మక్క జాతర

ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం

కరీంనగర్,ఫిబ్రవరి22(వెలుతురు): కరీంనగర్ జిల్లా రేకుర్తిలో సమ్మక్క- సారలమ్మ జాతర ఘనంగా జరుగుతుంది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ క్రమంలో కరీంనగర్ 4వ డివిజన్‌లో కార్పొరేటర్ సుజహత్ అలీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు కోళ్లు పంపిణీ చేశారు. మేడారం సమ్మక్క సారక్క జాతరలో సందర్భంగా డివిజన్ ప్రజలు క్షేమంగా సుఖ సంతోషాలతో ఉండాలని కార్మికుల మొక్కు చెల్లించేందుకు వీటిని పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలి

పోతుందని కొన్ని రాజకీయ పార్టీలు ప్రగల్బాలు మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సమ్మక్క సారక్క అండ మాకుందని.. తమ ప్రభుత్వాన్ని ఎవరూ టచ్ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. తమది ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వమని.. ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసేలా కుట్ర చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేసి తారుతామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి 70 రోజులు కూడా కాలేదని.. అప్పుడే విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.

హామీలు అమలు చేయలేక చతికిల

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి

నల్గొండ,ఫిబ్రవరి22(వెలుతురు): అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ నోటికొచ్చిన హామీలు ఇచ్చిందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు ఆ హామీలు నెరవేర్చలేక చతికిల పడిందన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం నానా యాతన పడుతోందన్నారు. వీటికి నిధులు ఎలా సమకూరుస్తారో..ఎప్పటినుంచి అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలన్నారు. నకిరేకల్‌లో జరిగిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా కాటేపల్లి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పగిలిన డ్యాములు కట్టి, ఉద్యోగాలు ఇవ్వక నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు లాంటిదని.. కాంగ్రెస్ చిల్లుపడ్డ నోటు లాంటిదన్నారు. తెలంగాణలో బీజేపీ 11 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. 2028లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కాటేపల్లి జోస్యం చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 11 ఎంపీ స్థానాలు గెలుచుకుంటామని అన్నారు. రాజకీయ నాయకుల మాటలు చూసి రొచ్చు డైలాగులు అని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఒకరిపై ఒకరు జోకులు వేసుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పగిలిన డ్యాములు కట్టి, ఉద్యోగాలు ఇవ్వక నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను అమలు చేయలేకనే రాష్ట్రం అప్పులపాలు అయిందని చెబుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు లాంటిదన్నారు. మోడీ ప్రవేశపెట్టిన వికసిత భారత ద్వారా ఇతర దేశాల నుండి మన దేశానికి స్వదేశీయులు వస్తున్నారు.

పాతబస్తీలో పర్యటించిన కమిషనర్

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ గురువారం ఉదయం పాతబస్తీలో పర్యటించారు. యాకుత్పురా, చార్మినార్‌లోని పలు అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. ఎంపీ అసదుద్దిన్ ఓవైసీ,ఎంఐఎం ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి పనులను రోనాల్డ్ రోస్ పరిశీలించారు. మొఘల్‌పుర స్పోర్ట్స్ కాంప్లెక్స్, చార్మినార్, సర్దార్ మహల్, మల్టీ లెవెల్ పార్కింగ్, ముర్గి చౌక్, మీర్ ఆలమ్ మండిలను పరిశీలించారు. అలాగే ఎంపీ అసదోద్దిన్ తో కలిపి రంగాపూర్ నాలాను జీహెచ్ఎంసీ రోనాల్ట్ రోస్ పర్యవేక్షించారు.

మరోమారు మోడీదే అధికారం: ఈటెల

ఆదిలాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): మూడోసారి కూడా నరేంద్రమోదీ ప్రధాని కావడం ఖాయమని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం బీజేపీ విజయ సంకల్ప యాత్రలో ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ... మోదీ పాలనలోనే దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉందని చెప్పారు. ప్రపంచ దేశాలన్నీ ఇండియా వైపు చూస్తున్నాయన్నారు. ఒకప్పుడు ఇండియాను అవమానించిన అగ్ర రాజ్యాలు ఇప్పుడు మన మెప్పు కోసం ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని మోదీ సమర్థవంతంగా ఎదుర్కొన్నారని.. అగ్ర రాజ్యాలన్నీ ఈ విషయంలో చేతులెత్తేసిన సమయంలో ప్రపంచానికి మోదీ అండగా నిలిచారని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో హిట్ అండ్ రన్

వ్యక్తిని ఢీకొట్టి డాక్టర్ పరార్

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): రాష్ట్ర రాజధానిలో నిత్యం ఎక్కడో ఒక చోట హిట్ అండ్ రన్ ఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. తాజాగా గురువారం తెల్లవారుజామున బొల్లారం పరిధిలో వేగంగా కారు నడుపుతూ వచ్చిన ఓ వైద్యుడు.. తోపుడుబండ్లపైకి దూసుకెళ్లాడు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే ఉన్న పలువురు స్థానికులు వెంటాడి కారును అడ్డగించి వైద్యుడిని పట్టుకున్నారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తి నగరంలోని ఓ ఆస్పత్రికి చెందిన న్యూరోసర్జన్ అని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో సయ్యద్ పాషా అనే వ్యక్తి తీవ్రంగా గాయపడగా.. తన ఆస్పత్రిలోనే చికిత్స అందిస్తామని చెప్పి బాధితుడిని కారులో తీసుకెళ్లాడు. ఈ క్రమంలో అత్తాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పాషాను చేర్పించి అక్కడి నుంచి వైద్యుడు పరారయ్యాడు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉందని.. బిల్లులు కట్టలేక ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబసభ్యులు వాపోయారు.

సిద్దిపేట అగ్నిప్రమాదంపై దర్యాప్తు

వేగంగా పునరుద్దరణ చర్యలు

యధావిధిగా విద్యుత్ సరఫరా

ఘటనాస్థలిని పరిశీలించిన మంత్రి పొన్నం

సిద్దిపేట,ఫిబ్రవరి22(వెలుతురు): సిద్దిపేట సబ్‌స్టేషన్‌లో అగ్నిప్రమాదంపై అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రైతులకు ఇబ్బందిలేకుండా వ్యవసాయానికి ఉదయం నుంచి కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. గురువారం ఉదయం ఘటనా స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. దురదృష్టవశాత్తు పెద్ద ప్రమాదం జరిగిందన్నారు. మూడు రోజుల వరకు కరెంట్ రాదనుకున్నాం ..కానీ వెంటనే మరమ్మతులు చేపట్టి విద్యుత్ ఇచ్చామన్నారు. సిద్దిపేట విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మంటలు భారీగా ఎగసిపడుతుండటంతో సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. సబ్ స్టేషన్‌లో అగ్ని ప్రమాదం కారణంగా సిద్దిపేట పట్టణంతోపాటు పరిసర మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌లకు కూడా మంటలు వ్యాపించడంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండడంతో ప్రాణ నష్టం జరగలేదు. విషయం తెలుసుకున్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హైదరాబాద్ నుంచి ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిని మంత్రి పొన్నం ప్రభాక్ సందర్శించారు. కారణానలు తెలుసుకున్నారు. అధికారులతో చర్చించి త్వరగా పునరుద్దరణ చేపట్టాలన్నారు. సిద్దిపేటలోని 220 కేవీ సబ్ స్టేషన్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగలేదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

సబ్‌స్టేన్‌లో అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. పీటీఆర్ పేలిపోవడం వల్లే సబ్ స్టేషన్‌లో ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. మూడు అగ్నిమాపక యంత్రాలతో మంటలు ఆర్పామన్నారు. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయని పేర్కొన్నారు. జరిగిన ప్రమాదంపై విచారణకు ఆదేశించామని మంత్రి చెప్పారు. కాగా, సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఉన్న 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బుధవారం రాత్రి 7గంటల ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడంతో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. ఈ ప్రమాదంతో భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. సబ్‌స్టేషన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్లు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు రేగాయి. దీంతో స్థానికులు భయ భ్రాంతులకు గురయ్యారు. ఈ ప్రమాదంలో కోట్లాది రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిసింది. విద్యుత్ ట్రిప్ కావడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అయితే గతకొంతకాలంగా ప్రతిదానికి విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ తాజాగా ఈ ప్రమాదంపైనా విమర్శలకు దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి సబ్ స్టేషన్ల నిర్వహణ కూడా సరిగా రావడం లేదని బీఆర్ఎస్ విమర్శిస్తే.. గత ప్రభుత్వంలో చేపట్టిన నాసి రకం పనుల వల్లే ప్రమాదం జరిగిందని కాంగ్రెస్ ఎదురుదాడికి దిగింది. ఈ ఘటనకు రాజకీయం రంగు పులుముకుంది. విద్యుత్ సరఫరా నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయ్యిందని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శించాయి. కాంగ్రెస్ ను ఓడించిన సిద్దిపేట ప్రజలను చీకట్లో మగ్గపెట్టి ఆ పార్టీ పగ తీర్చుకుంటోందంటూ హరీష్ రావు విమర్శలు గుప్పిస్తున్నారు. సిద్దిపేట పట్టణంతోపాటు 5 మండలలాకు సరఫరా నిలిచిపోయిందంటూ మండిపడుతున్నారు. దాదాపు మూడు గంటల పాటు సబ్ స్టేషన్ నుంచి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి.

అక్కడి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఫోన్ చేసి మాట్లాడిన హరీశ్ రావు తక్షణం హైదరాబాద్ నుంచి విచారణ బృందాలను పంపించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు సిద్దిపేటకు చేరుకున్న తర్వాత వాళ్లతో మాట్లాడిన హరీశ్ రావు ఈ ఘటనపై దర్యాప్తు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాద ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం లోతుగా దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తక్షణం విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే అగ్ని ప్రమాదాలు అనుకోకుండా సంభవిస్తాయని వీటికి ఎవరూ కారకులు కారని కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడికి దిగింది. సబ్ స్టేషన్ లో అగ్నిప్రమాదానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఏంటని వారు ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల విమర్శలను తిప్పికొట్టిన కాంగ్రెస్...రెండు నెలల క్రితం వరకు మీ పార్టీయే అధికారంలో ఉందని వారు ఎందుకు నిర్వహణ పట్టించుకోలేదని మండిపడింది. అగ్నిప్రమాదం జరిగిన ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ఇలాంటి చౌకబారు విమర్శలు ఏంటని మండిపడింది.

కెసిఆర్ దోపిడీపై కేంద్రం నజర్

తప్పించుకోవడానికి నానా తంటాలు

బీజేపీ సీనియర్ నేత రవీంద్రనాయక్ వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): తెలంగాణను బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దోచుకుని వాటి నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని మాజీ ఎంపీ, బీజేపీ సీనియర్ నేత రవీంద్రనాయక్ ఆరోపించారు. గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మిడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ చేసిన తప్పులపై సీబీఐ, ఈడీ చేత విచారణ జరపాలని కోరుతూ రాష్ట్రపతి, కేంద్ర హోంమంత్రి , ఈడీ, సీబీఐ డైరెక్టర్లకు లేఖ రాశానని చెప్పారు. తెలంగాణలో పుష్కరాల పేరిట రూ.1200 కోట్లను కేసీఆర్ దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఎస్టీ, ఎస్సీ నిధులను కేసీఆర్ దారిమళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా కేసీఆర్ దుర్వినియోగం చేశారని... వీటిపై విచారణ జరిపి ఆ నిధులను ప్రజలకు చేరేలా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. తెలంగాణలో ప్రభుత్వ భూములను కేసీఆర్ కొట్టేశారని... భవిష్యత్ అవసరాలకు ప్రజలకు భూమిని లేకుండా చేశారని విరుచుకుపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ అవినీతిపై ఉచ్చు బిగుస్తుందని... ప్రధాని మోదీ కూడా ఈ విషయాన్ని స్పష్టం చేశారని అన్నారు. గిరిజనుల నిధులను ఉపయోగించి కట్టిన ట్రైబల్ యూనివర్సిటీలో 50 శాతం గిరిజన పిల్లలకు అవకాశం ఇవ్వాలని కోరారు. 12 శాతం గిరిజన జనాభా ఉంటే రిజర్వేషన్లు 7.5 శాతం మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. గిరిజన కమిషన్‌లో ప్రస్తుతం ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ కమిషన్లను వేరుచేసి ఎస్టీలకు ప్రత్యేక సలహా మండలి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌ను కూడా కలవబోతున్నామని రవీంద్రనాయక్ తెలిపారు.

సన్‌ఫ్లవర్ రైతులకు మంత్రి సూచన

నేటి నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): తెలంగాణలో సన్ ఫ్లవర్ రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక సూచన చేశారు. రైతులు ఎవరూ తొందర పడొద్దని క్వింటా రూ.6,760 కంటే తక్కువ ధరకు విక్రయించొద్దని సూచించారు. అలాగే, శుక్రవారం నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని.. పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అటు, ఈ అంశంపై మంత్రి తుమ్మలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మంత్రికి ట్విట్టర్ వేదికగా వేదికగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సన్ ఫ్లవర్ రైతులు మద్దతు ధర లేక నష్టపోతున్నారని అన్నారు. 'ఈ ఏడాది మద్దతు ధర రూ.6,760 ఉండగా మార్కెట్ లో మాత్రం రూ.4 వేల నుంచి రూ.5 వేలకే రైతులు అమ్ముకుంటున్నారు. ప్రతి క్వింటాలుకు దాదాపు రూ.2 వేలు నష్టపోతున్నారు. గతంలో మా ప్రభుత్వం మార్కెట్ యార్డుల్లో మద్దతు ధరకు రైతుల నుంచి సన్ ఫ్లవర్ కొని రైతులను ఆదుకున్నాం. మీరు వెంటనే అధికారులను ఆదేశించి రాష్ట్ర వ్యాప్తంగా సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధరకు సన్ ఫ్లవర్ కొని రైతుల ప్రయోజనాలు కాపాడాలని కోరుతున్నానని అన్నారు.

ఆస్తిపన్ను బకాయిలపై రాయితీ

వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పొడిగించాలి

ప్రభుత్వానికి జిహెచ్‌ఎంసి లేఖ

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): వన్‌టైమ్ సెటిల్మెంట్‌గా ఆస్తిపన్ను బకాయిల పెనాల్టీలపై 90 శాతం రాయితీ సదుపాయాన్ని మరోమారు కల్పించాల్సిందిగా జీహెచ్ఎంసీ ప్రభుత్వానికి నివేదించింది. జీహెచ్ఎంసీకి ప్రధాన ఆదాయ వనరు ఆస్తిపన్నే కనుక దీనిపై దృష్టి సారించాలన్నారు. త్వరలో ముగియనున్న ఈ ర్థిక సంవత్సర ఆస్తిపన్ను వసూళ్ల లక్ష్యం రూ. 2100 కోట్లు అయినప్పటికీ, గతనెల 20 వరకు రూ.1269 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ప్రస్తుతం జీహెచ్ఎంసీ ఆర్థిక కష్టాల్లో ఉంది. నెలనెలా సిబ్బంది జీతభత్యాల చెల్లింపులకే కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గతంలో పలు పర్యాయాలు కల్పించిన ఓటీఎస్ సదుపాయాన్ని మరోమారు కల్పించాల్సిందిగా కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ స్కీమ్ అమల్లోకి వస్తే ఆస్తిపన్ను బకాయిదారులు అసలుతో పాటు బకాయిల వడ్డీలపై కేవలం 10 శాతం పెనాల్టీ చెల్లిస్తే సరిపోతుంది. అది ఎందరికో వెసులుబాటుగా ఉండటమే కాక జీహెచ్ఎంసీ కష్టాల నుంచి గెటెక్కేందుకూ ఉపకరిస్తుంది. ఈ అంశాన్ని వివరిస్తూ లేఖ రాశారు. పరిశీలనలోకి తీసుకుని ప్రభుత్వం అవకాశం కల్పించగలదని ఆశిస్తున్నారు. 4,95,628 ప్రైవేట్ యజమానుల భవనాలకు సంబంధించి బకాయిలు రూ.1887.59 కోట్లు కాగా, వడ్డీల పెనాల్టీలతో కలిపి అవి రూ.4522.18 కోట్లకు పేరుకు పోయాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 1800 భవనాల నుంచి రావాల్సిన ఆస్తిపన్ను బకాయిలు రూ. రూ.1622.16 కోట్లు కాగా, వడ్డీల పెనాల్టీలతో సహ అవి రూ.5281.21 కోట్లకు పేరుకుపోయాయి. అన్నీ వెరసి పేరుకు పోయిన మొత్తం బకాయిలు రూ.9803.39 కోట్లు ఉన్నట్లు అంచనా.

ఐశ్వర్యారాయ్‌పై రాహుల్ వ్యాఖ్యల దుమారం

మహిళల పట్ల రాహుల్‌కు సదభిప్రాయం లేదు

మండిపడ్డ బిజెపి శ్రేణులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(వెలుతురు): బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ బచ్చన్‌ను ఉద్దేశించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అయోధ్యలో సామాన్యులకు ఆహ్వానం లేదని, కేవలం బచ్చన్ కుటుబం, ఐశ్వర్య డ్యాన్స్ మాత్రమే కనిపించిందని జోడోయాత్రలో వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. ఐశ్వర్యపై కించపరిచే వ్యాఖ్యలు చేసి, రాహుల్ మరింత దిగజారిపోయారని ఆరోపించింది. స్వయంకృషితో ఎదిగిన మహిళల పట్ల రాహుల్ భయంకరమైన స్వభావాన్ని కలిగి ఉన్నారంటూ విమర్శలు గుప్పించింది. సీన్‌లోకి కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను కూడా తీసుకొచ్చి చురకలంటించింది. ఇదే సమయంలో.. ప్రముఖ గాయని సోనా మహాపాత్ర కూడా రాహుల్‌పై మండిపడింది. రాజకీయ లబ్ది కోసం పొలిటీషియన్స్ మహిళల్ని కించపరిచడం కరెక్ట్ కాదని సూచిస్తూ.. ఐశ్వర్యకు మద్దతు తెలిపింది. ఉత్తరప్రదేశ్‌లో 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' సందర్భంగా.. రాహుల్ గాంధీ బీజేపీని టార్గెట్ చేసుకొని విమర్శలు గుప్పించారు. జనవరి 22వ తేదీన అయోధ్యలోని రామాలయంలో జరిగిన ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి బాలీవుడ్ ప్రముఖులు, బిలియనీర్లను మాత్రమే బీజేపీ ఆహ్వానించిందని.. కానీ దేశంలో 73 శాతం జనాభా కలిగిన ఓబీసీ, దళిత లేదా గిరిజన వర్గాలకు చెందిన వారిని పిలవలేదని అన్నారు. ఈ ప్రాణప్రతిష్ఠ వేడుకలో ఓబీసీ వర్గానికి చెందిన వారు ఒక్కరు కూడా కనిపించలేదని.. అక్కడ అమితాబ్ బచ్చన్, ఐశ్వర్యరాయ్, ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారని పేర్కొన్నారు. తాను ఒక రైతుని గానీ, కార్మికుడిని గానీ, చిరు వ్యాపారిని గానీ ఆ కార్యక్రమంలో చూడలేదని చెప్పుకొచ్చారు. టెలివిజన్ ఛానెళ్లు కేవలం ఐశ్వర్యరాయ్ డ్యాన్సింగ్ వీడియోలే చూపిస్తాయని, పేద ప్రజల గురించి ఏమీ చూపించవని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు తీవ్ర దుమారం రేపాయి. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ స్పందిస్తూ.. భారతీయుల నిరంతర తిరస్కరణలతో విసుగు చెందిన రాహుల్ గాంధీ, భారత్ గర్వించే ఐశ్వర్యను కించపరిచే స్థాయికి దిగజారారని ఒక ప్రకటనలో పేర్కొంది. ఇంతవరకూ ఒక్క విజయం సాధించని రాహుల్.. దేశానికి ఎంతో కీర్తిని తెచ్చిన ఐశ్వర్యపై దూషణలకు దిగారని ఆగ్రహం వ్యక్తం చేసింది. కన్నడ ఆత్మగౌరవం గురించి మాట్లాడే సీఎం సిద్దరామయ్య.. సాటి కన్నడ వ్యక్తిపై రాహుల్ చేసిన అవమానకర వ్యాఖ్యల్ని ఖండిస్తారా? లేక సీఎం కుర్చీని కాపాడుకోవడం కోసం మౌనంగా ఉంటారా? అని ప్రశ్నించింది.

ఇక సింగర్ సోనా మహాపాత్ర కూడా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాజకీయ లబ్ది కోసం పొలిటిషియన్లు మహిళలపై ఇలాంటి కించపరిచే వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సబబు కాదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏదేమైనా.. ఐశ్వర్య ఎంతో అందంగా డ్యాన్స్ చేస్తుందని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది.

పాతకాలపు విధానాలతో భద్రతామండలి

చైనాతీరుపై మండిపడ్డ జయశంకర్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(వెలుతురు):
పాతకాలపు విధానాలతో భద్రతామండలి కొనసాగడం నవీన ప్రపంచానికి మంచిది కాదని, ఈ విషయంలో చైనాతీరుపై విదేశాంగ మంత్రి జయశంకర్ పరోక్షంగా మండిపడ్డారు. సమకాలీన ప్రపంచంలోని అనేక సమస్యలకు పాశ్చాత్య కూటమే కారణమని భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ ఆరోపించారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థలకు సంబంధించి

దిల్లీలో జరిగిన వార్షిక సదస్సులో మాట్లాడిన ఆయన.. చైనా తీరును పరోక్షంగా దుయ్యబట్టారు. ఐరాస భద్రతా మండలిలో సంస్కరణలకు అడ్డుగోడగా బీజింగ్ నిలుస్తోందన్నారు. రెండో ప్రపంచ యుద్ధానంతర కాలంలో పాతుకుపోయిన అంతర్జాతీయ వ్యవస్థతో ప్రపంచం ముందుకు సాగలేదన్నారు. 'ప్రపంచంలో నేడు చాలా సమస్యలు పాశ్చాత్య దేశాలు సృష్టించినవే. కానీ, ఐరాస భద్రతా మండలిలో సంస్కరణలను వ్యతిరేకించే అతిపెద్ద శక్తి మాత్రం పాశ్చాత్య దేశం కాదనేది వాస్తవం' అని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఐరాస మొదలైనప్పుడు దాదాపు 50 సభ్యదేశాలు ఉన్నాయని గుర్తుచేసిన ఆయన.. ప్రస్తుతం ఆ సంఖ్య నాలుగు రెట్లు పెరిగిందన్నారు. భద్రతామండలిలోనూ వీటో అధికారం ఐదుదేశాలకే ఉండటం తగదని హితవు పలికారు.

ఐరాస భద్రతా మండలిలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, చైనా దేశాలు శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నాయి. వీటికి వీటో అధికారం ఉంది. మరో 10 దేశాలు తాత్కాలిక ప్రాతిపాదికన రెండేళ్ల కాల పరిమితితో (రొటేషన్ పద్ధతిలో) భద్రతా మండలిలో కొనసాగుతుంటాయి. అయితే, భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాలని భారత్ ఎంతో కాలంగా డిమాండ్ చేస్తోంది. నాలుగు శాశ్వత సభ్యదేశాలు భారత్‌కు మద్దతుగా నిలుస్తున్నప్పటికీ చైనా అడ్డుపుల్ల వేస్తున్న విషయం తెలిసిందే.

కమలానికి కమల్‌నాథ్ అవసరం లేదు

మధ్యప్రదేశ్ బిజెపినేత కైలాశ్ విజయ్

భోపాల్,ఫిబ్రవరి22(వెలుతురు):
మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ భాజపాలో చేరతారని జోరుగా ప్రచారం జరిగిన నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌లోనే కొనసాగనున్నట్లు పార్టీ ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలోనే రాష్ట్ర భాజపా నేత కైలాష్ విజయ్ వర్గీయ స్పందిస్తూ ఆయన అవసరం కాషాయ పార్టీకి లేదన్నారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విమర్శలు గుప్పించారు. భాజపాకు కమల్‌నాథ్ అవసరం లేదని నేను ఎప్పుడో చెప్పా. అందుకే ఆయన కోసం పార్టీ తలుపు మూసే ఉంటాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీనియర్ నేత కమల్‌నాథ్.. ఆయన కుమారుడు, ఎంపీ నకుల్‌నాథ్ త్వరలో భాజపాలో చేరనున్నారనే ప్రచారం సాగింది. నకుల్ తన అన్ని సోషల్ మీడియా ఖాతాల బయోల్లో 'కాంగ్రెస్' అనే పదాన్ని తొలగించడం ఈ ఊహాగానాలకు మరింత ఊతమిచ్చింది. కాంగ్రెస్ నేతలకు తమ పార్టీ తలుపులు తెరిచే ఉన్నాయంటూ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ వ్యాఖ్యలు చేసిన మరుసటిరోజే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన ఓ సమావేశంలో ఈ వార్తలపై కాంగ్రెస్ స్పష్టతనిచ్చింది. కమల్‌నాథ్ హస్తం పార్టీలోనే కొనసాగుతారని రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు భన్వర్ జితేంద్రసింగ్ పేర్కొన్నారు. ఇదంతా భాజపా చేస్తోన్న కుట్రని ఆయన ఆరోపించారు. తాజాగా కమల్‌నాథ్‌పై విజయ్ వర్గీయ ఈ వ్యాఖ్యలు చేశారు.

మేడారంలో గుండెపోటుతో భక్తుడు మృతి

ములుగు,ఫిబ్రవరి22(వెలుతురు): మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చిన ఓ భక్తుడు గుండెపోటుతో మృతిచెందాడు. ఈ సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామానికి చెందిన చింతల కొమురయ్య(68) తన కుటుంబ సభ్యులతో కలిసి మేడారం వచ్చాడు. వీరంతా జంపన్న వాగు అవతలి వైపున విడిది చేశారు. కాగా, గురువారం ఉదయం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు వెంటనే వైద్యశాలకు తరలించారు. అయితే కొమురయ్య మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జాతరలో సంతోషంగా గడుదామని వచ్చిన ఆ కుటుంబం ఇలా అనుకోని దుర్ఘటనతో విషాదంలో మునిగిపోయారు.

గందరగోళంలో టిడిపి, జనసేన

మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవా

సత్తెనపల్లి,ఫిబ్రవరి22(వెలుతురు): టీడీపీ, జనసేన పార్టీలు గందరగోళంలో ఉన్నాయని, ఎవరు ఎక్కడ పోటీ చేస్తారో తెలీదంటూ మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. గురువారం ఆయన సత్తెనపల్లెలో మీడియాతో మాట్లాడుతూ, ఎవరు ఎన్ని సీట్లలో పోటీ చేస్తారో కూడా తెలీదు. చంద్రబాబు, పవన్ రెస్ట్ తీసుకోవాల్సిన టైం వచ్చింది. ఏ పార్టీకి విశ్వాసం లేని వ్యక్తి నాపై పోటీకి దిగుతున్నాడు. ఇద్దరు విశ్వాస ఘాతకులు నాపైనా, అనిల్‌పైనా పోటీ చేస్తున్నారు. పార్టీలు మారిన వ్యక్తులు మాపై పోటీ చేస్తున్నారు. విశ్వాస ఘాతకులను తరిమికొట్టాలని సత్తెనపల్లి ప్రజలను కోరుతున్నానని మంత్రి అంబటి పిలుపునిచ్చారు. 'చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుంది. ఓట్లు కొనాల్సిందేనని పవన్ మాటలతో అర్థమవుతోంది. చంద్రబాబుతో పొత్తు అంటే బీజేపీ జాతీయ నేతలు ఎందుకు తిట్టకుండా ఉంటారు. బీజేపీతో పొత్తులో ఉండి చంద్రబాబుతో పొత్తు ఏంటి?. రానున్న రోజుల్లో పవన్ మరిన్ని చివాట్లు తింటారు. భువనేశ్వరి వ్యాఖ్యలను చంద్రబాబు ఖండించలేదు. కుప్పంలో చంద్రబాబు ఓడిపోతారని తెలిపోయింది. చంద్రబాబు బాటలోనే పవన్ నడుస్తున్నాడు. చంద్రబాబు, పవన్‌లకు రెస్ట్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధం' అని మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు.

గొర్రెల పంపిణీ స్కామ్

నలుగురు ఉద్యోగులను అరెస్ట్ చేసిన ఎసిబి

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు): గొర్రెల పంపిణీ స్కామ్‌లో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. వీరిలో కామారెడ్డి వెటర్నరీ ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ రవి, మేడ్చల్ పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదిత్య, రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి రఘుపతిరెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గణేష్ ఉన్నారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన కుంభకోణానికి సంబం ధించిన కేసును ఏసీబీ విచారణ చేస్తున్న విషయం తెలిసిందే. దర్యాప్తులో ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై.. నకిలీ బినామీ ఖాతాలతో దాదాపు రూ.2.10 కోట్ల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని అధికారులు తేల్చారు.

రేషన్ లబ్ధిదారులకు మార్చి 1 నుంచి రాగిపిండి పంపిణీ

అమరావతి,ఫిబ్రవరి22(వెలుతురు): రేషన్ లబ్ధిదారులకు మార్చి 1 నుంచి రాగిపిండిని పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కిలో ప్యాకెట్ల రూపంలో పంపిణీ చేయనుంది. రాగిపిండి ధర బహిరంగ మార్కెట్ లో కేజీకి రూ.40పైనే పలుకుతుండగా, ప్రభుత్వం రూ.11కే ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఒక్కో కార్డుకు ఇస్తున్న బియ్యంలో కిలో బియ్యం బదులు రాగులు/జొన్నలు ఇస్తున్న సంగతి తెలిసిందే. రాగి పిండిని ముందుగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, అనకాపల్లి, విశాఖపట్నంలో పంపిణీ చేస్తారు. అలాగే రాయలసీమలోని కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. ఒక్కో కార్డుకు ప్రస్తుతం ఇస్తున్న బియ్యంలో కిలో బియ్యం బదులు రాగులు/జొన్నలను అందజేస్తోంది. రేషన్‌కార్డుదారులు వాటిని మిల్లింగ్ చేసుకుని వినియోగించుకుంటున్నారు. ఇకపై లబ్ధిదారులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా.. రాగిపిండి పంపిణీ చేయనున్నారు. అయితే.. రాగిపిండి బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.40పైనే పలుకుతుండగా ప్రభుత్వం లబ్ధిదారులకు కిలో రూ.11కే పంపిణీ చేసేందుకు సిద్ధమవుతోంది.

ఢిల్లీలో ఆప్ 4.. కాంగ్రెస్ 3 సీట్లలో పోటీ

ఇండియా కూటమిలో కొలిక్కి వస్తున్న సర్దుబాట్లు

ఢిల్లీలో నాలుగింట ఆప్.. మూడింట కాంగ్రెస్ పోటీ

ఇరు పార్టీల మధ్య కుదరిన ఎన్నికల సయోధ్య

AAP
AAM
AADMI PARTY

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(వెలుతురు):
సార్వత్రిక ఎన్నికలు రానున్న వేళ కాంగ్రెస్-ఆప్ మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. దిల్లీలోని ఏడు ఎంపీ స్థానాల్లో నాలుగు చోట్ల ఆప్, మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పోటీ చేసేందుకు అంగీకారం కుదిరినట్లు సమాచారం. దీనిపై త్వరలో ప్రకటన వెలువడనుంది. తమ రెండు పార్టీల మధ్య చర్చలు తుదిదశకు చేరుకున్నాయని కొద్దిరోజుల క్రితం దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వెల్లడించారు. 'రెండుమూడు రోజుల్లో ఏం జరుగుతుందో చూద్దాం. ఇప్పటికే చాలా ఆలస్యమైంది' అని వ్యాఖ్యానించారు. మొదట పొత్తులో భాగంగా కాంగ్రెస్‌కు ఆప్ ఒక్క సీటే ఆఫర్ చేసింది. 'దాని ప్రదర్శన చూస్తే.. దిల్లీలో ఒక్క సీటే ఎక్కువ. పొత్తు ధర్మాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ ఒక్కటీ ప్రతిపాదించాం' అని ఆప్ ఎంపీ సందీప్ పాథక్ గతంలో వ్యాఖ్యలు చేశారు. దాంతో రెండింటి మధ్య పొత్తు కుదరకపోవచ్చనే వార్తలు వినిపించాయి. కాగా..2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఆ ఏడు ఎంపీ సీట్లను భాజపానే సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే.. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో విపక్ష ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చింది. యూపీలో 80 స్థానాలకు గానూ 17 చోట్ల కాంగ్రెస్ పోటీ చేయనుంది. మిగిలిన 63 చోట్ల సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పీ), ఇతర మిత్రపక్షాలు బరిలో దిగుతాయి. కాంగ్రెస్ పోటీ చేసే స్థానాల్లో రాయ్‌బరేలీ, అమేథీ, వారణాసి, ఝాన్సీ, మథుర, గాజియాబాద్ వంటివి ఉన్నాయి. ప్రతిష్టంభనను తొలగించడానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ చొరవ తీసుకున్నారు. ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్‌తో ఆమె ఫోన్లో మాట్లాడడంతో పొత్తుకు మార్గం సుగమమైంది. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటాలని ప్రధాన రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. కలిసి బరిలోకి దిగి బీజేపీని గద్దె దింపాలని వ్యూహరచన చేస్తున్నాయి. ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీతో కాంగ్రెస్ పార్టీ సీట్ల లెక్క తేలింది. ఆ వెంటనే ఆమ్ ఆద్మీ పార్టీతో కలిసి కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాలపై క్లారిటీ వచ్చింది. ఢిల్లీ, గుజరాత్, అసోం, హర్యానాలో కాంగ్రెస్-ఆప్ కలిసి పోటీ చేస్తోన్న సంగతి తెలిసిందే. సీట్ల గురించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పలుమార్లు చర్చించి ఫైనల్ చేశారని విశ్వసనీయ సమాచారం. గుజరాత్‌లో ఆప్ రెండు చోట్ల, హర్యానా, అసోంలో ఒక్కో చోట ఆప్ అభ్యర్థులు పోటీలో ఉంటారు. ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ 63 చోట్ల తమ అభ్యర్థులను బరిలోకి దింపనుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 17 చోట్ల బరిలో ఉంటారు. మధ్యప్రదేశ్‌లో మొత్తం 29 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ 28 లోక్ సభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఎస్పీ ఒక చోట మాత్రమే బరిలోకి దిగనుంది.

కాంగ్రెస్‌కు ముందున్నది ముసళ్ల పండగే

పొత్తులు మాకు అవసరం లేదన్న శ్రీనివాసగౌడ్

సిఎం వాస్తవాలు మాట్లాడాలని హితవు

హైదరాబాద్,ఫిబ్రవరి22(వెలుతురు):
కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు ముసళ్ళ పండగే అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. మేము ఎంతో చేసినా... ప్రజలు ఇంకా ఎక్కువ కోరుకున్నారు. అందుకే మీకు అవకాశం వచ్చిందని కాంగ్రెస్ గురించి అన్నారు. బీజేపీతో పొత్తు ఉంటే రాష్ట్ర నేతలతో ఉంటుందా? మేము కూడా వాళ్లలా చెప్పుతో కొడతాం అనవచ్చు. రెండు జాతీయ పార్టీలకే పొత్తులు అవసరం. పాలమూరులో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై పోటీ చేయలేదా. మాకు పొత్తు అవసరం లేదు అని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.అయితే తమ అధినేత కెసిఆర్ రాజకీయంగా తగు నిర్ణయాలు తీసుకోగలరని, ఆయన నిర్ణయాలే తుది అని అన్నారు. ఇకపోతే సీఎం హోదాలో రేవంత్ రెడ్డి వాస్తవాలు మాట్లాడితే బాగుంటుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హితవుపలికారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో వలసలు ఆగాయన్నారు. గతంలో ముంబైకి బస్సులు వేయాలని ధర్నాలు చేసేవారని.. తమ పదేళ్ళలో ముంబైకి బస్‌లు కావాలని ధర్నా చేయలేదని చెప్పుకొచ్చారు.

పాలమూరు అభివృద్ధిపై మాట్లాడితే బాగుంటుందన్నారు. అభివృద్ధి జరగలేదని చెప్పడం విడ్డురమన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ పథకంతో నీళ్ల ఇవ్వలేదా ఆత్మసాక్షిగా చెప్పండి అని ప్రశ్నించారు. కేసీఆర్ ఒక్క ఓటమిపై ఇన్ని అభాండాలా అంటూ మండిపడ్డారు. కేసీఆర్ పాలమూరు ఎంపీగా ఉన్నారు గనుకే తెలంగాణ ఏర్పడిందన్నారు. తెలంగాణ వాదాన్ని కప్పి పుచ్చుకునేందుకు శిలా ఫలకాలు వేశారన్నారు. తెలంగాణ వచ్చినందుకే రేవంత్ సీఎం అయ్యారని తెలిపారు. జిల్లా నుంచి సీఎం అయినందుకు జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కాళేశ్వరం పరిశీలించిన మీరు... పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించాలని అన్నారు. కొడంగల్ ఎత్తి పోతలపై పునరాలోచించన

చేయాలని సూచించారు. జూరాల నుంచి నీటి తరలింపు సాధ్యమేనా ఆలోచించాలన్నారు. కర్ణాటక కొత్త ఎత్తి పోతల పథకాలను ప్రారంభిస్తే జూరాలకు నీరు అందే పరిస్థితి లేదన్నారు. 15 శాతం పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

పాలమూరు ప్రాజెక్టును నాలుగైదు నెలల్లో పూర్తి చేయవచ్చని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులతో ఒకసారి సమీక్షించు కోవాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు భవిష్యత్తు ఏమిటి అన్నదానిపై పునరాలోచించాలన్నారు.

ఒంగోలులో నేడు సిఎం వైఎస్ జగన్ పర్యటన

25 వేల మందికి

ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం

అమరావతి,ఫిబ్రవరి22(వెలుతురు):
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేడు ప్రకాశం జిల్లా ఒంగోలులో పర్యటించనున్నారు.. ఒంగోలు నగరంలో 25 వేల మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నారు సీఎం జగన్.. ఇక, ఒంగోలు పర్యటన కోసం.. రేపు ఉదయం 9.40 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరనున్న ఆయన.. ఉదయం 10.20 గంటలకు ఒంగోలులోని అగ్రహారం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.30 ఒంగోలు తాగునీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. 11.25 నుంచి 12.25 వరకు సీఎం జగన్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తిరిగి మధ్యాహ్నం 12.45 గంటలకు తాడేపల్లికి తిరుగు ప్రయాణం అవుతారు.. ఒంగోలు ఎమ్మెల్యే, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా 25 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తారు. గత కొద్ది కాలంగా పెండింగ్ పడుతూ వస్తున్న ఒంగోలు పేదలకు ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తిచేశారు. ప్రభుత్వం తొలివిడత 70 కోట్ల నగదును విడుదల చేసింది.. అయితే, ఆ తర్వాత రెండవ విడత నగదు విడుదలలో జాప్యం జరగటంతో ఒంగోలులో వైసీపీ పట్టాలు ఇవ్వలేదని పెద్దఎత్తున టీడీపీ విమర్శలకు దిగింది.. దీంతో సీరియస్ గా తీసుకున్న బాలినేని.. పలుమార్లు సీఎం జగన్ ను కలసి పరిస్థితి తీవ్రతను వివరించారు.. 25 వేల మందికి పట్టాలు పంపిణీ చేయలేక పోతే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయనని కూడా ప్రకటించారు.. దీంతో సీఎం జగన్ పట్టాల పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో ప్రభుత్వం ఒంగోలులో పేదలకు పట్టాలు పంపిణీ చే సేందుకు అవసరమైన భూసేకరణకు, లే అవుట్‌లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం 231 కోట్లు మంజూరు చేసింది.గతంలో చెప్పినట్టుగానే ఇప్పటికే పేదలకు పంపిణీ చేసేందుకు పట్టాలను కూడా సిద్ధం చేశారు. సీఎం జగన్ చేతులు మీదుగా ఒంగోలులో అర్హులైన ప్రజలందరికి ఇళ్ల పట్టాలు అందించనున్నారు. మరోవైపు ఒంగోలు ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు 350 కోట్ల

రూపాయల ప్రాజెక్టును కూడా సీఎం జగన్ శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో నగర ప్రజల దాహార్తి కూడా తీరనుంది.. ప్రాజెక్టు పూర్తయితే ఒంగోలు ప్రజలకు ప్రతీరోజు తాగునీరు అందించే అవకాశం ఉంది.. సీఎం జగన్ పర్యటనకు సంబంధించి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.. భారీ ఎత్తున ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. పోలీసులు సీఎం పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏడోసారి కేజ్రీవాల్‌కు ఈడీ నోటీసులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 22 (వెలుతురు):
ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు ఈడీ మరోసారి నోటీసులు ఇచ్చింది. మద్య కుంభకోణం కేసులో ఏడోసారి సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 26న విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. ఇప్పటికే అరవింద్ కేజ్రీవాల్ కు 6సార్లు ఈడీ నోటీసులు ఇచ్చింది. అయినా సరే ఢిల్లీ సీఎం విచారణకు వెళ్లలేదు. ఇటీవల ఆరోసారి ఈడీ నోటీసులు ఇచ్చిన సమయంలో ఢిల్లీ సీఎం స్పందించలేదు. ఈడీ విచారణకు హాజరుకాలేదు. ఢిల్లీ మద్యం పాలసీ కేసు న్యాయస్థానం పరిధిలో ఉన్నందున ఈడీ నోటీసులు ఇవ్వడం చట్టవిరుద్ధమని ఆప్ నేతలు అంటున్నారు. మాజీ గవర్నర్ సత్యపాల్ ఇంటిపై సీబీఐ దాడులు.. మనీలాండరింగ్ కేసులో విచారణకు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ హాజరుకాకపోవడం ఈడీ కోర్టుకు వెళ్లింది. ఈడీ ఫిర్యాదుతో ఇటీవల న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ సమయంలో కోర్టు విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఢిల్లీ అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉందని ఆ రోజు న్యాయస్థానానికి అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అందువల్ల వ్యక్తిగతంగా హాజరుకావడానికి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత విచారణకు తప్పకుండా వస్తానని తెలిపారు.

కేజ్రీవాల్ వినతి న్యాయస్థానం అంగీకరించింది. మార్చి 16కు తదుపరి విచారణ వాయిదా పడింది. ఏడోసారి ఈడీ ఇచ్చిన నోటీసులపై కేజ్రీవాల్ స్పందిస్తారా? విచారణకు హాజరవుతారా? లేక గతంలో మాదిరిగానే డుమ్మా కొడతారా? అనేది ఆసక్తిగా మారింది. ఆరోసారి ఈడీ నోటీసులు ఇచ్చిన సమయంలో కేజ్రీవాల్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఢిల్లీ అసెంబ్లీలో విశ్వాస పరీక్ష సిద్ధమయ్యారు. మరి ఏడోసారి నోటీసులపై ఎలా వ్యవహరిస్తారనేది ఆసక్తిగా మారింది.

మాజీ గవర్నర్ సత్యపాల్ ఇంటిపై సీబీఐ దాడులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(వెలుతురు):
జమ్ముకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఇంటిపై సీబీఐ అధికారులు గురువారం దాడులు జరిపారు. 2019లో కిష్టావర్‌లో కిరు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సివిల్ పనులకు సంబంధించి రూ.2200 కోట్ల ఒప్పందంలో అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ దాడులు చోటుచేసుకున్నాయి. జమ్ముకశ్మీర్ సహా 30 ప్రాంతాల్లో సోదాలు జరిగాయి. వందమందికిపైగా అధికారులు ఉదయం నుంచి జరిగిన ఈ దాడుల్లో పాల్గొన్నారు. గత కొన్ని రోజులుగా మాలిక్ ఆస్ప్రతిలో ఉన్నారు. అనారోగ్యాన్ని సైతం పట్టించుకోకుండా తన ఇంటిపై దాడులు చేశారని, ఈ సోదాల ద్వారా డ్రైవర్‌ను, సహాయకుడిని అనవరపు వేధింపులకు గురి చేశారని మాలిక్ ఆరోపించారు. 23 ఆగస్టు 2018 నుంచి 30 అక్టోబర్ 2019 వరకు ఆయన జమ్ముకశ్మీర్ గవర్నర్‌గా పనిచేశారు. పవర్ ప్రాజెక్టు సహా రెండు ఫైళ్లను క్లియర్ చేసినందుకు రూ.300 కోట్ల మేర ముడుపులు అందాయని ఆరోపణలు ఉన్నాయి. చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మాజీ చైర్మన్ నవీన్ కుమార్ చౌదరి, మాజీ అధికారులు ఎంఎస్ బాబు, ఎంకే మిట్టల్, అరుణ్ కుమార్ మిశ్రా, పటేల్ ఇంజనీరింగ్ లిమిటెడ్‌పై సీబీఐ అధికారులు కేసులు నమోదు చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి గత వారం రాజస్థాన్, ఢిల్లీల్లో 12 ప్రాంతాలతో పాటు ఆరుగురిపై సీబీఐ దాడులు జరిపింది. మాలిక్ మాజీ ప్రెస్ సెక్రటరీ సునాక్ బాలి ఇంటిపైనా దాడులు జరిగాయి. ఈ ముడుపుల భాగోతంలో ప్రధాన అనుమానితుడు అతడేనని అధికారులు చెబుతున్నారు.

केन्द्रीय अन्वेषण ब्यूरो
CENTRAL BUREAU OF INVESTIGATION
CBI

పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందిన నిఖిల్ దంపతులు

చిన్నారిని ముద్దాడుతున్న ఫొటో షేర్

నిఖిల్, పల్లవి దంపతులు పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. నిఖిల్ భార్య పల్లవి పండంటి బాబుకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా నిఖిల్ సంతోషం వ్యక్తం చేస్తూ.. తన కుమారుడిని ముద్దాడుతున్న ఫొటో ఒకటి సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఈ ఫొటో చూసిన నిఖిల్ అభిమానులు, ప్రేక్షకులు నిఖిల్ దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. నిఖిల్ ప్రస్తుతం పాన్ ఇండియా హీరోగా గుర్తింపును పొందిన విషయం తెలిసిందే.

ప్రస్తుతం ఆయన చేస్తున్న ప్రాజెక్ట్స్ చాలా వరకు పాన్ ఇండియా సినిమాలే కావడం విశేషం. అలాగే ఇప్పుడున్న యంగ్ హీరోలలో నిఖిల్ ప్రత్యేక స్టార్‌డమ్ సొంతం చేసుకున్నారు. 'కార్తికేయ 2' సినిమాతో ఆయన పాన్ ఇండియా హీరోగా మారారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు' అనే మరో వినూత్న చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో కత్తులు, యుద్ధాలు, గుర్రపు స్వారీ.. ఇలాంటి వన్నీ ఉంటాయనేలా ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫొటోలు, వీడియోలు చూస్తుంటే తెలుస్తోంది. ఈ సినిమాతో పాటు ఆయన మరో రెండు మూడు సినిమాలు కమిటై ఉన్నారు.అంతకుముందు తను తండ్రి కాబోతోన్న విషయాన్ని తన భార్య సీమంతపు ఫొటోని షేర్ చేసి మరీ చెప్పిన నిఖిల్.. ఆ తర్వాత పుట్టబోయే బిడ్డ కోసం డైపర్ క్లాస్‌లు నేర్చుకుంటున్నట్లుగా మరో పిక్‌ని షేర్ చేశారు. దీంతో.. ఎప్పుడెప్పుడు గుడ్ న్యూస్ వస్తుందా అని నిఖిల్ ఫ్యామిలీ అండ్ ఫ్యాన్స్ ఎంతగానో వేచి చూస్తున్నారు. ఆ సంతోషకరమైన సమయం వచ్చేసింది. నిఖిల్, పల్లవి దంపతులు పేరెంట్స్‌గా ప్రమోషన్ పొంది.. మరో నూతన స్టేజ్‌కి చేరుకున్నారు.

అనుమతి లేకుండా ఎస్పీ గాత్రం వినియోగం

కీడాకోలా టీమ్‌కు ఎస్పీ చరణ్ నోటీసులు

టాలీవుడ్ లెజెండరీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కొడుకు ఎస్పీ చరణ్ తరుణ్ భాస్కర్ సినిమా కీడా కోలా టీమ్‌కు లీగల్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. తన తండ్రి ఎస్పీ బాలసుబ్రమణ్యం వాయిస్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో రీ క్రియేట్ చేసి కీడా కోలా సినిమాలో వాడుకున్నందుకు 'కీడా కోలా' చిత్ర నిర్మాతతో పాటు సంగీత దర్శకుడు వివేక్ సాగర్‌లకు ఎస్పీ చరణ్ నోటీసులు పంపారు. అయితే తాజాగా నష్టపరిహారం విషయమై అల్టిమేటమ్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ వివాదంపై ఎస్పీ చరణ్ తరపు లాయర్ స్పందిస్తూ.. అనుమతి లేకుండా లెజెండరీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం వాయిస్‌ను వాడుకున్నందుకు గాను కీడా కోలా టీమ్ క్షమాపణ చెప్పడంతో పాటు రూ.కోటి నష్టపరిహారం, రాయల్టీలో షేర్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో ఈ వివాదం రోజురోజుకు ముదురుతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై దర్శకుడు తరుణ్ భాస్కర్ స్పందించాల్సి ఉంది. పెళ్లి చూపులు ఫేమ్ తరుణ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంతో వచ్చిన చిత్రం 'కీడా కోలా' బ్రహ్మానందం, చైతన్య రావు, రాగ్ మయూర్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించారు. సరికొత్త క్రైమ్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీ దగ్గుబాటి రానా సమర్పణలో నవంబర్ 3న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం అందుకుంది. అయితే ఈ సినిమాలోని ఒక సన్నివేశంలో ఎస్పీ బాలు గొంతుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాడించారు. ఇక అనుమతి లేకుండా ఎస్పీ వాయిస్ వాడుకున్నందుకు గాను 'కీడా కోలా' చిత్ర నిర్మాతతో పాటు సంగీత దర్శకుడు వివేక్ సాగర్‌లకు ఎస్పీ చరణ్ నోటీసులు పంపారు.

KEEDAA COLA

ఎన్టీఆర్‌తో నటించాలని ఉందన్న శ్రీశాంత్

సినిమాతో యంగ్ టైగర్ ఎన్టీఆర్ క్రేజ్ పాన్ ఇండియా స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. రాజమౌళి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కొమరం భీంగా అద్భుత నటన కనబర్చి గ్లోబల్ వైడ్ గా పాపులారిటీ సంపాదించుకున్నాడు విదేశాల్లోనూ ఎన్టీఆర్ కి భారీ స్థాయిలో అభిమానులు ఉన్నారు. ఇక ఎన్టీఆర్ ఫ్యాన్స్ జాబితాలో క్రికెటర్స్ కూడా ఉన్నారు. తాజాగా మరో క్రికెటర్ అయితే ఏకంగా ఎన్టీఆర్ తో నటించాలని ఉందంటూ తన మనసులో కోరికను బయటపెట్టాడు. టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్ తాజా ఇంటర్వ్యూలో జూనియర్ ఎన్టీఆర్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తారక్ పై తనకున్న అభిమానాన్ని చూపుతూ తాజా ఇంటర్వ్యూలో శ్రీశాంత్ చేసిన కామెంట్స్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. ఈ మేరకు శ్రీశాంత్ మాట్లాడుతూ..' ఎప్పటికైనా ఎన్టీఆర్ తో నటించాలని ఉంది. ఎన్టీఆర్ నటన అంటే నాకు చాలా ఇష్టం. ఆయన డాన్స్ కి నేను పెద్ద ఫ్యాన్ ని. గతంలో ఒకసారి నేను ఎన్టీఆర్ ని కలిసాను. ఆ సమయంలో ఆయనతో మాట్లాడాను. మీరు బాగా డాన్స్ చేస్తారు అని చెప్పాను. దానికి ఆయన థాంక్స్ చెప్పడంతో పాటు సరదాగా ్లయింగ్ కిస్ కూడా ఇచ్చారు. ఎన్టీఆర్ ని చూస్తే ఎంతో మోటివేట్ గా ఉంటుంది. నేను ఎన్టీఆర్ ని కలిసిన ఈవెంట్లో అల్లు అర్జున్ కూడా ఉన్నారు' అంటూ చెప్పుకొచ్చాడు. ఒకప్పుడు ఇండియన్ బెస్ట్ బౌలర్స్ లో ఒకరిగా పేరు తెచ్చుకున్న శ్రీశాంత్ క్రికెట్ నుంచి రిటైర్డ్ అయిన తర్వాత 2017లో సినీ ఆరంగేట్రం చేశాడు. 'అక్సర్ 2' సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత కొన్ని సౌత్ సినిమాల్లో నటించాడు. చివరగా 'కాతువాకుల రెండు కాదల్' సినిమాలో కనిపించాడు. ప్రస్తుతం బాలీవుడ్‌తో పాటు కొన్ని సౌత్ సినిమాల్లో నటిస్తున్నాడు.

అవార్డ్ అంటే ఎంతో ఇష్టం అన్న షారూఖ్

దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది.. ఈ అవార్డ్ అంటే నాకు ఎంతో ఇష్టమని బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ అన్నారు దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024 అవార్డుల కార్యక్రమం మంగళవారం రాత్రి ముంబైలో ఘనంగా జరిగింది. భారత సినీ ప్రముఖులతో పాటు బాలీవుడ్ సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో సందడి చేశారు. ఇక ఈ అవార్డుల్లో గత ఏడాది విడుదలైన 'జవాన్', 'యానిమల్' చిత్రాలు పోటీ పడ్డాయి.

'జవాన్'లో నటనకు గాను ఉత్తమ నటుడిగా షారుక్ అవార్డు అందుకోగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన నయనతార ఉత్తమ నటి అవార్డు అందుకున్నారు. ఇక 'యానిమల్' సినిమాతో కలెక్షన్ల వర్షం కురిపించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఉత్తమ దర్శకుడిగా అవార్డును సొంతం చేసుకున్నారు.

మటన్ అమ్మే వ్యక్తిగా ధనుష్

ఈ ఏడాది సంక్రాంతికి 'కెప్టెన్ మిల్లర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకున్నాడు కోలీవుడ్ నటుడు ధనుష్. ఈ సినిమా అనంతరం తన 50వ సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే.

ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ తాజాగా ప్రకటించారు. రాయన్ అని ఈ సినిమాకు టైటిల్ పెట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మూవీ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్‌లో ధనుష్ మాంసం అమ్మేవాడి పాత్రలో కనిపించబోతున్నాడు. సందీప్ కిషన్‌తో పాటు కాళిదాస్ జయరాం కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎ. ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో 2024లోనే విడుదల కానుంది. హీరోయిన్, ఇతర టెక్నీషియన్ల వివరాలను త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు.



మహేశ్ బాబుకు కొత్తగా మేకోవర్

కొత్త సినిమా షూట్‌తో రాజమౌళి ఆంక్షలు

కొత్త సినిమా కోసం మహేశ్ బాబును కొతత్గా చూపాలని స్టార్ డైరెక్టర్ రాజమౌళి యోచిస్తున్నారు. అందుకోసం మహేశ్ బాబును కేవలం షూటింగ్‌కే పరిమితం చేయాలని, బయటకనపకుండా చూడాలిన అనుకుంటున్నాడట. అందుకే అతను ఇక పబ్లిక్ గా కనిపించరాదని ఆంక్షలు పెట్టారని టాక్ నడుస్తోంది. మహేష్ బాబు ఎలాంటి ఈవెంట్స్ కు కానీ, మూవీ ఫంక్షన్స్ కు హాజరుకాకూడదని ఆదేశాలు జారీ చేశారట. ఇప్పుడు ఇదే న్యూస్ టాలీవుడ్ లో చక్కర్లు కొడుతుంది. ఇకపై మహేష్ బాబు పబ్లిక్‌గా కనిపించకూడదని ఎస్ఎస్ రాజమౌళి చెప్పినట్లు టాక్ వినిపిస్తుంది. మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్స్ లో సినిమా రాబోతున్న విషయం తెలిసిందే.. ఈ సినిమా కోసం మహేష్ బాబు అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా పాత్ర కోసం మహేష్ బాబు గెటప్ మార్చనున్నారు. అలాగే బాడీ బిల్డింగ్ కూడా చేయబోతున్నాడు. ఆయన కొత్త గెటప్ ఎలా ఉంటుందో జనాలకు తెలియకూడదు. అందుకే మహేష్ బాబు పబ్లిక్‌గా కనిపించవద్దని రాజమౌళి రూల్ పెట్టారని టాక్. మిగతా దర్శకులతో పోలిస్తే రాజమౌళి వర్క్ స్టైల్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. జక్కన్న సినిమాలు తీయడానికి చాలా సమయం తీసుకుంటాడు. అందుకు తగ్గట్టుగానే హీరోల లుక్స్ ను కూడా మార్చేస్తుంటారు ఇప్పుడు మహేష్ బాబు లుక్ ను కూడా మారుస్తున్నారట దర్శకుడు రాజమౌళి. అందుకు తగ్గట్టుగానే మహేష్ బాబు విదేశాలకు వెళ్లి మరీ శిక్షణ పొందుతున్నాడు. మహేష్ బాబు నటించిన 'గుంటూరు కారం' సినిమా హిట్ అయినా కూడా అది మహేష్ బాబు అభిమానులకు ఆశించిన స్థాయిలో కిక్ ఇవ్వలేకపోయింది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే బిగెస్ట్ మూవీగా నిలవనుంది. రాజమౌళి ఈసారి తన టెక్నికల్ టీమ్ లో కొన్ని మార్పులు చేయనున్నాడని అంటున్నారు. దాంతో సినీవర్గాల్లో క్యూరియాసిటీ మరింత పెరిగింది.



డిఫరెంట్‌గా గీతాంజలి మళ్లీ వచ్చేసింది

శ్మశానంలో టీజర్ లాంచ్ కార్యక్రమం

ఈమధ్య సినిమాల ప్రచారాలు కొంచెం విచిత్ర ధోరణిలోనే వెళుతున్నాయని చెప్పుకోవచ్చు. 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమా చిత్ర నిర్వాహకులు కూడా వైవిధ్యంగా ఉండటం కోసమని ఏకంగా శ్మశానవాటికలోనే తమ సినిమా టీజర్ లాంచ్ చేస్తున్నామని అధికారికంగా ప్రకటించారు. ఈ శనివారం రాత్రి 7 గంటలకు బేగంపేట్ స్మశాన వాటికలో 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' టీజర్ లాంచ్ చేస్తున్నాం అని ఆ చిత్ర పీఆర్ మీడియా వాళ్ళకి మెసేజ్ లు పంపాడు. ఈ 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమా ఇంతకు ముందు విడుదలై ఘన విజయం సాధించిన 'గీతాంజలి' కి సీక్వెల్ గా వస్తోంది. ఇందులో అంజలి ప్రధానపాత్రలో నటించింది. శివ తుర్లపాటి దీనికి దర్శకుడు, కోన వెంకట్ కథని సమకూర్చారు, ఈ సినిమా నిర్మాణంలో కూడా భాగం అయ్యారు. ఇంకా ఇందులో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, సత్య, షకలక శంకర్, బ్రహ్మాజీ, రవి శంకర్, రాహుల్ మాధవ్ ఇంకా చాలామంది నటీనటులు నటించారు. ఈ సినిమా నటి అంజలికి 50వ సినిమా కావటం ఆసక్తికరం. ఈసారి ప్రచారాలు వినూత్నంగా ఉండాలని చిత్ర నిర్వాహకులు అనుకు న్నారేమో, అందుకని ఈ చిత్ర ప్రచార చిత్రాలు బేగంపేట లోని స్మశానవాటికలో చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. సినిమా నేపథ్యం హర్రర్ అవటం, ఇందులో దెయ్యాలు, ఆత్మలు లాంటివి ఉండటం మూలాన, స్మశానంలో ప్రచారం చెయ్యాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది.

ఎన్నికల విధుల్లోకి వలంటీర్లు

ధర్మాన వ్యాఖ్యలపై ఇసికి టిడిపి ఫిర్యాదు

అమరావతి,ఫిబ్రవరి22(వెలుతురు): ఎన్నికల విధుల్లో వలంటీర్లు పాల్గొనాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు చేసిన వ్యాఖ్యలపై టిడిపి మండిపడింది. ఆయన వ్యాఖ్యలను కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తెలుగుదేశం ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తీసుకెళ్లారు. సాక్ష్యాధారాలతో సహా గురువారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. వలంటీర్లు ఎన్నికల విధుల్లో ఉండరాదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలను అధికార నాయకులు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా ప్రచారం చేయాలని మంత్రులే బహిరంగంగా చెబుతున్నారన్నారు. వృద్ధులు, వికలాంగుల పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులో వలంటీర్ల ప్రమేయం లేకుండా సీఈవో, డీఈవో, ఆర్వోలకు ఎన్నికల కమిషన్ వెంటనే ఆదేశాలివ్వాలని కోరారు. మంత్రి ధర్మాన ప్రసాదరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

పాణ్యంను లూటీ చేసిన కాటసాని

అవినీతి జరగలేదని రుజువు చేసుకోవాలి: చరితారెడ్డి

కర్నూలు,ఫిబ్రవరి22(వెలుతురు): దమ్ము, ధైర్యం ఉంటే పాణ్యం వైసీపీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తప్పు చేయలేదని నిరూపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే నాలుగు సార్లు అవినీతి, అక్రమాలు నిరుపిస్తామని కాటసానికి సవాల్ చేశానన్నారు. అయినా కూడా ఆయన డిబేట్‌కు రాలేదన్నారు. పాణ్యం నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ఆయన వర్గీయులు కలిసి లూటీ చేశారన్నారు. భూ కబ్జాలు దౌర్జన్యాలు దోపిడీ చేసింది కాక.. కాటసాని మళ్లీ ఈనాడు మీద దాడి చేయించారన్నారు. పచ్చటి పంట పొలాలు, వ్యవసాయ భూములు కబ్జా చేస్తున్నారన్నారు. కాటసాని అరాచకాలు.. భూ కబ్జాలను ప్రజలంతా గమనిస్తున్నారని గౌరు చరితారెడ్డి అన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

వలంటీర్ల సన్మాన కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం,ఫిబ్రవరి22(వెలుతురు): దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను, అనుబంధంగా వాలంటీర్ సేవా వ్యవస్థను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాజమహేంద్రవరం రూరల్ వైసీపీ కో ఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన వాలంటరీలకు వందనం కార్యక్రమానికి మంత్రి వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర, పురస్కార అవార్డులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి అందజేశారు. అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా సేవా వజ్ర కింద సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్ తో పాటు 30 వేల రూపాయల నగదు, సేవా రత్న కింద సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్ తో పాటు 20 వేల రూపాయల నగదు, సేవా మిత్ర కింద సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్ తో పాటు 15 వేల రూపాయల నగదును అందించి సత్కరించారు. కడియం మండలంలో 482 మంది వాలంటీర్లకు ప్రోత్సాహాన్ని అందించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి రాజ్ మనోజ్, వైసీపీనాయకులు గిరజాల బాబు,హళయాదల సతీష్ చంద్ర స్టాలిన్, రాష్ట్ర దేవాంగ దొంతంశెట్టి చిన వీరభద్రయ్య, తడాల చక్రవర్తి, ఈలి గోపాలరావు, టేకి శ్రీనివాస్, దాసరి శేషగిరి, లావేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో 24న గరుడసేవ

తిరుమల,ఫిబ్రవరి22(వెలుతురు): తిరుమలలో ఈనెల 24వ తేదీన పౌర్ణమి గరుడసేవ జరగనుంది. ప్రతి నెలా పౌర్ణమిరోజున శ్రీవారి ఆలయ నాలుగు మాడవీధుల్లో గరుడసేవను టీటీడీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం రాత్రి ఏడు నుంచి తొమ్మిది గంటల మధ్య సర్వాలంకార భూషితుడైన మలయప్పస్వామి గరుడునిపై కొలువుదీరి భక్తులకు దర్శనమివ్వనున్నారు. మాఘపౌర్ణమి కావడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

జగన్‌కు పోయేకాలం వచ్చింది: తులసిరెడ్డి

అమరావతి,ఫిబ్రవరి22(వెలుతురు): కాంగ్రెస్ పార్టీని చూసి జగన్ సర్కార్ భయపడుతోందని కాంగ్రెస్ సీనియర్ నేత తులసి రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వానికి పోయేకాలం వచ్చిందని తెలిపారు. వినాశకాలే విపరీత బుద్ధి అని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత

నిరాశతో ఉందన్నారు. వైఎస్ షర్మిల నాయకత్వంలో అహింస మార్గంలో తాము చలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చామన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం కూడా ఇలాంటి నిబంధనలు పెట్టలేదని తెలిపింది. ఈ సమస్యను పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో యువత మిమ్మల్ని చిత్తు చిత్తుగా ఓడిస్తుందన్నారు. తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ (ఆ÷ూఅ) వేస్తామని.. నిరుద్యోగులకు ఉపాధి కలిగించి వారిని ఆదుకుంటామన్నారు.

మంత్రి అమర్‌నాథ్‌కు ఝలక్

ప్రధాన బాధ్యతల నుంచి తప్పించిన జగన్

విశాఖపట్నం,ఫిబ్రవరి22(వెలుతురు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరో ఝలక్ ఇచ్చింది. ప్రముఖులకు స్వాగతం పలికే బాధ్యత నుంచి ప్రభుత్వం ఆయనను తప్పించింది. గురువారం విశాఖకు ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌కు ప్రభుత్వం తరపున స్వాగతం పలికే బాధ్యతల నుంచి ఆయన్ను తప్పించి.. ఆ బాధ్యతను ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి బూడి ముత్యాలనాయుడుకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కేవలం ఈ బాధ్యతల నుంచే కాదు.. అమర్‌నాథ్ ప్రాతినిధ్యం వహిస్తున్న అనకాపల్లి నియోజకవర్గ బాధ్యునిగా కూడా వైకాపా అధిష్ఠాం ఇటీవల ఆయనను తొలగించి.. మరొకరిని నియమించింది. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో.. అమర్‌నాథ్ ఎక్కడి నుంచి పోటీచేస్తారో కూడా వైకాపా అధిష్ఠానం ఇప్పటివరకూ ప్రకటించలేదు. దీంతో రాజకీయ, అధికార వర్గాల్లో చర్చనీయాంశమైంది.

ఉద్రిక్తంగా కాంగ్రెస్ చలో సెక్రటేరియట్ పిలుపు

ఎక్కడికక్కడే నేతల గృహనిర్బంధం చేసిన పోలీసులు

పోలీసుల తీరుకు నిరసనగా ఆంధ్రరత్న భవన్‌లో షర్మిల దీక్ష

మెగా డిఎస్సీ బదులు.. దగా డిఎస్సీ అంటూ మండిపాటు

జగన్ పాలనా తీరుపై షర్మిల ఘాటు విమర్శలు

విజయవాడ,ఫిబ్రవరి22(వెలుతురు): కాంగ్రెస్ పార్టీ పిలుపుతో చేపట్టిన చలో సెక్రటేరియట్ ఉద్రిక్తంగా మారింది. పోలీసుల నిర్బంధం కారణంగా పిసిసి చీఫ్ ఆంధ్రరత్న భవన్ వద్ద బైఠాయించి నిరసనకు దిగారు. జగన్ ప్రభుత్వ దమనకాండను ఘాటుగా విమర్శించారు. ఏపీ ప్రభుత్వం దగా డీఎస్సీ కాదు మెగా డీఎస్సీ ప్రకటించాలన్న డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన 'ఛలో సెక్రటేరియట్' నిరసన గురువారం ఉద్రిక్తతలకు దారి తీసింది. ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నేతలను గృహ నిర్బంధం చేశారు. విజయవాడ ఆంధ్ర రత్న భవన్ లో షర్మిల ఉన్న చోటకు ఉదయం చేరుకుని బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆమెను ఆ భవన్ లోనే నిర్బంధించారు. ఆమె బయటకు రాకుండా భారీగా మోహరించారు. దీంతో పార్టీ అభిమానుల నినాదాలతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అప్పటికే కాంగ్రెస్ నేతలు మస్తాన్ వలి, తులసిరెడ్డి, రుద్దరాజులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వైఖరిని నిరసిస్తూ షర్మిల సహా పలువురు నేతలు ఆంధ్ర రత్న కార్యాలయం వెలుపల ఆందోళనకు దిగారు. షర్మిల అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా.. పోలీసులు, కాంగ్రెస్ నేతల మధ్య స్వల్ప తోపులాట జరిగింది. 'వైసీపీ నియంత పాలనలో మెగా డీఎస్సీని దగా డీఎస్సీ చేశారు. నిరుద్యోగులకు మద్దతుగా నిలబడితే అరెస్ట్ చేస్తున్నారు. 23 వేల పోస్టుల భర్తీ అని చెప్పి.. కేవలం 6 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇచ్చారని షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల గృహ నిర్బంధం, అరెస్టులపై షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వేలాదిగా వస్తున్న పార్టీ శ్రేణులను ఎందుకు ఆపుతున్నారు. పోలీసుల నుంచి

తప్పించుకునేందుకు పార్టీ కార్యాలయంలోనే గడపాలా. నాకు ఈ పరిస్థితి రావడం మీకు అవమానం కాదా. అని ప్రశ్నించారు. మేము తీవ్ర వాదులమా.? సంఘ విద్రోహ శక్తులమా.? మమ్మల్ని ఆపాలని చూస్తున్నారంటే మీరు భయపడుతున్నట్లే. మీ అసమర్థతను కప్పి పుచ్చాలని చూస్తున్నారు. ఎన్ని ఆటంకాలు కలిగించిన నిరుద్యోగుల పక్షాన పోరాటం ఆగదని ఆమె ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. 'ఛలో సెక్రటేరియట్'లో పాల్గొనేందుకు షర్మిల బుధవారం సాయంత్రమే విజయవాడ చేరుకుని పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ లోనే బస చేశారు. అయితే, ఆమె బాపులపాడు మండలం అంపాపురం లోని కేవీపీ రామచంద్రరావు నివాసంలో బస చేయాల్సి ఉండగా.. ముందస్తు అరెస్టుల నేపథ్యంలో ఆమె ఆంధ్రరత్న భవన్ లోనే ఉండిపోయారు. రాత్రి నుంచి పోలీసుల దమన కాండ కొనసాగుతోందని.. అక్రమంగా కేసులు పెడతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత గిడుగు రుద్రరాజు మండిపడ్డారు. పార్టీ కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఛలో సచివాలయం నిర్వహించిన తీరుతామని.. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోనే షర్మిల దీక్ష చేస్తారని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఆమె జగన్ పాలనపై నిప్పులు కురిపిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు పాలనతో జగన్ పాలనను పోల్చి మరీ ఏకి పారేస్తున్నారు. చంద్రబాబు పాలనతో పోలిస్తే జగన్ పాలన అత్యంత దారుణంగా ఉందని షర్మిల అన్నారు. ఉద్యోగాలు ఇవ్వడంలో కూడా చంద్రబాబు కన్నా జగన్ పాలన అధ్వానంగా ఉందన్నారు. సచివాలయాలు , కాంట్రాక్టు ఉద్యోగాలు లెక్కలు చూపి ఆరు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడానికి సిగ్గుండాలని షర్మిల ఫైర్ అయ్యారు. సీఎం జగన్, సకల శాఖ మంత్రి సజ్జల మాత్రం గొప్పలు చెబుతారన్నారు. ఉద్యోగ కల్పనపై వైసీపీ ప్రభుత్వం వైట్ పేపర్ విడుదల చేయాలన్నారు. మెగా డీఎస్సీ పేరుతో... దగా డీఎస్సీ కరెక్ట్ కాదన్నారు. ఉద్యోగాల కల్పన, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలన్నారు. ఛలో సెక్రటేరియట్‌కు తాము వెళతామన్నారు. శాంతియుత మార్గంలోనే సెక్రటేరియట్‌కు వెళతామని తెలిపారు. పోలీసులు కూడా తమకు ఉన్న హక్కులను కాపాడాలని షర్మిల పేర్కొన్నారు.

నిర్బంధం మధ్యే జర్నలిస్టుల చలో అనంత ర్యాలీ

జర్నలిస్టులపై ఉద్దేశ్యపూర్వక దాడులు సహించం

పత్రికా స్వేచ్ఛకోసం ఎందాకైనా పోరాడుతాం

జర్నలిస్ట్ సంఘాల నేతల స్పష్టీకరణ

అనంతపురం,ఫిబ్రవరి22(వెలుతురు): ఫోటో జర్నలిస్ట్‌పై దాడికి నిరసనగా గురువారం ఛలో అనంతకు ఎపియుడబ్ల్యుజె పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అణచివేత చర్యలు చేపట్టారు. ఎక్కడికక్కడ జర్నలిస్టులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. అయినప్పటికీ నిర్బంధాల మధ్యనే జర్నలిస్టులు ర్యాలీని చేపట్టారు. సంగమేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు జర్నలిస్టులు శాంతి ర్యాలీ నిర్వహించారు. పత్రికా స్వేచ్ఛను కాపాడండి అంటూ ప్లకార్డులు ప్రదర్శించి, జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని నినాదాలు చేశారు. జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులు రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు ఐవి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయితే జర్నలిస్టులకు మేలు జరుగుతుందని తాము భావించామని కానీ మీడియా స్వేచ్ఛను హరిస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దేవాలయాలపై వార్తలు రాస్తున్నారంటూ జర్నలిస్టులపై కేసులు బనాయించారన్నారు. నాడు -నేడు పనులు పాఠశాలలో విద్యార్థుల ఇబ్బందులపై వార్తలు రాస్తే కేసులు పెట్టారన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జర్నలిస్టులపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తున్నారని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారన్నారు.

మీడియాను కంట్రోల్ చేసే వ్యూహంలో అమరావతి నుంచి బ్యాగులు పంపిస్తున్నారని ఆరోపించారు. భయభ్రాంతులకు గురి చేయడం కోసం దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో మీడియాపై జరుగుతున్న దాడులపై దేశ వ్యాప్తంగా ఐక్య పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సాక్షి పత్రిక ఛానల్లోని జర్నలిస్టులకు కూడా స్వేచ్ఛ లేదని, జగన్ ఫోటో, వీడియో బాగా రాకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తున్నారని విమర్శలు గుప్పించారు. రిపోర్టర్ శ్రీకృష్ణపై జరిగిన దాడికి వ్యతిరేకంగా ప్రజా మద్దతును చూశామన్నారు. ముఖ్యమంత్రి ప్రోత్సాహంతోనే జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. 'సిద్ధం' పేరుతో పత్రికలను తిట్టడంతోనే జర్నలిస్టులపై దాడులు చేశారన్నారు. మానవత్వం లేకుండా భయపెట్టి పాలన సాగిస్తున్నారన్నారు.

పోలీసుల పరువును కాపాడాల్సిన బాధ్యత డిజిపిదే అని.. ఇంత ఘటన జరిగితే డిజిపి ఒక్క మాట మాట్లాడడం లేదన్నారు. మీడియాపై దాడి జరిగితే హత్యాయత్నం కేసులు బనాయించాలని అన్నారు. జర్నలిస్టులకు క్షమాపణ చెప్పకపోతే తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టడిస్తామని ఐవి.సుబ్బారావు హెచ్చరించారు. ప్యాలెస్‌ను చుట్టూముట్టే వరకు తీసుకురావొద్దని... ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో అలాగే చూపిస్తామంటూ ఐవీ సుబ్బారావు హెచ్చరించారు.

ఆలయ కైంకర్యాల్లో ఎలాంటి మార్పులు లేవు

రమణదీక్షితులు వ్యాఖ్యల్లో నిజం లేదు

తిరుమల ప్రధాన అర్చకులువేణుగోపాల దీక్షితులు

తిరుమల,ఫిబ్రవరి22(వెలుతురు): శ్రీవారి ఆలయంలో మార్పులు చేస్తున్నారంటూ మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రమణ దీక్షితులు పూర్తి అవాస్తవాలు మాట్లాడారన్నారు. శ్రీవారి ఆలయంలో మార్పులు చేస్తున్నారంటూ అబద్దాలు చెప్పారన్నారు. ఆలయంలో 10 ఏళ్ల క్రితం అభివృద్ధి పనులు చేశారని.. ఆలయ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా రమణ దీక్షితులు వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు. భక్తులు ఎవరు అవాస్తవాలను

నమొద్దని కోరారు. ఆలయానికి రాకుండానే రమణ దీక్షితులు, ఆయన కొడుకు జీతం తీసుకుంటున్నారన్నారు. వీడియోలో ఉన్నది రమణదీక్షితులే అని.. ఈవో ధర్మారెడ్డిపై రమణ దీక్షితులు వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని చెప్పుకొచ్చారు. హిందువుని రమణ దీక్షితులు అన్యమతస్థుడుగా చిత్రీకరించడం బాధాకరమని వేణుగోపాల దీక్షితులు వ్యాఖ్యలు చేశారు.

శ్రీవారి ఆలయ కైంకర్యాల అంశంలో అధికారులు, పాలక మండలి ప్రమేయం ఉండదని ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణశేషాచల దీక్షితులు స్పష్టం చేశారు. స్వామి కైంకర్యాల్లో ఎటువంటి మార్పులు లేదన్నారు. సకాలంలో కైంకర్యాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయంలో ఎటువంటి తవ్వకాలు జరగడం లేదని చెప్పారు. భక్తులు ఎవరు రమణ దీక్షితులు వ్యాఖ్యలను నమొద్దని కృష్ణశేషాచల దీక్షితులు వినతి చేశారు.

అధికారంలోకి రావడమే బాబు లక్ష్యం

పవన్ పూర్తిగా దిగజారి మాట్లాడుతున్నారు

కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు

అమరావతి,ఫిబ్రవరి22(వెలుతురు): ఎంత డబ్బు ఖర్చు పెట్టయినా అధికారంలోకి రావాలనేది చంద్రబాబు ఆలోచన అని, ఇప్పుడు పవన్ కళ్యాణ్ కూడా అవే మాటలు మాట్లాడుతున్నారని కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు దుయ్యబట్టారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ పూర్తిగా దిగజారిపోయాడని, పూర్తిగా రూపాంతరం చెంది జన సైనికులను త్యాగాలకు సిద్ధం కావాలంటున్నారని మండిపడ్డారు. పవన్ నీచ రాజకీయాలను గమనించాలి. భీమవరంలో పవన్ కళ్యాణ్ ఎవరిని కలిసాడో జన సైనికులు ఆలోచించాలి. టీడీపీ నాయకుల ఇళ్లకు వెళ్లి మరీ పవన్ కలిశాడు. జనసేన, కాపు నాయకుల ఇళ్లకు పవన్ ఎప్పుడైనా వెళ్ళారా?. కాపులకు రాజ్యాధికారం తెచ్చే ప్రయత్నం చేస్తున్నారనే చంద్రబాబు రంగాను అంతమొందించారు. పవన్ జనసేనను మర్చిపోయి సీనియర్ టీడీపీ నాయకుడిలా ప్రవర్తిస్తున్నారు. ఢిల్లీ వెళ్లి చీవాట్లు తిన్నానని

చెప్పుకుంటున్నారు.

పవన్ అసలు ఢిల్లీ వెళ్లి ఎవరిని కలిశాడు?ఎవరి కోసం కలిశాడు? అంటూ అడపా శేషు దుయ్యబట్టారు. 'కాపులను ఉద్ధరించడానికి, జన సైనికులను ఎమ్మెల్యేలుగా చేయటానికి వెళ్లాడా?. పాతవాళ్లు పోతారు.. కొత్తవాళ్లు వస్తారని పవన్ చెప్తున్నారు. టీడీపీ నేతలను చేర్చుకోవడానికి పవన్ సిద్ధమయ్యారు. కాపులు తనకి ఓటు వేయరని, తనను నమ్మరని పవన్ ముందే చెప్పారు. పవన్ జనసేనను టీడీపీలో విలీనం చేస్తారనే అనుమానం కలుగుతోంది. పవన్ తెలుగుదేశం తొత్తు' అంటూ ఆయన ధ్వజమెత్తారు. పవన్ వల్ల కులం భ్రష్టుపడుతుందని జోగయ్య లేఖ ద్వారా తెలిపారు. తెర వెనుక జరిగిన కుంభకోణాన్ని బయటపెట్టాలి. జగన్ పాలనలోని సంస్కరణలు కళ్లకు కనిపించట్లేదా?. మత్తులో ఉన్నాడు కాబట్టే రంగాను హత్య చేసిన టీడీపీతో పవన్ జతకట్టాడు. పేదల రక్తాన్ని పీల్చేసిన వ్యక్తి చంద్రబాబు. ప్రజాసొమ్మును పెత్తందార్లకు దోచిన వ్యక్తి చంద్రబాబు. రాబోయే కురుక్షేత్రంలో కాపులంతా టీడీపీని భూస్థాపితం చేయాలని అంటూ అడపా శేషు పిలుపునిచ్చారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com